RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



02 ఫిబ్రవరి 2025 ఆదివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:208




## బడ్జెట్ సమగ్ర స్వరూపం...

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్)కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

ఆమె 8వ సారి ఈ బడ్జెట్ ప్రవేశ పెట్టారు. మొత్తంగా రూ. 50,65,345 కోట్ల అంచనాలతో ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారు. ఇందులో రెవెన్యూ వసూళ్లను రూ. 34,20,409 కోట్లు అని చూపించారు. మూల ధన వసూళ్లలో రూ. 16,44,936 కోట్లుగా చెప్పుకొచ్చారు.

బడ్జెట్ సమగ్రస్వరూపం ఇదే

రెవెన్యూ వసూళ్లు - 34,20,409 కోట్ల రూపాయలు

పన్ను వసూళ్లు - 28,37,409 కోట్ల రూపాయలు

పన్నేతర వసూళ్లు - 5,83,000 కోట్ల రూపాయలు

మూల ధనం వసూళ్లు - 16,44,936 కోట్ల రూపాయలు

రుణాల రికవరీ - 29 వేల కోట్ల రూపాయలు

ఇతర వసూళ్లు - 47 వేల కోట్ల రూపాయలు

అప్పులు, ఇతర వసూళ్లు -15,68,936 కోట్ల రూపాయలు

మొత్తం ఆదాయం - 50,65,345 కోట్ల రూపాయలు

మొత్తం వ్యయం - 50,65,345 కోట్ల రూపాయలు

రెవెన్యూ ఖాతా - 39,44,255 కోట్ల రూపాయలు

వడ్డీ చెల్లింపులు - 12,76,338 కోట్ల రూపాయలు

మూల ధన ఆస్తుల కోసం కేటాయించిన గ్రాంట్లు - 4,27,192 కోట్ల రూపాయలు

మూల ధన ఖాతా - 11,21,090 కోట్ల రూపాయలు

వాస్తవ మూల ధన వ్యయం - 15,48,282 కోట్ల రూపాయలు

రెవెన్యూ లోటు -5,23,846 కోట్ల రూపాయలు

నికర రెవెన్యూ లోటు -96,654 కోట్ల రూపాయలు

ద్రవ్య లోటు -15,68,936 కోట్ల రూపాయలు

ప్రాథమిక లోటు - 2,92,598 కోట్ల రూపాయలు

2025-26 బడ్జెట్‌లో కూడా ఎక్కువ నిధులు రక్షణ రంగానికే కేటాయించారు. ఆ తర్వాత ప్రయార్టీ గ్రామీణాభివృద్ధికి ఇచ్చారు నిర్మలా సీతారామన్. మూడో ప్రయత్నీ శాస్త్ర, సాంకేతిక రంగానికి కల్పించారు.

వివిధ రంగాలకు బడ్జెట్ కేటాయింపులు ఇలా ఉన్నాయి. ..

రక్షణ రంగం ? 4,91,732 కోట్ల రూపాయలు

గ్రామీణాభివృద్ధి ? 2,66,817 కోట్ల రూపాయలు

హోం శాఖ ? రూ. 2,33,211 కోట్ల రూపాయలు

వ్యవసాయం, అనుబంధ రంగాలు ? 1,71,437 కోట్ల రూపాయలు

విద్యా రంగం ? 1,28,650 కోట్ల రూపాయలు

ఆరోగ్య రంగం ? 98,311 కోట్ల రూపాయలు

పట్టణాభివృద్ధి - 96,777 కోట్ల రూపాయలు

ఐటీ, టెలికాం ? 95,298 కోట్ల రూపాయలు

ఇంధన రంగం ? 81,174 కోట్ల రూపాయలు

వాణిజ్యం, పారిశ్రామిక రంగాలు ? 65,553 కోట్ల రూపాయలు

సామాజిక, సంక్షేమ రంగం ? 60,052 కోట్ల రూపాయలు

శాస్త్ర సాంకేతిక రంగం ? 55,679 కోట్ల రూపాయలు

## మధ్య తరగతికి వరాలు జల్లు
## 12 లక్షల వరకూ నో ఇన్‌కంట్యాక్స్ !

న్యూడిల్లీ :-కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం తమ పాలనా కాలంలో మధ్య తరగతికి అతి పెద్ద గిఫ్ట్ ఇచ్చింది. ఏకంగా పన్నెండు లక్షల రూపాయల వరకూ ఆదాయపు పన్ను మినహాయిస్తూ బడ్జెట్‌లో నిర్ణయం తీసుకుంది. కొత్త ఆదాయపు పన్ను విధానాన్ని ఎంచుకునేవారికి ఇది వర్తిస్తుంది. ఇప్పటి వరకూ ఏడున్నర లక్షల వరకూ మినహాయింపు ఉఉంది. ఇప్పుడు ఏకంగా పన్నెండు లక్షల రూపాయలకు చేయడంతో మధ్యతరగతికి పెద్దఎత్తున లబ్ది చేకూరనుంది.ప్రభుత్వ నిర్ణయం ప్రకారం నెలకు రూ. లక్ష సంపాదించేవారూ ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ఇప్పటి వరకూ ఏడాదికి ఏడెనిమిది లక్షలు అంటే నెలకు అరవై వేలు సంపాదించే వారూ ఎన్ని సేవింగ్స్ చేసినా మూడు, నాలుగు వేలు నెలకు పన్నులుగా చెల్లించాల్సి ఉంటుంది. ఇక పాత ఆదాయపు పన్ను విధానం కూడా కొనసాగుతుంది. ఇందులో కూడా కాస్త రిలీఫ్ ఇచ్చారు.నాలుగు లక్షల రూపాయల సంపాదన వరకూ సున్నాం.. ఆ తర్వాత ఎనిమిది లక్షల వరకూ ఐదు.. ఆ తర్వాత పన్నెండు లక్షల వరకూ పది శాతం పన్ను ఉంటుంది. పదహారు లక్షల రూపాయల వరకూ పదిహేను శాతం.. ఇరవై లక్షల రూపాయల వరకు ఇరవై ఐదు శాతం పన్ను విధించారు. పాతిక లక్షలు ఆదాయం దాటిన వారిపై ముప్పై శాతం పన్ను విధిస్తారు.కొత్త విధానంలో ఎలాంటి సేవింగ్స్ చేయకుండానే పన్నెండు లక్షల వరకూ మినహాయింపు ఉంటుంది. ఆ తర్వాత శ్లాబుల ప్రకారం ఇరవై శాతం వరకూ పన్ను పడుతుంది. కొత్త పన్ను విధానానికి అందర్నీ మార్చే ప్రయత్నంలోనే ఈ భారీ మినహాయింపు ఇచ్చినట్లుగా కనిపిస్తోంది. మొత్తంగా ఈ సారి మాత్రం ఈ బడ్జెట్ మధ్యతరగతికి చాలా మందికి మేలు చేసేదే.

## బడ్జెట్ లో టాప్ 10 అంశాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్) ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో మూడోసారి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్మలా సీతారామన్ రెండోసారి బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఈ బడ్జెట్‌పై చాలా అంచనాలు పెట్టుకున్నారు ప్రజలు. వారి అంచనాలకు మించి అన్నట్టు నిర్మలా సీతారామన్ కూడా వరాలు ప్రకటించారు. గంటా 24 నిమిషాల ప్రసంగాన్ని మీరు సింపుల్‌గా పది పాయింట్లలో చదివేయండి

**1. 12 లక్షల వరకూ ఆదాయపు పన్ను మినహాయింపు**

ఈసారి బడ్జెట్‌లో ప్రధానమైన కీలకమైన అంశం ఇదే. 12లక్షల వరకూ ఆదాయపు పన్ను మినహాయింపు ఇచ్చింది కేంద్రం. ఇది మధ్యతరగతి ఉద్యోగులకు భారీ ఊరటనే చెప్పాలి. ఈ ఏడాది వరకూ 7లక్షల రూపాయలకు ఆదాయపు పన్ను మినహాయింపు ఉంటే దాన్ని దాదాపుగా డబుల్ చేస్తూ 12 లక్షల మినహాయింపు ఇవ్వటం ఎవ్వరూ ఊహించనది. స్టాండర్డ్ డిడక్షన్ 75వేల రూపాయలు ప్రకటించగా...కొత్త ప్రకటనతో 12 లక్షల 75వేల రూపాయల వరకూ ఆదాయం కలిగిన వారు ప్రభుత్వానికి ఎలాంటి పన్ను చెల్లించనవసరం లేదు.

**2. ఓంఎస్ఎంఈలకు బడ్జెట్‌లో వరాలు**

సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలకు కేంద్రం బడ్జెట్‌లో వరాల జల్లు కురిపించింది. ఓంఎస్ఎంఈలు ఏర్పాటు చేసుకోవటానికి కేంద్రం ఇచ్చే రుణాలను రూ.5కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకూ పెంచింది కేంద్రం. ఓంఎస్ఎంఈలు ఏర్పాటు చేసుకునే వాళ్లకు చేయూతనిచ్చేలా ఈ నిర్ణయాన్ని బడ్జెట్ లో ప్రకటించారు.

**3. స్టార్టప్‌లకు బడ్జెట్ ఊతం**

ఇప్పటివరకూ అంకుర పరిశ్రమలు అంటే స్టార్టప్‌లు పెట్టుకుందాం అనుకునే వాళ్లు సరైన పెట్టుబడులు లేక చాలా ఇబ్బంది పడేవాళ్లు. కానీ ఈసారి బడ్జెట్‌లో స్టార్టప్‌లపై కేంద్రం బాగా దృష్టి పెట్టింది. మీ దగ్గర అద్భుతమైన ఐడియా ఉంటే చాలు కేంద్రం మీకు 20కోట్ల రూపాయల వరకూ రుణాలు ఇవ్వనుంది. ఇంతకు ముందు వరకూ 10కోట్ల రూపాయల వరకూ ఉండేది.

**4. క్రెడిట్ కార్డుల జాతర**

ప్రభుత్వం పట్టణ పేదలకు క్రెడిట్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించుకుంది. ఈ మేరకు వార్షిక బడ్జెట్‌లో ప్రకటన చేశారు. 30వేల రూపాయల లిమిట్‌తో పట్టణ పేదలకు యూపీఐ లింక్డ్ క్రెడిట్ కార్డులను ఇస్తామని ప్రకటించారు బడ్జెట్‌లో రైతులకు కూడా కిసాన్ క్రెడిట్ కార్డుల లిమిట్ పెంచారు. ఇంతకు ముందు వరకూ రూ.3 లక్షల రూపాయలుగా ఉన్న రుణాల పరిమితిని 5 లక్షల రూపాయలకు పెంచింది ప్రభుత్వం. ఈ మేరకు బడ్జెట్ లో ప్రకటన చేసింది.

**5. అణు శక్తి భారత్**

ఈసారి బడ్జెట్‌లో భారత్ అణుశక్తి మీద బాగా దృష్టి సారించిందని చెప్పొచ్చు. బడ్జెట్‌లో కీలక కేటాయింపులు ఉన్నాయి అణుశక్తి మీద. రూ.20 వేల కోట్ల రూపాయలతో నేషనల్ న్యూక్లియర్ ఎనర్జీ మిషన్ ను ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటన చేసింది. 2030 నాటికి నాలుగు చిన్న, మధ్య తరహా స్థాయి అణు రియాక్టర్లను ఏర్పాటు చేస్తామన్న కేంద్రం... 2047 నాటికి 100 గిగావాట్ల అణువిద్యుత్ శక్తిని ఉత్పత్తి చేయటమే లక్ష్యంగా భావిస్తున్నామని చెప్పింది.

**6. విద్యకు ఊతం**

5 ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో అదనంగా 6,500 సీట్లు క్రియేట్ చేయబోతున్నట్టు వెల్లడించారు. ఎమ పాట్నాను విస్తరిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఇంటర్‌నెట్ కనెక్టివిటీని అందిస్తారు. పాఠశాలలు, ఉన్నత విద్య కోసం భారతీయ భాషా పుస్తకాల డిజిటల్ రూపాన్ని అందించేందుకు 'భారతీయ భాషా పుష్తక్' పథకాన్ని ప్రారంభించనున్నారు.

**7. ఏఐలో ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో ఎక్సలెన్స్ సెంటర్‌ను 500 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

**8. గిగ్ వర్కర్స్ కోసం భారీ ప్రకటన**

రాబోయే ఐదు సంవత్సరాల్లో ప్రభుత్వం వైద్య కళాశాలలు, ఆసుపత్రుల్లో సీట్ల సంఖ్య 75,000కు పెంచబోతున్నట్టు తెలిపారు. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల కోసం పనిచేస్తున్న గిగ్ వర్కర్లను ఇ-శ్రమ్ పోర్టల్‌లో చేర్చనున్నారు. వారికి ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇస్తారు. ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన కింద సౌకర్యాలు కల్పిస్తారు. దాదాపు 1 కోటి మంది గిగ్ వర్కర్లు లబ్ది పొందనున్నారు. అన్ని జిల్లాల ఆసుపత్రుల్లో క్యాన్సర్ సెంటర్లు ప్రారంభిస్తామని తెలిపారు.

**9. యూరియా సంక్షోభానికి తెర**

అసోంలోని నామ్‌రూప్‌లో 12.7 లక్షల మెట్రిక్ టన్నుల వార్షిక సామర్థ్యంతో ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈశాన్య ప్రాంతంలో మూతపడిన మూడు యూరియా ప్లాంట్లు పునఃప్రారంభించనున్నారు. యూరియా ఉత్పత్తిలో స్వయం సమృద్ధి దిశగా అడుగువేయనున్నారు.

**10. రైతులకు పండగ**

కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెరిగింది. 100 జిల్లాలు ధన్ ధాన్య యోజనకు అనుసంధానించనున్నారు. పప్పుధాన్యాల్లో స్వయం సమృద్ధి సాధించే ప్రణాళికలో భాంగగా బఠానీ, ఉసిరి, కందులపై ప్రత్యేక దృష్టి సారిస్తారు. ధన్ ధాన్య యోజన కింద నాఫెడ్, ఎన్‌సిసిఎఫ్ రైతుల నుంచి పప్పులను కొనుగోలు చేస్తారు

## బడ్జెట్ ఎఫెక్ట్..

వార్తా 2 లో

# ప్రజాబలం

02 ఫిబ్రవరి 2025 ఆదివారం


## కార్పొరేట్ల అక్రమ చౌరబాటు

వ్యవసాయ మార్కెటింగ్‌పై జాతీయ విధాన పత్రం (ఎన్.పి.ఎఫ్.ఎ.ఎమ్) పేరిట కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఇటీవల విడుదల చేసిన ముసాయిదా ఆరెస్సెస్, బిజెపి నాయకత్వంలోని ప్రభుత్వ కుత్సిత ఉద్దేశాలను బహిర్గతం చేస్తున్నది. రైతుల ప్రయోజనాలను బలిపెట్టి కార్పొరేట్ లాభాలను అత్యధిక స్థాయికి చేర్చడం కోసం పన్నిన పన్నాగమిది.రైతాంగ ఉద్యమం ముందుకు తెచ్చిన ఏ ఒక్క కోర్కెనూ కేంద్రం తీవ్రంగా తీసుకోలేదని ఈ ముసాయిదా స్పష్టం చేస్తుంది. గరిష్ట మద్దతు ధర (ఎం.ఎస్.పి)ను చట్టబద్ధం చేయడం, వ్యవసాయంపై ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం, రైతాంగానికి అనుకూలమైన పరపతి సదుపాయాలు కలిగించడం వంటి కోర్కెలను అసలు పట్టించుకోలేదని తెలుస్తుంది. రాజ్యాంగం 246వ అధికరణం ప్రకారం వ్యవసాయ మార్కెటింగ్ రాష్ట్ర ప్రభుత్వ జాబితా లోనిదని కంటితుడుపుగా ఒప్పుకుంటూనే ఆ ముసాయిదా ప్రధాన శైలి మాత్రం సమాఖ్య విధానంపై రాష్ట్రాల అధికారాలపై దాడి చేసేదిగా వుంది. రాష్ట్రాల ప్రాయోజితమైన మార్కెట్ మౌలిక సదుపాయాలను నిర్మూలించడం, ఎ.పి.ఎం.సి ల పాత్రను రద్దు చేయడం, చిన్న మధ్యతరహా రైతాంగాన్ని ప్రైవేటు వ్యాపార కూటములకు విపరీతంగా లోబడిపోక తప్పని పరిస్థితి కల్పించడానికి దారితీసేదిగా వుంది. ప్రైవేటు హోల్‌సేల్ మార్కెట్ల ఏర్పాటు, ముఖద్వారంలోనే కార్పొరేట్ వ్యాపారులు, ఎగుమతిదారులు కొనుక్కునే అవకాశం కల్పించడం వంటి అంశాలు ఈ ముసాయిదా ప్రధానంగా సూచిస్తున్నది. సంప్రదాయక వ్యవసాయ మార్కెట్ యార్డుల స్థానంలో కార్పొరేట్ అధీనంలోని గోదాములు, సిలోలు తీసుకురావడం, రాష్ట్ర వ్యాపిత మార్కెట్ ఫీజును వాణిజ్య ఫీజును ప్రవేశ పెట్టడం వంటివి ఈ ముసాయిదాలో ప్రధానంగా సూచించిన సంస్కరణల్లో వున్నాయి. బడా కార్పొరేట్లు ఎ.పి.ఎం.సి మార్కెట్ యార్డులను తోసిపుచ్చి తామే నేరుగా రైతుల ఉంచి కొనుగోలు చేయాలని ఆ ముసాయిదా ప్రతిపాదిస్తున్నది. రిలయన్స్, అదానీలతో సహా బడా కార్పొరేట్ కంపెనీలకు విస్తారమైన గోదాము వ్యవస్థ వుంది. హర్యానాలోని సిర్సా, పంజాబ్‌లోని లుధియానాలలో ప్రైవేటు రైల్వే నెట్‌వర్క్ కూడా వుంది. ఎం.ఎస్.పి అనే దానికి కార్పొరేట్ లాబీ, అలాగే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడిదారులు పచ్చి వ్యతిరేకతతో వున్నారు. ఎందుకంటే వ్యవసాయోత్పత్తులను కారుచౌకగా కొనేయడమే ఎప్పుడూ వారి వ్యూహంగా వుంటున్నది. దానికి కొంత నాణ్యత జోడించి బ్రాండు వేసి మార్కెట్‌లో అమ్ముకోవడమే వారి లక్ష్యం. ఈ క్రమంలో విపరీతమైన లాభాలు గుట్టలు పోగు పోసుకోవాలని చూస్తారు. ఈ విధంగా బడా వ్యాపార వర్గాలు రైతులనూ అలాగే వినియోగదారులను కూడా దోచుకుంటున్నాయి. మార్కెట్ సామర్థ్యం పేరుతో కేంద్రం వ్యవసాయోత్పత్తులను కార్పొరేట్ లూటీకి అనుకూలమైన వాతావరణం ఏర్పాటు చేస్తున్నది. కార్పొరేట్ పరిశ్రమలు, వాణిజ్యవేత్తలు ప్రాథమిక ఉత్పత్తిదారులైన రైతుల నుంచి తాము కబళించిన అదనపు లాభంలో కొంత శాతాన్నయినా వారు అందించిన ముడి సరుకుకు గిట్టుబాటు ధరగా కలపాలని ముసాయిదాలో ఎలాంటి నియంత్రణ నిబంధన పెట్టలేదు. ఈ విధంగా బిజెపి నాయకత్వంలోని ఎన్.డి.ఎ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాలకు లొంగిపోతున్నది. రైతాంగ ఆత్మహత్యలు, రుణభారం కొనసాగడానికి కారణమవుతున్నది. రైతాంగం దివాళా తీసే పరిస్థితిని సృష్టిస్తున్నది. ఎ.పి.ఎం.సి చట్టాన్ని రద్దు చేయడంతో బీహార్‌లో మండీలు పోయాక ఎలాంటి శోచనీయ పరిస్థితులు ఏర్పడ్డాయో ఈ నివేదిక డాక్యుమెంటుగా నివేదించడం చెప్పుకోదగిన అంశం. ఇదెంతో వైరుధ్యభరితం. పరాకాష్ట. ఎందుకంటే ఢిల్లీలో రైతాంగ పోరాటం తారా స్థాయిలో వుండగా.. ఆరెస్సెస్–బిజెపి వర్గాలు, కేంద్ర ప్రభుత్వానికి సన్నిహితులైన కార్పొరేట్ వర్గాలు ఎ.పి.ఎం.సి చట్టం రద్దును వ్యవసాయ మార్కెట్ల నియంత్రణ ఎత్తివేతకు గొప్ప ఉదాహరణ అన్నట్టు కథనాలు ప్రచారంలో పెడుతూ వచ్చాయి. వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేయాలని ఈ ముసాయిదా సుస్పష్టంగా చెబుతోంది. వ్యవసాయాన్ని సంస్కరించడానికి అదొక్కటే మార్గమని చూపిస్తున్నది. ఉదాహరణకు ఈ ముసాయిదా ఎంతో గొప్పగా చెప్పబడిన మోడీ అత్యంత ప్రియ పథకమైన ఎఫ్.పి.వో పథకం కార్పొరేట్ చౌరబాటుకు మార్గంగా ఊహిస్తున్నది. దీని ప్రకారం ఎఫ్.పి.వోలు క్లస్టర్ల ప్రాతిపదికగా బడా వ్యాపార సంస్థలతో కాంట్రాక్టు ఏర్పాట్లు చేసుకుని రంగంలోకి దిగడానికి సానుకూల వాతావరణం సృష్టించాల్సి వుంటుంది. ఎఫ్.పి.వో పథకాన్ని ముందుకు తీసుకుపోవడానికి వీలుగా సి.ఐ.ఐ, ఎఫ్.ఐ.సి.సి.ఐ వంటి కార్పొరేట్ గ్రూపులు చూపిస్తున్న మహా ఆరాటం ఇప్పుడు ఆవిష్కృతమవుతున్నది. ఫ్యూచర్స్ బహిరంగ మార్కెట్ ద్వారా పెట్టుబడుల ప్రవేశాన్ని మరింత లోతుకు తీసుకుపోవాలన్న సూచనను కూడా ఇదే బడా వ్యాపార సంస్థల ఉచ్చుగా మాత్రమే చూడవలసి వుంటుంది. దీనివల్ల బహుళజాతి కంపెనీలు, అంతర్జాతీయ ద్రవ్య సంస్థలు దేశీయ ఆహార పరిశ్రమలోకి ప్రవేశించి ఆధిక్యత సంపాదించి నియంత్రించేందుకు అవకాశం లభిస్తుంది. తద్వారా భారతీయుల ఆహార భద్రత ప్రమాదంలో పడుతుంది. ఈ ముసాయిదాకు ఇప్పటికే గట్టి ప్రతిఘటన మొదలైంది. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుపై ఈ ముసాయిదాను దగ్ధం చేస్తూ దేశ వ్యాపితంగా వేలాది మంది రైతులను డిసెంబరు 23న ప్రదర్శనలో సమీకరించింది. అదే విధంగా జనవరి 26న ట్రాక్టర్లు/వాహనాల ర్యాలీలలోకి తీసుకొచ్చింది. హర్యానాలోని తొహనాలోనూ పంజాబ్‌లోని మోగాలోనూ జరిగిన రెండు మహా కిసాన్ పంచాయత్‌లలోనే 75 వేల మంది రైతులు సమీకృతులైనారు. ఇటీవలనే ఢిల్లీలో జరిగిన ఎస్.కె.ఎం జాతీయ సమావేశాలు ఈ పోరాటాన్ని మరింత తీవ్రం చేయాలని ప్రతినబూనాయి. భారత దేశ వ్యవసాయ రంగాన్ని దేశ విదేశీ కార్పొరేట్లకు బంగారు పళ్లెంలో పెట్టి అప్పగించాలని చూస్తున్న బిజెపి, ఆరెస్సెస్ ప్రభుత్వ ప్రయత్నాలను అన్ని తరగతుల ప్రజలూ బలంగా ప్రతిఘటించడం అవసరం.

## బడ్జెట్ ఎఫెక్ట్..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్) కేంద్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టింది. ఈ కేంద్ర బడ్జెట్ సామాన్యులపై గట్టిగానే ప్రభావం చూపుతోంది. పన్ను చెల్లింపుదారులకు భారీ ఊరటనివ్వగా మరికొన్ని వస్తువులపై భారాన్ని మోపారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. ప్రస్తుత బడ్జెట్ నేపథ్యంలో దేశీయంగా కొన్ని వస్తువుల ధరలు తగ్గనున్నాయి. అలాగే, మరికొన్ని వస్తువుల ధరల కూడా భారీగా పెరగనున్నాయి.గత ఏడాది బంగారం, వెండి, ప్లాటినం, అనేక ఇతర వస్తువులపై కస్టమ్స్ సుంకాన్ని నిర్మలమ్మ తగ్గించారు. ముఖ్యమైన మార్పులలో మొబైల్ ఫోన్లు, క్యాన్సర్ మందులు, కొన్ని ఖనిజాలపై సుంకాలు తగ్గించారు.అయితే, అధిక సుంకాల కారణంగా టెలికాం పరికరాలు, ప్లాస్టిక్ ఉత్పత్తుల ధరలు పెరగనున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీడీపీ వృద్ధి రేటు 4 సంవత్సరాల కనిష్ట స్థాయి 6.4 శాతానికి పడిపోతుందని అంచనా వేసిన నేపథ్యంలో బడ్జెట్ ప్రకటన వెలువడింది. ఇది దశాబ్ద సగటుకు దగ్గరగా ఉందని చెప్పవచ్చు.ఆర్థిక మంత్రి ఉభయ సభల్లో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే 2024-25 ప్రకారం.. ఈఏ26లో భారత జీడీపీ 6.3-6.8 శాతం శ్రేణిలో పెరుగుతుందని అంచనా వేసింది. అభివృద్ధి చెందిన దేశంగా మారేందుకు అవసరమైన దానికంటే చాలా తక్కువ. ఇలాంటి రంగాలలో నియంత్రణ సడలింపు, సంస్కరణలు అవసరం కూడా.ఆర్థిక మంత్రి వివిధ రంగాలపై ప్రభావం చూపేలా బడ్జెట్‌లో కస్టమ్స్ సుంకాలు, మినహాయింపులలో కీలక మార్పులను నిర్మలమ్మ ప్రకటించారు. లైఫ్ సేవింగ్ డ్రగ్స్, కీలకమైన ఖనిజాలు, ఈవీల తయారీ భాగాలు ధరలు తగ్గుతుండగా, ఫ్లాట్ ప్యానెల్ డిస్‌ప్లేలు, కొన్ని టారిఫ్ లైన్‌లు మరింత ఖరీదైనవిగా మారనున్నాయి. పూర్తి వివరాలను ఓసారి పరిశీలిద్దాం.

ఏది చౌకగా వస్తోంది? :

లైఫ్-సేవింగ్ డ్రగ్స్ : 36 ముఖ్యమైన ఔషధాలు ప్రాథమిక కస్టమ్స్ డ్యూటీ నుంచి పూర్తిగా మినహాయింపు పొందాయి.

క్రిటికల్ మినరల్స్: కోబాల్ట్ పౌడర్, లిథియం-అయాన్ బ్యాటరీ వ్యర్థాలు, సీసం, జింక్‌తో సహా మరో 12 కీలకమైన ఖనిజాలను బీసీడీ నుంచి మినహాయించారు.

ఈవీ ఒ మొబైల్ బ్యాటరీ తయారీ : ఈవీ బ్యాటరీ ఉత్పత్తికి 35 అదనపు వస్తువులు, మొబైల్ ఫోన్ బ్యాటరీ తయారీకి 28 అదనపు వస్తువులు బీసీడీ మినహాయింపు జాబితాలో చేరాయి.

షిప్ బిల్డింగ్: ఓడలు, వాటి భాగాలకు బీసీడీపై మినహాయింపు మరో 10 సంవత్సరాలు పొడిగించారు.

ఈథర్నెట్ స్విచ్‌లు: క్యారియర్ గ్రేడ్ ఈథర్‌నెట్ స్విచ్‌లపై బీసీడీ 20శాతం నుంచి 10 శాతానికి తగ్గింది.

ఓపెన్-సెల్ డిస్‌ప్లేలు : కస్టమ్స్ సుంకం 5శాతానికి తగ్గింపు.

ఫిష్ అండ్ సీఫుడ్ : ఫిష్ పేస్ట్‌పై కస్టమ్స్ సుంకం 30 శాతం నుంచి 5శాతానికి తగ్గింది. ఫ్రీజ్ చేసిన చేపలపై ఇప్పుడు 5శాతం పన్ను ఉండగా 30శాతం నుంచి తగ్గింది. చేపల జలవిశ్లేషణ సుంకాలు 15 శాతం నుంచి 5 శాతానికి తగ్గాయి.

లెదర్ : వెట్ బ్లూ లెదర్ ఇప్పుడు పూర్తిగా పన్ను నుంచి మినహాయింపు పొందింది.

ఏది ఖరీదైనది? :

ఫ్లాట్ ప్యానెల్ డిస్‌ప్లేలు : బేసిక్ కస్టమ్ డ్యూటీ 10శాతం నుంచి 20శాతానికి పెరిగింది. దాంతో టీవీలు, మొబైల్ ఫోన్‌లపై ప్రభావం తీవ్ర చూపుతుంది.

సోషల్ వెల్ఫేర్ సర్‌ఛార్జ్ : ప్రస్తుతం సెస్‌లో ఉన్న 82 టారిఫ్ లైన్‌లపై మినహాయింపును ఎత్తేశారు. టెలికాం పరికరాల ధరలతో పాటు ప్లాస్టిక్ ఉత్పత్తుల ధరలు కూడా భారీగా పెరగనున్నాయి. ఇందులో ఫ్లాట్ ప్యానెల్ డిస్‌ప్లే, సిగరెట్లు కూడా ఉన్నాయి.

చౌకగా మారిన వస్తువులివే :

మొబైల్ ఫోన్‌లు : మొబైల్ ఫోన్ బ్యాటరీ ఉత్పత్తి కోసం 28 అదనపు వస్తువులు మినహాయించిన మూలధన వస్తువుల జాబితాలోకి వస్తాయి. 36 ప్రాథమిక కస్టమ్స్ డ్యూటీ నుంచి పూర్తిగా మినహాయించిన ఔషధాల జాబితాకు క్యాన్సర్ వంటి మందులు ఉంటాయి.

ఈవీ బ్యాటరీలు

వెట్ అండ్ బ్లూ లెదర్

క్యారియర్-గ్రేడ్ ఈథర్నెట్ స్విచ్‌లు

12 క్రిటికల్ మినరల్స్

ఓపెన్ సెల్స్

ఎల్ఈడీ/ఎల్‌సీడీ

వైద్య పరికరాలు

షిప్‌ల తయారీకి సంబంధించిన ముడి పదార్థాలపై ప్రాథమిక కస్టమ్స్ సుంకం మరో 10 ఏళ్లపాటు మినహాయింపు అందిస్తోంది.

సముద్ర ఉత్పత్తులు

కోబాల్ట్ ఉత్పత్తులు

జింక్, లిథియం-అయాన్ బ్యాటరీ స్క్రాప్

ఖరీదైనవిగా మారిన వస్తువులు

ఫ్లాట్ ప్యానెల్ డిస్‌ప్లే

అల్లిన బట్టలు

## పీర్జాదిగూడ 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ప్రజా సేవకుడు దొంతిరి హరిశంకర్ రెడ్డి ఘన సన్మానం....

### ఐదు సంవత్సరాలు పూర్తి ఐనా సందర్భంగా సన్మానించిన సాయి హిల్స్ కాలనీ అశోషియేషన్ సభ్యులు....



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ గా దొంతిరి హరిశంకర్ రెడ్డి గారి 5 సంవత్సరాల పదవి కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా సాయి హిల్స్ కాలనీ అశోషియేషన్ అధ్యక్షులు మధు,కార్యదర్శి మోహన్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి దొంతిరి హరిశంకర్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం,డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం ప్రజలందరికి అందుబాటు లో వుంటూ, డివిజన్ అభివృద్ధి కి కృషి చేసి 25వ డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవలు చేయాలని పలువురు ఆకాంక్షించారు..

ఈ కార్యక్రమంలో ప్రజ్వల హాస్పిటల్ ఎం డి విక్టర్ ఇమ్మానియేల్ గారు,డివిజన్లోని సాయి హిల్స్,శ్రీ సాయి నగర్, విహారిక, క్రాంతి కాలనీ ల అధ్యక్షకార్యదర్శులు, కాలనీ ల వాసులు, పెద్దలు,

## పుల్లూరు బండ జాతర లో పాల్గొన్న హరీష్ రావు

సిద్దిపేట పుల్లూరు గ్రామం లో జరుగుతున్న బండ జాతర చివరి రోజు ఉత్సవాల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం జరిగిన సుదర్శన నరసింహ మహా పూర్ణాహుతి కార్యక్రమం లో పాల్గొన్నారు.హరీష్ రావు మాట్లాడుతూ పుల్లూరు బండ జాతర ఘనంగా జరిగింది. పుల్లూరు నరసింహ స్వామి గొప్ప మహిమాన్వితుడు. పుల్లూరు బండ వేలాది భక్తుల దర్శనం తో పునీతం అయింది. పుల్లూరు నారసింహ క్షేత్రాన్ని సుమారు మూడున్నర 45కోట్ల తో పలు అభివృద్ధి చేశాం. పుల్లూరు బండ స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం చాలా గొప్పదని ఇక్కడ నరసింహ స్వామి స్వయంగా వెలిశాడు. బండ పైకి వాహనాలు వెళ్లడం కోసం 35 లక్ష ల రూపాయల తో సీసీ రోడ్డు నిర్మించ జేశాం. 35 లక్షల టీటీడీ నిధులతో దేవాలయాన్ని పునరుద్ధరించ జేశాం. 10 లక్షల రూపాయల తో దేవాలయం చుట్టూ షెడ్ నిర్మించాం. బండ పై మంచినీటి సమస్య ను శాశ్వతంగా దూరం చేయడం కోసం 80 లక్షల రూపాయల తో మిషన్ భగీరథ పథకం లో భాగంగా 1 లక్ష 20 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన మంచినీటి ట్యాంకును నిర్మాణం చేసాం. 50 లక్షల రూపాయల తో బండపై కళ్యాణ మండపం నిర్మించాం. 20 లక్షల రూపాయల తో బండ పై సుడా పార్క్ ను ఏర్పాటు చేసి వచ్చే భక్తులకు ఆహ్లాదాన్ని ఇచ్చాం. మరో 8 లక్షల రూపాయల తో బండపై మినీ ట్యాంకు లు, పైప్ లైన్లు.. భక్తుల కోసం నల్లాలు ఏర్పాటు చేశామని చెప్పారు. బండపైకి సీసీరోడ్డు గుండా సుమారు 10 లక్షల రూపాయల తో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసాం. పుల్లూరు గ్రామ స్టేజీ వద్ద సుమారు 15 లక్షల రూపాయల తో దేవాలయ స్వాగత తోరణం కమాన్ ఏర్పాటు చేసాము. మరో 50 లక్షలు మంజూరు అయ్యాయని ఆ నిధులతో దేవాలయం కు వచ్చేభక్తుల సౌకర్యం కోసం ధర్మ శాలలు నిర్మింప చేస్తాము అదేవిధంగా మరో కొన్ని ధర్మ సత్రాలకు టీటీడీ కి ప్రతిపాదనలు పంపామని అన్నారు.

భవిష్యత్ లో మరిన్ని నిధులు కేటాయించి దేవాలయాన్ని మరింత గొప్పగా అభివృద్ధి చేస్తాం. పుల్లూరు బండ క్షేత్రాన్ని పర్యాటకంగా ఆధ్యాత్మికంగా తీర్చి దిద్దుతామని అన్నారు,.

## భీమవరం హాస్పిటల్స్ కు నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్ గుర్తింపు

భీమవరం : పశ్చిమ గోదావరి జిల్లా, ముఖ్య కేంద్రమైన భీమవరం పట్టణంలో గత 20 సంవత్సరములుగా నాణ్యమైన వైద్య సేవలందిస్తున్న భీమవరం హాస్పిటల్స్ వైద్య సేవల రంగంతో పాటు వైద్య విద్యా రంగంలోనికి ప్రవేశించింది.

భారత ప్రభుత్వ అధీకృత అత్యున్నత వైద్య విద్యా నిర్వహణ సంస్థ అయిన నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్, డిప్లొమేట్ ఆఫ్ నేషనల్ బోర్డు (డి.ఎన్.బి) పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుల నిర్వహణకు భీమవరం హాస్పిటల్స్ కు ప్రత్యేక గుర్తింపు నిచ్చింది.

ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. కే.వీ. కృష్ణంరాజు మాట్లాడుతూ 20 సంవత్సరముల క్రితం భీమవరం మరియు పరిసర ప్రాంత ప్రజల కోసం 24 గంటలూ అందుబాటులో వైద్య సేవలను అందించే ఉద్దేశ్యంతో సువిశాల ప్రాంగణంలో 200 పడకలతో వైద్యశాలను ప్రారంభించామని అన్ని రకముల స్పెషాలిటీ మరియు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందిస్తున్నామని ఇపుడు నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్ గుర్తింపుతో ఎం.బి.బి.ఎస్ తరువాత పోస్ట్ గ్రాడ్యుయేషన్ వైద్య విద్యా కార్యక్రమాలను పశ్చిమ గోదావరి జిల్లాలో మొట్ట మొదటి సారిగా ప్రారంభిస్తున్నామని, అనస్థీషియా విభాగంలో కేరళ రాష్ట్రంకు చెందిన ఇద్దరు వైద్య విద్యార్థులు దేశ వ్యాప్తంగా బోర్డు నిర్వహించిన పోస్ట్ గ్రాడ్యుయేషన్ నీట్ కౌన్సిలింగ్ లో భీమవరం హాస్పిటల్స్ ను ఎంచుకున్నారని త్వరలో రేడియాలజీ మరియు ఇతర స్పెషాలిటీ వైద్య విభాగాలలో సీట్లు అందుబాటులోనికి రానున్నాయని డాక్టర్. కృష్ణంరాజు తెలియచేస్తూ ఈ ప్రాంతంలో తమ వైద్యశాలలో వైద్య విద్యా కార్యక్రమాలను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.

## నేరాల నియంత్రణకు సిసి కెమెరాల ఏర్పాటు

### – కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్

పెద్దపల్లి నేరాల నియంత్రణకు సిసి కెమెరాల ఏర్పాటు అవశ్యకమని పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోనిఫారెస్ట్ స్ట్రీట్ లో పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం లో భాగంగా కాలనీలోని పలువురు ఇండ్లలలో తనిఖీలు నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని 50 బైక్ లు, 6 ఆటోలు, 4 కార్లు మొత్తం 60 వాహనాలు సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. కాలనీ వాసులతో సీఐ మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని , కాలనీలో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కాలనీ లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసేజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువ పత్రాలను కలిగి ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలన్నారు. కాలనీ లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. యువత గంజాయి, డ్రగ్స్ కు బానిసలుగా మారకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు, స్పెషల్ పార్టీ సిబ్బందితో పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ కాలనీలో 65 సెంట్లలో ఆక్రమణలు తొలగింపు

### మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి

బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని అక్రమ కట్టడాలను తొలగించిన రెవెన్యూ , మునిసిపల్ అధికారులు. బద్వేల్ పట్టణం లో అంతర్భాగమైన గోపవరం మండలం మడకలవారిపల్లి పొలం 953,955 సర్వే నెంబర్లలో 100 అడుగుల రోడ్డు ఆక్రమించి నిర్మించిన కట్టడాలను రెవెన్యూ మున్సిపల్ పోలీస్ అధికారులు దగ్గరుండి తొలగించారు దాదాపు 65 సెంట్లు అక్రమంగా కట్టిన కట్టడాలు తొలగించారు వీటికి ఎలాంటి అనుమతులు ఇంటి పట్టాలు లేవని గోపవరం తాసిల్దార్ త్రిభువన్ రెడ్డి తెలిపారు రికార్డులు పరిశీలించగా వాటిలో ఇంటి పట్టాలు ఇచ్చినట్లు సమాచారం కాలేదని తాసిల్దార్ తెలిపారు పట్టణంలో ఎక్కడైనా అక్రమ కట్టడాలు ఉంటే వాటిని తొలగిస్తామని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు

# జీవవైవిధ్య కేంద్రాలు.. చిత్తడి నేలలు

సముద్రం, నది, ఇతర నీటి వనరుల తీర ప్రాంతాలలో లోతు తక్కువ వుండి ఎక్కువ కాలం నీటి నిల్వ వుండే భూములను చిత్తడి నేలలు అంటారు. మంచి నీటి సరస్సులు, ఉప్పునీటి సరస్సులు, మడ అడవులున్న తీర ప్రాంతాలన్నీ చిత్తడి నేలలే. ఎగువ ప్రాంతంలోని భూములు అలల తాకిడికి దెబ్బ తినకుండా ఈ చిత్తడి నేలలు అడ్డు కట్ట వేస్తాయి. అరుదైన మొక్కలకు, పక్షులకు, జంతువులకు, చేపలు గుడ్లు పెట్టడానికి ఈ చిత్తడి నేలలు చాల అనుకూలం. సమీప నీటి నాణ్యతను పెంచడం లోను, కాలుష్య కారకాలను గ్రహించడం లోను చిత్తడి నేలలు ప్రాధాన్యతను పోషిస్తాయి. మానవుల తప్పిదాలతో పర్యావరణానికి చాల హాని కలుగు తున్నది. అలాగే చిత్తడి నేలలకు కూడా మినహాయింపు లేకుండా పోతున్నది. ఫలితంగా హాని జరుగు తున్నది. ప్రజలు వ్యవసాయ అవసరాలకు ఈ భూములను ఆక్రమించు కొని రసాయన ఎరువులకు వాడడం వల్ల.... నివాస యోగ్యానికి ఈ నేలలను పూడ్చడం తోను, చిత్తడి నేలలు విధ్వంసానికి గురవు తున్నాయి. ప్రభుత్వం పరిశ్రమల కొరకు చిత్తడి నేలలను కేటాయిచడంలో అవి మరింత విధ్వంసానికి గురవు తున్నాయి. చిత్తడి నేలల పరిరక్షణకు 1971, ఫిబ్రవరి రెండవ తేదీన ఇరాన్ లోని రాంసార్ లో ఒక అంతర్జాతీయ సదస్సు జరిగింది. అప్పుడు తీసుకున్న ఉమ్మడి ఒప్పందం పై 164 దేశాలు సంతకం చేశాయి. దాన్నే "రాంసార్ ఒప్పందం" అంటారు. చిత్తడి నేలల పరిరక్షణకు ఈ ఒప్పందంలో కొన్ని ప్రమాణాలను నిర్దేశించారు. భారత దేశం కూడా ఈ ఒప్పందం పై సంతకం చేసింది. చిత్తడి నేలలు జీవ వైవిధ్యానికి కేంద్రాలు. ఈ ప్రదేశాలలో చాలా జల చర, ఉభయ చర జీవులు... మొక్కలు, జంతువులు ఉంటాయి. చిత్తడి నేలలు ముఖ్యంగా నదీ పరీవాహక ప్రదేశాలు, సముద్ర తీర ప్రాంతాల కు సమీపంగా ఉంటాయి. ఇవి నదుల గుండా వచ్చే కాలుష్య కారక పదార్థాలను, తమలో ఇముడ్చు కుంటాయి. సముద్ర భారీ అలల నుండి సునామీల నుండి తీర ప్రాంతాలను రక్షిస్తాయి. అదే విధంగా నదుల వరదల నుండి కాపాడుతాయి. సముద్ర ప్రాంతాలు, నదీ తీరాలు, చెరువులు, సరస్సులు, నీటి ముంపు ప్రాంతాలు, తీరాల సమీపంలోని ఉప్పునీటి కయ్యలు, మడ అడవులు, మానవ నిర్మిత చేపల చెరువులు, వరి పొలాలు, సాగునీటి ఆనకట్టలు వంటివి చిత్తడి నేలల కోవకు చెందుతాయి. మానవాళి మనుగడకు ఈ నేలలు ఎంతో కీలకం. అయితే మానవుడు తన ఆవాసాల కోసం ఇలాంటి చిత్తడి నేలలను పూడ్చి గృహాలు నిర్మించడం వల్ల చిత్తడి నేలలు కనుమరుగు అవుతున్నాయి. దీనికి ఉదాహరణ ముంబై , కోల్ కత వంటి నగరాలు. దీని వల్ల బయో డైవర్సిటీ తీవ్రంగా నష్టపోతుండటం జరుగుతున్నది. ఈ క్రమంలో 1971 ఫిబ్రవరి 2 వ తేదీన ఇరాన్ దేశం లోని "రాంసార్" పట్టణంలో చిత్తడి నేలల సంరక్షణకు ఒక సదస్సు జరగగా, అన్ని దేశాలు చిత్తడి నేలలను రక్షించడానికి అంగీకరించాయి. అప్పటి నుండి ఫిబ్రవరి 2 వ తేదీని ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవంగా జరుపు కుంటున్నారు.చిత్తడి నేలల అవసరాన్ని తెలియజెప్పి, సమాజాన్ని చైతన్య పరచడం ద్వారానే వాటిని పరిరక్షించు కోవడం సాధ్యమవుతుంది. అందుకోసం వివిధ స్థాయిల్లో అవగాహన కల్పించాలి. విద్యార్థులకు పాఠ్యాంశంగా చేయాలి. విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. సాగునీరు, వ్యవసాయ, మత్స్య, అటవీ ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో చిత్తడి నేలల పరిరక్షణకు కృషి చేయాలి. గడచిన యాభయ్యేళ్ల కాలంలో చిత్తడి నేలల్లో సుమారు 60 శాతం మత్స్య సంపద, పక్షులు, క్షీరద సంతతి, సరీసృపాలు, ఉభయ చరాలు ఇప్పటికే అంతరించినట్లు పరిశోధనలు తెలుపు తున్నాయి. ఇకనైనా మేల్కొని, ఇంకా అంతరించి పోకుండా కాపాడుకోవడానికి ప్రభుత్వాలు చర్యలు చేపట్టాల్సి ఉంది.

## హిందీ వ్యాప్తికి మోటూరి సేవలు

మోటూరి సత్యనారాయణ హిందీ భాష ప్రచారానికి ఎనలేని సేవలు అందించిన విద్యావేత్త. భారత రాజ్యాంగాన్ని రూపొందించిన భారత రాజ్యాంగ సభలో సభ్యులు. 1966 వరకు రాజ్యసభ (భారత ప్రభుత్వ ఎగువ సభ) లో నామినేటెడ్ సభ్యులు. భారత రాజ్యాంగంలో హిందీని అధికారిక భాషగా మార్చడంలో ఆయన ముఖ్యపాత్ర పోషించారు. రాజభాష కమిషన్ సభ్యులుగా, స్వాతంత్ర్య సమర యోధులుగా, రాజ్యసభ సభ్యులుగా, హిందీ వికాస సమితి స్థాపకులుగా, హిందీ ప్రచార సభ ప్రధాన కార్యదర్శిగా, బహుభాషా వేత్తగా బహుముఖ సేవలు అందించిన ప్రతిభా శాలి. భారత ప్రభుత్వ పద్మశ్రీ, పద్మ భూషణ్ పురస్కార గ్రహీత. మోటూరి సత్యనారాయణ (ఫిబ్రవరి 2, 1902 – మార్చి 6, 1995) 1902, ఫిబ్రవరి 2 వ తేదీన కృష్ణా జిల్లా దొండపాడు గ్రామంలో పెద పిచ్చయ్య, రత్తమ్మ దంపతులకు జన్మించారు. ప్రాథమిక విద్య అనంతరం తెలుగు, సంస్కృతం అభ్యసించాడు. ఆంధ్ర జాతీయ కళాశాలలో ఉన్నతులైన గురువుల వద్ద శిక్షణ పొంది హిందీ బాగా అభ్యసించారు. తర్వాత ఇంగ్లీషు, తమిళం, కన్నడం, మలయాళం, మరాఠీ, గుజరాతీ, బెంగాలీ మొదలైన భాషలు కూడా నేర్చుకున్నారు. ఆయనకు రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక, ఐతిహాసిక, వైజ్ఞానిక, సాంకేతిక విషయాలలో లోతుగా ప్రవేశం ఉండేది. అయన హిందీ ప్రచారంతో జీవితాన్ని ప్రారంభించి క్రమంగా సంఘటకులుగా, కార్యదర్శిగా, చివరకు 1938లో హిందీ ప్రచార సభకు ప్రధాన కార్యదర్శి అయి 1961 వరకు కొనసాగారు. ఆ సంస్థ ప్రథమ ప్రధాన కార్యదర్శి పండిత హరి హర శర్మకు కుడిభుజంగా ఉండి సహకరించారు. అయన దూరదృష్టి, అవగాహన వల్లనే ఈ సభ హిందీ సాహిత్య సమ్మేళనం, ప్రయాగవారి బంధనం నుండి విముక్తి పొంది 1927లో స్వతంత్ర సంస్థగా ఆవిర్భవించింది. మోటూరి ప్రధాన కార్యదర్శిగా ఉన్నంతకాలం దక్షిణ భారత హిందీ ప్రచార సభ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖింప దగినది. 1936లో ప్రచారసభకు 4 రాష్ట్రాలలో, 4 ప్రాంతీయ శాఖల నిర్మాణం అయన దూరదృష్టిని నిరూపిస్తుంది. మోటూరి సత్య నారాయణ... మహాత్మాగాంధీ, రాజేంద్ర ప్రసాద్ లకు అత్యంత విశ్వాస పాత్రులు. 1946లో జరిగిన సభ రజతోత్సవానికి బాపూజీ 12 రోజులు ఉండి సమావేశాలు జరిపించారు. ప్రతి దినం గాంధీ ప్రార్థనా సమావేశాలలో వేలాది మంది పాల్గొనేవారు. మద్రాసు కార్పొరేషన్ నుండి త్యాగరాయ నగరంలో సుమారు ఐదున్నర ఎకరాల భూమిని సంపాదించి అప్పటి అవసరాల కనుగుణంగా భవనాలను నిర్మించారు. ముద్రణాలయం, పుస్తక ప్రచురణ, పరీక్షలు నిర్వహించడం ద్వారా ఆదాయం సమకూర్చారు. హిందీ ప్రచారాన్ని పెంపొందించడానికి ప్రతి రాష్ట్రంలోను, కొన్నిజిల్లాలలోను, మండలాల వారీగా సంరక్షకులను ఏర్పాటుచేసి నూతన ప్రణాళికల ద్వారా దక్షిణ భారతమంతా మారుమూలల వరకు హిందీని వ్యాపింప జేశారు. మోటూరి నేతృత్వ కృషి ప్రజలలో హిందీ పట్ల ప్రేమ, గౌరవం పెంచింది. 1942 లో క్విట్ ఇండియా ఉద్యమంలో జైలు శిక్ష అనుభవించారు. స్వాతంత్ర్య సమర యోధులుగా తామ్రపత్ర గ్రహీతలయ్యారు. రాజకీయ రంగంలో కూడా విలువైన సేవలు అందించారు. భారత రాజ్యాంగ చట్టంలో 17వ భాగం రాజభాష అధ్యాయ నిర్మాణంలోను, దాని డ్రాఫ్టింగ్, రాజ్యాంగ సభలో నెగ్గించడంలో అయన కృషి, సహకారం ఎంతో ఉన్నాయి. రాష్ట్రపతి ద్వారా 1954 నుండి 1966 వరకు వరుసగా రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా నామినేట్ చేయబడ్డారు. 1956లో రాజభాషా కమిషన్ కు సభ్యులుగా పనిచేశారు. తెలుగు భాషా సమితి స్థాపక కార్యదర్శిగా "తెలుగు విజ్ఞాన సర్వస్వం" 16 భాగాలలో ప్రచురించారు. అదే విధంగా హిందీ వికాస సమితిని కూడా స్థాపించి హిందీలో "విశ్వవిజ్ఞాన సంహిత" పేరుతో హిందీ విజ్ఞాస సర్వస్వాలను ప్రచురింపచేశారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం ఆయనను కళాప్రపూర్ణతో గౌరవిస్తే, కొన్ని విశ్వ విద్యాలయాలు గౌరవ డాక్టరేట్ తో సన్మానించాయి. భారత ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ (1958), పద్మభూషణ్ (1962) పురస్కారాల్ని ఇచ్చి గౌరవించింది. అయన సేవలను పురస్కరించుకుని హైదరాబాదులో రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన 1957లో పెద్ద ఎత్తున అభినందన సభ జరిపి అభినందన గ్రంథం సమర్పించారు. ఆయన 1995 సంవత్సరం మార్చి 6 వ తేదీన పరమపదించారు.

# రుతుసంబంధ వసంత పంచమి

'వసంత పంచమి'గా పిలువబడే మాఘ శుద్ధ పంచమి ప్రధానంగా రుతు సంబంధ పర్వదినం. ఈదినమే చదువుల తల్లి "సరస్వతి జయంతి" గా కొన్నిచోట్ల భావించ బడుతుంది. దీనిని "సరస్వతి పూజా దినంగా, శ్రీపంచమి, మదన పంచమి, రతి కామ దమనోత్సవ పర్వదినం"గా పంచాంగ కర్తలు పరిగణిస్తారు. వసంత పంచమి నామాన్ని బట్టే దీనిని రుతు సంబంధమైనదిగా భావించవచ్చు. మకర సంక్రాంతి తరువాత ఉత్తరాయణం ప్రారంభం అవుతుంది. ఆకాలంలోనే క్రమంగా వసంత రుతు లక్షణాలైన చెట్లు చిగుర్చడం, పూలు పూయడం కనిపిస్తుంది. మాఘ మాసమే వసంత రుతువుకు ఆరంభమనే వాదనకూడా ఉంది. వసంతోత్సవారంభానికి వసంత పంచమినే కొందరు పంచాంగ కర్తలు ఉదహరిస్తారు. రాగల వసంత రుతువుకు శిశిరంలోనే స్వాగతించే పండుగ ఇది. ఈనాటి కృత్యాలలో నూతన వస్త్రధారణం, తైల స్నానాలు ప్రధానాలని చెప్పబడింది. నూతన వస్త్ర ధారులై, బుక్కా, వసంతం చల్లుకునే పండుగ అయినందునే వసంత పంచమి అని నామాంకితమైంది. "నవాన్న భక్షణ దినం"గా, సంక్రాంతికి వచ్చే ధాన్యాన్ని ఈ రోజు అన్నం వండి కులదేవతలకు నివేదించి తినే ప్రాచీన ఆచారమూ కొన్ని ప్రాంతాలలో ఉన్నది. ప్రాచీన కాలంలో "రోమనులు" కూడా "వసంత రుతు పండుగ"ను ఇదే రోజు, ఇదే మాదిరిగా చేస్తుండే వారని పేర్కొనబడింది. బ్రహ్మవైవర్త పురాణంలో.. ప్రకృతి ఖండంలో నాలుగో అధ్యాయంలో అన్ని శక్తులలో ప్రధానమైన శక్తిగల సరస్వతిని వసంత పంచమినాడు పూజించాలని చెప్పబడింది. కనుక వసంత పంచమి "విద్యారంభ దినం". జ్ఞానప్రాప్తి కోసం సరస్వతిని ఆరాధించమని బ్రహ్మవైవర్త పురాణం చెప్తోంది. విద్యకు అధిదేవతయైన సరస్వతిని మాఘ మాసమందు తాటియాకులు, గంటము, గ్రంథము లాది విద్యాసాధనములను దేవి ఎదుట ఉంచి, గంధ పుష్పాదులతో గ్రంథ రచన ప్రారంభ సమయంలో పూజించే ఆచారం ఉండినట్లు సురవరం ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. "యాకుందేందు తుషార హార ధవళా యా శుభ్ర వస్త్రాన్వితా యా వీణావరదండ మండిత కరా యా శ్వేత పద్మాసనా, యా బ్రహ్మాచ్యుత శంకర ప్రభృతిభి దేవై సదా పూజితా, సామాంపాతు సరస్వతీ, భగవతీనిశ్శేష జాడ్యా పహ:" శ్లోక పఠనంతో పిల్లల చదువు ప్రారంభం అవుతుంది. సరస్వతీదేవి అహింసాదేవి. ఆయుధాలు ఏమీ ధరించని దేవత. తెల్లటి పద్మం మీద సరస్వతి నిల బడి ఉన్నట్లు, ఒక కాలు నిలువుగాను, మరొక కాలు దానిమీద అడ్డంగాను ఉంచుకుని, ఒక చేత వీణ మరొక చేత పుస్తకము ధరించి ఉన్నట్లు పద్మ పురాణ లిఖితం. తెల్లటి బట్టలు ధరించి, తెల్లటి పూలు, తెల్ల పూసల కంఠహారం, దానిపై తెల్లగంధం పూత తెల్లని వీణాపాణితో కూడిన ప్రశాంత, శాంతి దేవత సరస్వతి. పూజా సందర్భంలో చదువుకు, వ్రాతకు సంగీతానికి సంబంధించిన పరికరాలను ఆమె ముందుంచడం అనవాయితీ. సర్వవిద్యలకూ ఆధారమైన వాగ్దేవి చెంత పుస్తకాలు, కలాలు ఈ రోజున ఆరాధిస్తారు. "మాఘ శుక్ల పంచమ్యాం విద్యారంభే దినేపి చ పూర్వేహ్ని సమయం కృత్యా తత్రాహ్న సంయుతః రుచిః...'వసంత పంచమి రోజున ప్రాతఃకాలంలో సరస్వతీదేవిని పూజించి విద్యారంభం చేయాలని చెప్పబడింది. మేధ, ఆలోచన, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తుల స్వరూపమే శారదాదేవి. సరస్వతి ఆరాధన వల్ల వాక్శుద్ధి కలుగుతుంది. చదువుల తల్లి కృపతో సద్బుద్ధినీ పొందుతారు. పసుపు పచ్చని బట్టలు ధరించి, సరస్వతికి రోజంతా పూజలు నిర్వహిస్తూ, కీర్తనలు పాడడం సనాతన సాంప్రదాయం. ఈనాడే రతీదేవి కామదేవత పూజ చేసినట్లు, రుతురాజు వసంతునికి కామ దేవుడు మంచి మిత్రుడైనట్లు, కనుక ఈనాడు "రతీ మన్మధ, వసంతుల పూజలు" చేయాలని పురాణ కథనం. రతీ మన్మథులను పూజించి మహోత్సవ మొనరించవలెనని, దానములు చేయవలెనని, దీని వలన మాధవుడు (వసంతుడు) సంతోషించునని నిర్ణయామృతకారుడు పేర్కొన్నాడు. రుగ్వేదంలో ప్రధానంగా గ్రీష్మ, శారద వసంత కాలాలు మూడే పేర్కొనబడినాయి. వసంత పంచమి నాటికే మామిడి తదితర చెట్లు బాగా చిగురించి, పుష్పిస్తాయి. పనస మొదలైనవి పైరు గాలికి పిందెలుగా మారుతాయి. శీతాకాలపు పడిశాలు దగ్గులాంటి రుగ్మతలు క్రమంగా తగ్గుతాయి.

## ప్రజారోగ్యంపై కాలుష్యం కాటు

'లాన్సెట్' ప్లానెటరీ హెల్త్ జర్నల్‌లో ఇటీవల ప్రచురించిన అధ్యయనంలో 'కాలుష్యం' ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యానికి తక్షణ గండంగా మారిందని వెల్లడించింది. కాలుష్యం వల్ల 2019లో 9 మిలియన్లమంది చనిపోవడానికి కారణమైందని ఈ నివేదిక పేర్కొంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఆరుగురిలో ఒకరి మరణానికి కారణమని చెప్పవచ్చు. గాలికాలుష్యం అత్యంత ప్రాణాంతక రూపంగా 6.7 మిలియన్ల మరణాలకు కారణమైంది. ఆ తరువాత నీటికాలుష్యం కూడా విషపూరిత రసాయనాల వల్ల కలిగే ప్రాణనష్టం ఎక్కువగా ఉంది. ఈ కాలుష్యంతో మృతిచెందిన వారిలో అధిక శాతం మధ్య–తక్కువ ఆదాయ దేశాల్లో ఉన్నారు. భారతదేశం, దక్షిణా ఆసియాలో ఈ సమస్య అత్యంత తీవ్రంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా కాలుష్యం కారణంగా సంభవించే మరణాలలో ముఖ్యంగా 2.4 మిలియన్ల వరకు భారతదేశంలోనే చోటుచేసుకున్నాయి. గృహ గాలి కాలుష్యం, తాగడానికి అనుకూలంగా లేని నీటికొరత, తగిన శుభ్రతాలోపం ప్రధాన కారణాలుగా గుర్తించబడ్డాయి. దేశరాజధాని ఢిల్లీ ప్రపంచం లో అత్యంత కాలుష్యగ్రస్త నగరాల్లో ఒకటిగా నిలిచింది. 2022లో 'ఐక్యూఎయిర్' నివేదిక ప్రకారం 100 అత్యంత కాలుష్యగ్రస్త నగరాల్లో 63 నగరాలు భారతదేశంలోనే ఉన్నా యి. భారతదేశంలో 'యునిసెఫ్', 'ప్యూర్ ఎర్త్' నివేదిక ప్రకారం 275 మిలియన్లకు పైగా చిన్నారులు రక్తంలో అధిక లీడ్‌స్థాయిలకు గురయ్యే ప్రమాదంలో ఉన్నారు. కాలుష్యం కారణంగా భారత ఆర్థిక వ్యవస్థపై భారీ ప్రభావం పడుతోంది. లాన్సెట్ నివేదిక ప్రకారం, పపంచవ్యాప్తంగా కాలుష్యం- సంబంధిత వ్యాధుల వల్ల 4.6 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక నష్టం సంభవిస్తోంది. ఇది ప్రపంచ జిడిపి 6.2 శాతం. భారతదేశం కేవలం గాలి కాలుష్యంవల్లే సంవత్సరానికి 150 బిలియన్ డాలర్లకుపైగా ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నదని 'అంతర్జాతీయ సుస్థిర అభివృద్ధి సంస్థ' నివేదిక పేర్కొంది.మన దేశం కాలుష్యాన్ని తగ్గించేందుకు కొన్ని చర్యలను ప్రారంభించింది. 'నేషనల్ క్లీన్‌ఎయిర్ ప్రోగ్రామ్' ద్వారా 2024 నాటికి పార్టిక్యులేట్ మ్యాటర్ సాంద్రతలను 20–30 శాతం వరకు తగ్గించే లక్ష్యంతో చర్యలు చేపట్టారు. 'స్వచ్ఛ భారత్ మిషన్' శానిటేషన్ కవరేజీలో కొంతమేరకు ప్రగతిని సాధించగలిగింది. అయినప్పటికీ ఇప్పటికీ బొగ్గుఆధారిత విద్యుత్ కేంద్రాలు భారత గాలి కాలుష్యంలో 60% పైగా వాటాను కలిగి ఉన్నందున దీని ప్రభావం ఇంకా తీవ్రంగా ఉంది. ప్రత్యేకించి పంజాబ్, హర్యానా వంటి ఉత్తరాది రాష్ట్రాల్లో వ్యవసాయ ఉత్పత్తుల్లో వ్యర్థాలు కాలుష్యాన్ని మరింత తీవ్రతరం చేస్తాయి. పట్టణాలు, మహానగరాల్లో గాలి కాలుష్యానికి 40 శాతం కారణం అయిన ట్రాన్స్‌పోర్ట్ రంగం కూడా సమర్థవంతమైన సంస్కరణలను అవసరపడుతోంది. కాలుష్యాన్ని తగ్గించడానికి సమన్వయ పూర్వక చర్యలు అవసరం. శక్తివంతమైన పర్యావరణ నియంత్రణ, శుభ్రమైన శక్తిమార్పిడి, అలాగే నిలకడైన మౌలిక సదుపాయాలలో పెట్టుబడులు అత్యవసరం. బొగ్గును తగ్గించడంలో, పునరుత్పాదక శక్తి ప్రాజెక్టులను విస్తరించడం, ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడంలో భారత్ కీలకమైన చర్యలను తీసుకోవాలి. అదనంగా కాలుష్య ప్రభావంపై ప్రజలలో అవగాహన పెంచడం మరీ అవసరం . కాలుష్యం అనేది ఒక్క పర్యావరణ సమస్య మాత్రమే కాదు, ఇది ప్రజారోగ్యాన్ని, అలాగే ఆర్థిక సంక్షోభానికి మూలం కూడా. దీని ప్రభావం తీవ్రతను అధిగమించాలంటే తక్షణ చర్య అవసరం. భారతదేశానికి ఈ సమస్యను ఎదుర్కొనేందుకు సవాళ్లు ఉన్నప్పటికీ, వాటిని పరిష్కరించగల అవకాశాలు కూడా ఉన్నాయి. సమష్టి ప్రయత్నాలతో భారతదేశం కాలుష్యాన్ని తగ్గించడంలోనూ ప్రజలకోసం ఒక శుభ్రమైన, ఆహ్లాదకమైన భవిష్యత్తును నిర్ధారించడంలో ఆదర్శంగా నిలువగలదు.

## వాట్స్ప్ సేవలు ఎలా పొందాలి

విజయవాడ, ఫిబ్రవరి 1, ఏపీలో సరికొత్త వ్యవస్థ ద్వారా పౌరసేవలు అందుబాటులోకి వచ్చాయి. దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ ద్వారా పౌరసేవలు ప్రారంభమయ్యాయి. 9552300009 నెంబరుపై 'మన మిత్ర' ద్వారా 161 పౌరసేవలు పొందవచ్చు. ఈ సరికొత్త వ్యవస్థ గురించి మరిన్ని వివరాలు ఇక్కడ తెలుసుకోండి...పౌరసేవలు అందించేందుకు దేశంలో తొలిసారిగా ఏపీ ప్రభుత్వం వాట్సప్ గవర్నెన్స్ కు శ్రీకారం చుట్టింది. జనవరి 30వ తేదీన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేశ్ ఈ సేవలను ప్రారంభించారు. దీని కోసం అధికారిక వాట్సప్ నంబర్ 919552300009 ను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది.ధ్రువపత్రాల కోసం ఎవరూ ఇబ్బంది పడకూడదు అనే ఆలోచనతో వాట్సప్ గవర్నెన్స్ ను తీసుకొచ్చింది. వాట్సాప్ ఉంటే చాలు?. 9552300009 నెంబరుపై 'మన మిత్ర' ద్వారా 161 పౌరసేవలు అందుకోవచ్చు. త్వరలో మరో 360 సేవలు అందుబాటులోకి రానున్నాయి.

ఈ సేవలను ఏ విధంగా పొందాలి..?

ప్రభుత్వ సేవలను వాట్సాప్ ద్వారా పొందేందుకు వీలుగా ఏపీ ప్రభుత్వం మన మిత్ర' పేరుతో సరికొత్త పద్ధతిలో సేవలను అందిస్తోంది.

ఈ సేవలను పొందాలనుకునేవారు ముందుగా ప్రభుత్వం ప్రకటించిన 9552300009 నెంబర్ ను మన మొబైల్ లో సేవ్ చేసుకోవాలి.

9552300009 వాట్సాప్ నెంబర్ ఈ ఎకౌంట్‌కు వెరిఫైడ్ ట్యాగ్ (టిక్ మార్కు) ఉంటుంది.

ఈ నెంబర్ కు హాయ్ అని మేసేజ్ చేయాలి. వెంటనే ఏపీ ప్రభుత్వ పౌర సేవలకు స్వాగతం అని సందేశం వస్తుంది. చివర్లో "సేవను ఎంచుకోండి" అనే ఆప్షన్ ఉంటుంది.

ఈ ఆప్షన్ పై నొక్కితే ప్రభుత్వ శాఖల పేర్లు కనిపిస్తాయి. ఇందులో విద్యుత్తు, దేవాదాయ, రెవెన్యూ, పురపాలకశాఖ, ఏపీఎస్ఆర్టీసీ సేవలతోపాటు వినతులు స్వీకరించేందుకు వీలుగా ఆప్షన్లు డిస్ ప్లే అవుతాయి.

మీకు కావాల్సిన ఆప్షన్ పై నొక్కి సంబంధిత శాఖ సేవలను పొందవచ్చు.

9552300009 వాట్సాప్ నెంబర్ ద్వారా 36 ప్రభుత్వ డిపార్ట్మెంట్లని ఇంటిగ్రేట్ చేశారు. మొత్తం 161 సేవలు అందుబాటులో ఉంటాయి.

ఇక ఈ వాట్సాప్ గవర్నెన్స్ వ్యవస్థను ఏపీ ప్రభుత్వం మరింత బలోపేతం చేయాలని నిర్ణయించింది. తొలి విడతను ప్రారంభించి?161 సేవలను అందుబాటులోకి తీసుకురాగా? త్వరలోనే రెండో విడత సేవలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చే ఆలోచనలో ఉంది. రెండో విడతలో 360 సేవలను అందుబాటులో ఉంచాలని భావిస్తోంది.

రెండో విడత వాట్సాప్ గవర్నెన్స్ కు ఏఐ టెక్నాలజీని కూడా జోడించనుంది. ప్రతి సర్టిఫికెట్ పైన క్యూఆర్ కోడ్ ఉంటుంది. వాట్సాప్ గవర్నెన్స్ తో ఎక్కడా నకిలీకి ఆస్కారం ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది.ఈ నెంబర్ ద్వారా ఫిర్యాదు పరిష్కార సేవలు అందుబాటులో ఉన్నాయి. దీంతో ఫిర్యాదు పరిస్థితి తెలుసుకోవచ్చు. ధ్రువపత్రాలతో పాటు ముఖ్యమంత్రి సహాయనిధికి చేసిన అప్లికేషన్ స్టేటస్ ను తెలుసుకునే వీలు ఉంటుంది. విద్యుత్తు బిల్లులు, ఆస్తి పన్నులను చెల్లించొచ్చు.ప్రస్తుతం తీసుకువచ్చిన వ్యవస్థలో ఏమైనా లోటు పాట్లు ఉంటే వెంటనే సరిచేసేలా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు ఐటీ మంత్రి లోకేశ్ చెప్పారు.

# అమరాతి ఔటర్ లో మార్పులు

విజయవాడ, ఫిబ్రవరి 1 చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక.. అమరావతి పనులపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. గతంలో నిలిచిపోయిన పనులను మళ్లీ స్టార్ట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్రం సహకారంతో పలు ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. వీటి సంగతి అటుంచితే.. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. వీలైనంత త్వరగా దీని నిర్మాణాన్ని పూర్తి చేయాలని ప్రయత్నాలు చేస్తోంది.అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి తాజాగా మార్గం సుగమమైంది. కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖకు చెందిన అలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ ఓఆర్ఆర్‌కు ఆమోదం తెలిపింది..అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌లో అప్రూవల్ కమిటీ నాలుగు చోట్ల స్వల్ప మార్పులను సూచించింది. దాని ప్రకారం మార్పులు చేసి.. రాష్ట్ర ప్రభుత్వం మరోసారి ప్రతిపాదనలు పంపింది. వాటికి కూడా ఆమోదం లభించింది..అమరావతి ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి దాదాపు వారం రోజుల్లో అధికారిక పత్రాలు అందుతాయని.. ఎన్‌హెచ్ఏఐ అధికారులు చెబుతున్నారు..తాజాగా ఆమోదించిన అలైన్‌మెంట్ ప్రకారం.. ఔటర్ రింగ్‌రోడ్డు 189.4 కిలోమీటర్ల మేర ఏర్పాటు కానుందని అధికారులు చెబుతున్నారు.ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని 22 మండలాల పరిధిలోని 87 గ్రామాల మీదుగా 6 వరుసల్లో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం జరగనుంది.ఇటీవల ఓఆర్ఆర్ అలైన్‌మెంట్‌పై ఎన్‌హెచ్ఏఐ అధికారులు డ్రోన్ సర్వే చేశారు. ఈ సర్వేలో రెండు చోట్ల చేపల చెరువులు, ఒకచోట గోడౌన్, మరోచోట ?తర నిర్మాణం ఉన్నట్లు గుర్తించారు.కృష్ణా జిల్లాలో దుగ్గిరాలపాడు- జుజ్జూరు మధ్య, మైలవరం వద్ద, సగ్గూరు వద్ద, గుంటూరు జిల్లాలోని వేజెండ్ల-శలపాడు మధ్య మార్పులు చేయాలని అప్రూవల్ కమిటీ సూచించింది..ఔటర్ రింగ్ రోడ్డు తూర్పు భాగంలో.. కృష్ణా జల్లా వల్లూరుపాలెం- గుంటూరు జిల్లా మున్నంగి మధ్య 4.8 కిలోమీటర్ల మేర ఒక వంతెన, పల్నాడు జిల్లా బలుసుపాడు కృష్ణా జిల్లా మున్నలూరు మధ్య 3.150 కిలోమీటర్ల మేర మరో వంతెన నిర్మించనున్నారు. ఈ రెండు వంతెనలు కృష్ణా నదిపై ఉండనున్నాయి.అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణ వ్యయం రూ.16,310 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఈ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించనుంది. ఈ రోడ్డు నిర్మాణానికి వినియోగించే స్టీల్, సిమెంటుకు రాష్ట్ర జీఎస్టీని మినహాయించనున్నారు. ఇసుక, కంకర, గ్రావెల్‌పై సీనరేజి ఫీజును మినహాయిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

మొత్తం 11 విభాగాలుగా, 3 దశల్లో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టనున్నారు. విజయవాడ, గుంటూరు, మంగళగిరి, తాడేపల్లి, తెనాలి ఓఆర్ఆర్ పరిధిలోకి రానున్నాయి. దీని నిర్మాణంతో.. భూముల ధరలు పెరుగనున్నాయి. అటు కనెక్టివిటీ మరింత పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

# ఫిబ్రవరి 5న ఫీజు పోరు

గుంటూరు, ఫిబ్రవరి 1, కూటమి ప్రభుత్వం విద్యార్థులను మోసం చేసిందని.. వైసీపీ ఆరోపించింది. తాము విద్యార్థులకు అండగా నిలుస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు ఫిబ్రవరి 5న 'ఫీజు పోరు' పేరుతో ఉద్యమానికి రెడీ అవుతోంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆ పార్టీ నేతలు విడుదల చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ మంత్రులు అంబటి రాంబాబు. జోగి రమేష్, వెల్లంపల్లి శ్రీనివాస్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.ఫీజు పోరు కార్యక్రమంలో భాగంగా.. ఫిబ్రవరి 5న రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రంలో.. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి వైసీపీ నేతలు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు కలెక్టర్లకు డిమాండ్ పత్రాలు ఇవ్వనున్నారు. కూటమి ప్రభుత్వం విద్యా దీవెన కింద రూ.2,800 కోట్లు, వసతి దీవెన కింద రూ.1100 కోట్ల స్కాలర్‌షిప్.. రెండూ కలిపి దాదాపు రూ.3900 కోట్లు బకాయి పడిందని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా.. కొన్ని చోట్ల కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులను క్లాస్‌లకు రానివ్వడం లేదని.. మరికొన్ని చోట్ల సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. పేద విద్యార్థులు చదువులు మానుకుని కూలీ చేసుకోవాల్సిన పరిస్థితిని కల్పించారని విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రతి పేద విద్యార్థి ప్రపంచ స్థాయిలో అవకాశాలకు పోటీ పడాలని ఆనాడు సీఎంగా జగన్ భావిస్తే.. నేడు కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని వైసీపీ లీడర్లు ఫైర్ అవుతున్నారు.వైఎస్సార్ పక్కాగా ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేశారు. నిరుపేద కుటుంబాలకు వారి పిల్లల ఫీజులు భారం కాకూడదనే ఉద్దేశంతో ఈ పథకానికి రూపకల్పన చేశారు. ఆ తర్వాత జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను మరింత పటిష్టంగా అమలు చేశారు. 2019లో చంద్రబాబు రూ.2800 కోట్లు బకాయిలు పెట్టి దిగిపోయారు. సీఎంగా జగన్ ఆ బకాయిలు చెల్లించారు. జగన్ కంటే ఇంకా ఎక్కువగా మేలు చేస్తామంటూ గత ఎన్నికల్లో ప్రజలను నమ్మించిన కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చాయి. తీరా గద్దెనెక్కిన తరువాత విద్యార్థుల ఉసురు పోసుకుంటున్నారు' అని వైసీపీ విమర్శించింది.ప్రతిపక్షంగా వైసీపీ ఈ అన్యాయాన్ని చూస్తూ ఊరుకోదు. కచ్చితంగా ప్రభుత్వ మెడలు వంచి విద్యార్థులకు న్యాయం జరిగేలా పోరు కొనసాగిస్తాం. విద్యాశాఖ మంత్రి లోకేష్ ఇప్పటికైనా విద్యార్థులను ఆదుకునేందుకు ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఫిబ్రవరి 5వ తేదీ లోగా మొత్తం బకాయిలను చెల్లించకపోతే తీవ్ర పరిణామాలను ఈ ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికే ఇచ్చిన హామీలను ఎగ్గొట్టేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న దిగజారుడు రాజకీయాలను చూసి ప్రజలు ఈసడించుకుంటున్నారు' అని వైసీపీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

# ఇక అంతా ఆయనేనా

ఒంగోలు, ఫిబ్రవరి 1,వైసీపీలో నెంబరు టూ అనుకునే వారంతా వరసగా వెళ్లిపోతున్నారు. జగన్ పార్టీని వీడి సీనియర్ నేతలు వెళ్లిపోతుండటంతో ఇక నెంబరు 2 స్థానం ఎవరిదన్న దానపై ఆసక్తికరమైన చర్చ మొదలయింది. మొన్నటి వరకూ విజయసాయిరెడ్డి వైసీపీలో నెంబరు టూ గా వ్యవహరించారు. ఆయనను కొద్దికాలం క్రితం జగన్ ఉత్తరాంధ్రకు ఇన్ ఛార్జిగా కూడా నియమించారు. అయితే ఆయన రాజీనామా చేసి వెళ్లిపోవడంతో ఇప్పుడు జగన్ ఎవరి మీద ఎక్కువ ఆధారపడతారన్న దానిపై చర్చ జరుగుతుంది. సజ్జల రామకృష్ణారెడ్డి ఉన్నప్పటికీ ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటారు. అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు ఆయన ప్రభుత్వ సలహాదారుగానే పనిచేశారు.. జగన్ చెప్పిన పనిని చేయడమే సజ్జల రామకృష్ణారెడ్డి చేసేవారు. జగన్ ఆదేశాలను అమలు చేసేంత వరకే సజ్జల పని. అంతకు మించి జగన్ వద్ద ఫ్రీగా మాట్లాడేందుకు కూడా ఆయనకు అవకాశం లేదన్నది అందరికీ తెలిసిందే. 2024 ఎన్నికల్లో ఓటమి పాలయిన తర్వాత సజ్జల రామకృష్ణారెడ్డి కొంత ఇబ్బంది పడుతున్నారు. ఆయనపై వరసగా కేసులు కూడా నమోదయ్యాయి. సకల శాఖ మంత్రిగా ఆయన నాడు పేరు పొందడంతో ప్రస్తుత అధికార పార్టీకి లక్ష్యంగా మారడంతో ఆయన కొంత దూరంగా ఉంటూ వస్తున్నారు. రేపు ఎన్నికల సమయం వరకూ సజ్జల రామకృష్ణారెడ్డి యాక్టివ్ అయ్యే అవకాశాలు ఎంత మాత్రం లేవన్నది స్పష్టంగా తెలుస్తోంది. ఇక మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి సయితం వైసీపీని వదిలి జనసేన పార్టీలోకి వెళ్లిపోయారు. జగన్ కు దగ్గర బంధువు కావడంతో ఆయనకు కొంత ఫ్రీ హ్యాండ్ ఉండేది. ప్రకాశం జిల్లాలో ఆయన చెప్పిన వారికే 2014 నుంచి 2024 వరకూ జరిగిన ఎన్నికల్లో అనేక నియోజకవర్గాల్లో జగన్ టిక్కెట్ ఇచ్చారంటారు. ఆయన సిఫార్సుకు అంత వాల్యూ జగన్ ఇచ్చేవారు. అదే సమయంలో జగన్ కు బాబాయి అయిన వైవీ సుబ్బారెడ్డి ప్రకాశం జిల్లాలో చేయి పెట్టడానికి వీలయ్యేది కాదు. ఎందుకంటే బాలినేని, వైవీ సుబ్బారెడ్డికి మధ్య పొసగేది కాదు. అందుకే జగన్ వైవీ సుబ్బారెడ్డికి రెండుసార్లు టీటీడీ ఛైర్మన్ పదవి ఇచ్చి ఆధ్మాత్మిక కార్యక్రమాలకే పరిమితం చేశారంటారు. ఇక ఇప్పుడు విజయసాయిరెడ్డి పార్టీలో లేరు. బాలినిని జనసేనలో ఉన్నారు. ఇక అంతా వైవీ సుబ్బారెడ్డిదే అన్న టాక్ నడుస్తుంది. జగన్ వద్ద స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పేందుకు వైవీ సుబ్బారెడ్డికి మాత్రమే అవకాశం ఉండటంతో ఆయనకు ఇక పార్టీలో ప్రయారిటీ పెరుగుతుందంటున్నార. పైగా జగన్ ఆయనకు రాజ్యసభ పదవి కూడా ఇవ్వడంతో ఢిల్లీలో కూడా లాబీయింగ్ చేయడానికి కీలకంగా మారనున్నారు. అందుకే ఇప్పుడు వైసీపీలో వైవీ హవా నడుస్తుందన్న వాదన బలంగా పార్టీ వర్గాల్లో వినిపిస్తుంది. వైవీ సుబ్బారెడ్డి అన్నింటా జగన్ కు అండగా ఉండటంతో ఆయనకే ప్రయారిటీ లభిస్తుందని భావించి ఎక్కువ మంది నేతలు ఆయన చుట్టూ చేరుతున్నారట.

# టీడీపీ కేడర్ లో నిస్తేజం

నెల్లూరు, ఫిబ్రవరి 1 ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీ పాలిటిక్స్ లో విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. నాలుగు దఫాలుగా ముఖ్యమంత్రిగా చేసినా ఎన్నడూ లేని సమస్యలను ఆయన ఎదుర్కొంటున్నారు. అదే సొంత పార్టీ క్యాడర్ నుంచే. ఇటీవల తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు కోటికి చేరడంతో సంతోషించే సమయంలోనే మరొక వైపు సోషల్ మీడియాలో సొంత పార్టీ క్యాడర్ పెడుతున్న పోస్టింగ్ లను చూసి టీడీపీ అగ్రనాయకత్వం ఇబ్బందులను ఎదుర్కొంటుంది. 1995 నుంచి ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదు. చంద్రబాబు నాయుడు సహజంగా ఏ నిర్ణయమైనా నేతలతో అంటే పొలిట్ బ్యూరో చర్చించి తీసుకుంటారు. ప్రజాస్వామ్య యుతంగానే నిర్ణయాలు ఉంటాయని ఆయన చెబుతారు.. కానీ ఈసారి మాత్రం ఏ నిర్ణయం తీసుకున్నా విపక్ష నేతలు వైసీపీ సోషల్ మీడియా పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ టీడీపీ సోషల్ మీడియా నుంచే ఘాటు కామెంట్స్ వినపడుతున్నాయి. ప్రతి నిర్ణయాన్ని క్యాడర్ పోస్టుమార్టం చేసేస్తుంది. నామినేటెడ్ పోస్టుల భర్తీ నుంచి వైసీపీ నేతలపై యాక్షన్ లేకపోవడం వరకూ అన్నింటా టీడీపీ కార్యకర్తలు పార్టీ అగ్రనాయకత్వానికి దిశానిర్దేశం చేస్తుంది. ఇంత వరకూ కొడాలి నాని, వల్లభనేని వంశీని ఎందుకు అరెస్ట్ చేయలేదంటూ రోజుకు ఒకసారైనా క్యాడర్ సోషల్ మీడియాలో నిలదీస్తుంది. తమను ఐదేళ్ల కాలంలో ఆ పార్టీ నేతలు అంత ఇబ్బందులు పెట్టినా ఇప్పుడు చూసీ చూడనట్లు వదిలేయడమేంటని నిలదీస్తున్నారు. దీనికి నేతలు సమాధానం చెప్పలేక చేతులెత్తేస్తున్నారు.. ఇక నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, మంత్రుల విషయాలను కూడా టీడీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులు వదిలిపెట్టడం లేదు. ఎవరిమీదనైనా సరే నెగిటివ్ కామెంట్స్ పెట్టేస్తున్నారు. టీడీపీ కార్యకర్తలకు అన్యాయం జరిగితే చాలు వెంటనే టీడీపీ సోషల్ మీడియాలో దానికి సంబంధించిన పోస్టింగ్ లు కనపడుతుండటంతో పార్టీ అధినాయకత్వాన్నికలవరానికి గురి చేస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని పరిస్థితి ఇప్పుడు ఉందని పార్టీ సీనియర్ నేతలే అభిప్రాయపడుతున్నారు. నియోజకవర్గాల్లో జనసేన నేతల జోక్యాన్ని కూడా వారు ప్రశ్నిస్తున్నారు. అలాగే బీజేపీ నేతలను కూడా టీడీపీ సోషల్ మీడియా వదిలిపెట్టడం లేదు. దీంతో కొన్నిసార్లు ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని అంటున్నారు.. మరొక వైపు క్యాడర్ నుంచి బలమైన ఫీడ్ బ్యాక్ వచ్చే అవకాశముందని భావిస్తున్నప్పటికీ తమ సొంత సోషల్ మీడియా ప్రత్యర్థి పాత్ర పోషించడం కొంత ఇబ్బందికరంగా మారింది. చంద్రబాబునాయుడు, లోకేష్ వంటి నేతల నిర్ణయాలను కూడా కడిగిపారేస్తున్నారు. ఉచిత ఇసుక విధానంతో పాటు మద్యం దుకాణాల కేటాయింపు ఇలా ఒక్కటేమిటి అన్ని అంశాలపై సొంత పార్టీనే క్యాడర్ కార్నర్ చేస్తుండటంతో అటు పోస్టింగ్ లను పెట్టేవారిపై చర్యలు తీసుకోలేక, ఇటు వారిని ఆపలేక టీడీపీ నాయకత్వం రాజకీయంగా ఇబ్బందుల పాలవుతుంది. దీంతో క్యాడర్ ను కంట్రోల్ చేయడంపైనే ప్రస్తుతం ఫోకస్ పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని టీడీపీ నేతలే అభిప్రాయపడుతున్నారు. మరి లోకేష్ అయినా క్యాడర్ ను కంట్రోల్ లో పెట్టాలని నేతలు కోరుతున్నారు.

# మౌనంగానే వ్యూహాలు రచిస్తున్న జగన్

కడప, ఫిబ్రవరి 1, పీ మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు ఎక్కడున్నారు. చాలా మంది రాష్ట్ర ప్రజలకు, కొందరు వైసీపీ ఫ్యాన్స్ కి సైతం జగన్ నిన్నటి వరకూ లండన్ పర్యటనలోనే ఉన్నారని తెలియదు. ఎన్నికల తరువాత జగన్ చాలా అంటే చాలా సైలెంట్ కావడమే అందుకు కారణం. కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి హనీమూన్ పీరియడ్ అనుకున్నారో... లేదో వై నాట్ 175 అన్న ఆయనకు కేవలం 11 సీట్ల తీర్పు నుంచి ఇంకా కోలుకోన్నారో లేదో. ఏదో అడపా దడపా ప్రెస్ మీట్లు పెట్టడం తప్ప ఆయన ఈ 7 నెలల కూటమి పాలనపై పెద్దగా స్పందించిందేమీ లేదు.

జగన్ అసమర్థతనో, ఆయన వైఫల్యాలు అంటూ ప్రశ్నించడం కాదు. ప్రజాసామ్యంలో ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించడం, హామీల అమలుపై పోరాటం చేసేందుకు ఓ బలమైన ప్రతిపక్షం కావాల్సిన అవసరం ఉందని దానర్థం. ఈ ఆరేడు నెలల కాలంలో వైసీపీ అధినేత జగన్ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు.

అత్యంత ఆప్తులు అనుకున్న వాళ్లంతా ఒక్కొక్కరుగా పార్టీకి దూరం అయిపోతున్నారు. కొందరు పదవీ కాంక్షతో టీడీపీ, జనసేనల్లో చేరితే.. మరికొందరు కూటమి ప్రభుత్వంలో చేరి సైలెంట్ అయిపోయారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మాటల దాడి చేసిన గుడివాడ కొడాలి నాని శీతాకాల సుప్తావస్థలో ఉన్నారా అనిపిస్తుంది. మరోవైపు మాజీ మంత్రి పేర్ని నాని పీడీఎస్ బియ్యం స్కామ్ లో లాక్ అయిపోయారు. మాజీ మంత్రులు గుడివాడ అమర్నాథ్, ఆర్కే రోజా మాట్లాడితే భారీ ట్రోలింగ్ ను ఎదుర్కోవాల్సి వస్తోంది. అన్నింటికంటే పెద్ద షాక్ ఈ వారం తగిలింది. పార్టీలో నెంబర్ 2 గా ఉన్న మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి పార్టీనే కాదు రాజకీయాలనే వదిలేశారు. పార్టీలో ఉన్న ఒక్క సీనియర్, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మాత్రం తన అనుభవంతో మండలిలో ఏదో విధంగా వైసీపీ బండిని లాక్కొస్తున్నారు. ప్రతిపక్షం హోదా ఇవ్వలేదు కాబట్టి అసెంబ్లీలో వైసీపీ ప్రాతినిథ్యం ఏమాత్రం కనిపించడం లేదు.పరిస్థితి ఇలా ఉంటే... సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం చేస్తాం అన్నవన్నీ చేసేస్తాం అని చెప్పే పరిస్థితులు లేవు. రీసెంట్ ఎగ్జాంపుల్స్ రెండు పరిశీలిస్తే.. దావోస్ సదస్సు లో పెట్టుబడులే లేకుండా ఉత్తి చేతులతో సీఎం చంద్రబాబు , ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తిరిగొచ్చినా ఇదేంటని ప్రశ్నించే నాథుడే లేడు వైసీపీలో. జగన్ లండన్ లో ఫ్యామిలితో టైమ్ స్పెండ్ చేస్తుంటే... మాట్లాడటానికి నోరెత్తిన గుడివాడ అమర్నాథ్ ని దావోస్‌లో -5 డిగ్రీలంటూ కూటమి నాయకులు ఆడేసుకున్నారు. ఇక నగరి ఆర్కే రోజా సంగతి సరేసరి. ఆవిడ చిత్రంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎందుకు వెళ్లలేదు దావోస్ కి అని క్వశ్చన్ చేశారు. రూరల్ డెవలప్మెంట్, అటవీ శాఖ మంత్రి దావోస్ కి వెళ్లి పెట్టుబడులు తీసుకురావాలంట. ఇట్స్ ఓకే. రెండో ఉదాహరణ చంద్రబాబు మూడునాలుగు రోజుల క్రితం సైలెంట్ గా ఓ ప్రెస్ మీట్ పెట్టారు. నీతి ఆయోగ్ ఫిస్కల్ హెల్త్ రిపోర్ట్ ఇచ్చింది. అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆర్థికంగా చితికిపోయిన రాష్ట్రాల హెల్త్ ఎంత బాగుంది ర్యాంకింగ్ చేస్తే 18 రాష్ట్రాలు ఉంటే అందులో ఏపీ ఏకంగా 17వస్థానంలో ఉంది. మన కంటే మంచి పొజిషన్ లో బీహార్ కూడా ఉంది.

మన పరిస్థితే దారుణం గతే ఐదేళ్ల కాలంలో వైసీపీ చేసిన విధ్వంసానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు చంద్రబాబు. పనిలో పనిగా మేం ఇస్తామన్న ప్రభుత్వ పథకాలు అమలు చేయటానికి వీలు లేనంత స్థాయిలో ఈ అప్పుల భారం మీద పడింది కాబట్టి పథకాల అమలు సాధ్యపడటం లేదు అన్నారు. చంద్రబాబు ఆ డైలాగ్ వేసింది సూపర్ సిక్స్ అమలు చేయటం మా వల్ల కాదు అనా...ప్రస్తుతానికి కాదు అనా...క్వశ్చన్ చేసే నాథుడే లేడు వైసీపీలో. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ఫర్ఫెక్ట్‌గా రన్ అవ్వాలంటే బలమైన ప్రతిపక్షాలు ఉండాలి. మాకు అసెంబ్లీలో అపోజిషన్ రోల్ ఇవ్వండో అని 11 సీట్లతోనే హోదా పేచీ పెట్టిన జగన్...అసెంబ్లీకి వెళ్లటం మానుకున్నారే కానీ...తనకు బలమైన మరో దారి ఉందని ఎందుకు మర్చిపోయారో తెలియటం లేదు. ఇన్ ఫాక్ట్ అర్థం కావటం లేదు. జగన్ గ్రాఫ్ చూస్తే రాష్ట్ర విభజన పూర్తై ఇక్కడ పాలన ప్రారంభించే టైమ్ కి ఆయన పార్టీ కి అంతకు ముందు ఉన్న చరిత్ర కేవలం ఇద్దరు. వాళ్లమ్మ పులివెందుల ఎమ్మెల్యే, ఆయన కడప ఎంపీ అంతే. అక్కడ నుంచి మొదలైన వైసీపీ ప్రస్థానం.. 2014లో కీలక ప్రతిపక్ష పాత్ర పోషించి 2019 వచ్చేసరికి 151 సీట్లు గెల్చుకుని చరిత్ర సృష్టించే స్థాయికి ఎదిగింది. ఎవరు అవునన్నా కాదాన్నా అదంతా జగన్ చరిష్మానే.టీడీపీలో లాగా వైసీపీకి లీడర్లు ఉండరు. ఉండే వాళ్లంతా జగన్ ఫోటో పట్టుకుని గెలిచిన వాళ్లే. సీమలో పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి... ఉత్తరాంధ్రలో బొత్స సత్యనారాయణ లాంటి వాళ్లు తప్ప ఇంకెవ్వరూ జగన్ కు చెప్పకుండా మాట కూడా మాట్లాడలేని పరిస్థితి. ఆ స్థాయిలో వైసీపీపై జగన్ పట్టుంటుంది.

మరి అంత పట్టున్న నాయకుడు ఇప్పుడు ఈ స్థాయిలో సైలెంట్ అయిపోవటానికి కారణాలేంటో తెలియక సగటు వైసీపీ కార్యకర్త ఆవేదన అంతా ఇంతా కాదు. సరే జరిగిందేదో జరిగింది. ఈ ఫిబ్రవరి జగన్ 2.0 ను చూస్తారని.. ఆయన జిల్లాల పర్యటన చేసి మరోసారి పాదయాత్ర టైమ్ ఊపుతో జనాలతో మమేకమవుతారని వైసీపీ ప్రచారం చేసుకుంటోంది.మరి లీడర్లు దూరం అయినా జగన్ మళ్లీ పవర్ ఫుల్ కమ్ బ్యాక్ ఇస్తారా.

ప్రజల్లోకి వెళ్లి చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రజల గొంతుక గా మారి అడుగుతారా. పులివెందుల పులి అని అభిమానులు పిలుచుకునే పిలుపునకు న్యాయం చేస్తూ తనదైన శైలిలో దూసుకెళ్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ఢీకొడతారా...పులివెందుల పులి పంజా విసిరే టైమ్ ఫిబ్రవరి నుంచి మొదలు కానుందా...ఏపీ రాజకీయం ఎంత రంజుగా మారనుందో తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడక తప్పదు.

# కేసులతో విలవిలలాడుతున్న లీడర్స్

కాకినాడ, ఫిబ్రవరి 1, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఇప్పుడు మాట్లాడేందుకు ఎవరు బయటకు వస్తున్నారు అని చూస్తే.. కళ్ల ముందు ఒక్క అంబటి రాంబాబు మాత్రమే కనిపిస్తున్నారు. అప్పుడప్పుడూ రోజా వస్తున్నారు. మహిళల్ని అరెస్టు చేయవద్దని చంద్రబాబు స్పష్టం చేశారన్న విషయం బయటకు వచ్చిన తర్వాత ఆమె ఎక్కువగా మీడియా ముందుకు వస్తున్నారు. అయితే మిగతా అగ్రనేతలు ఎవరూ ప్రభుత్వంపై పోరాటానికి ముందుకు రావడం లేదు. చివరికి విజయసాయిరెడ్డి వంటి నేతలు రాజకీయ సన్యాసం ప్రకటించేస్తున్నారు. దీనంతటికి కారణం హైకమాండ్ అండగా ఉంటామన్న భరోసా ఇవ్వకపోవడమేనని ఆ పార్టీ నేతల్లో చర్చ జరుగుతోంది. పేర్ని నాని గతంలో తరచుగా మీడియా ముందుకు వచ్చేవారు. ఇప్పుడు ఆయన కూడా కనిపించడం లేదు. ఆయనపై బియ్యం మాయం కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసుల్లో కిందా మీదా పడి ఆయన కుటుంబం అరెస్టు కాకుండా రక్షించుకునేందుకు ఎవరికీ కనిపించకుండా తిరిగారు. ఎలాగోలా అరెస్టు నుంచి రక్షణ పొందినా ఆయన మీడియా ముందుకు రావడం లేదు. నియోజకవర్గంలో పెద్దగా తిరగడం లేదు. ఒక్క పెద్దిరెడ్డి కాదు శ్రీకాకుళంలో ధర్మాన దగ్గర నుంచి కడపలో శ్రీకాంత్ రెడ్డి వరకూ అందరూ వీలైనంత వరకూ మౌనం పాటిస్తున్నారు. దీంతో వైసీపీ పూర్తి స్తబ్దతగా మారిపోయిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. దీనంతటికి కారణం అధికారం పోవడం వల్ల వచ్చి పడిన ఒత్తిళ్లే. అధికారంలో ఉన్నప్పుడు చేసిన కొన్ని కార్యకలాపాల వల్ల ఇప్పుడు వారు ఒత్తిడి ఎదుర్కొంటున్నారు.

పార్టీ ముఖ్యనేతలు కేసుల పాలైనా పార్టీ నుంచి సహకారం అందకపోవడం చాలా మంది సీనియర్ నేతల్ని కూడా అసంతృప్తికి గురి చేస్తోందని చెబుతున్నారు. మాజీ ఎంపీ నందిగం సురేష్ .. అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు. ఆయన ఐదు నెలల పాటు జైల్లో ఉన్నారు. మొదట్లో ఆయనకు మద్దతుగా వైసీపీ నుంచి కాస్త సహకారం లభించినప్పటికీ తర్వాత వారు కూడా పట్టించుకోలేదు. చివరికి నందిగం సురేష్ భార్య పోరాడి .. ఎలాగోలా బెయిల్ తెచ్చుకున్నారని చెబుతున్నారు. బెయిల్ పై నందిగం సురేష్ బయటకు వచ్చే సమయంలో గుంటూరు జిల్లాకు చెందిన ఒక్క వైసీపీ నేత కూడా ఆయనకు స్వాగతం చెప్పేందుకు రాలేదు. దీంతో ఆయన హతాశుడయ్యారు. రాజకీయ పరమైన కేసు అని ప్రజల్లోకి వెళ్లాలంటే పార్టీ సపోర్టు ఉండాలని లీడర్లు కోరుకుంటారు.కానీ పార్టీ సపోర్టు లేకపోవడంతో వారు వీలైనంత వరకూ సైలెంట్ గా ఉండాలని అనుకుంటున్నారు. లీడర్లతో పాటు క్యాడర్ కూడా సమస్యల్లో ఉంది. పార్టీ అధికారం పోయిన వెంటనే చాలా మంది సోషల్ మీడియా కార్యకర్తలు అకౌంట్లను డీయాక్టివేట్ చేసుకుని అజ్ఞాతంలోకి వెళ్లారు. అయితే కొంత మంది మాత్రం పార్టీ అండగా ఉంటుందని నిలబడి పోరాడాలనుకున్నారు. వారిపై కేసులు నమోదు కావడంతో చాలా రోజుల పాటు జైల్లో ఉండాల్సి వచ్చింది. ప్రత్యేకంగా లాయర్ల బృందాన్ని పెట్టినట్లుగా ప్రకటించినప్పటికీ ఆ సహకారం ఎవరికీ అందలేదు. దీంతో వైసీపీ కోసం సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేవారి సంఖ్య కూడా తగ్గిపోయింది. హైకమాండ్ పార్టీ నేతలు, కార్యకర్తలకు అండగా ఉండకపోవడం వల్లే ఈ సమస్యలు వచ్చాయని ఆ పార్టీ వారు అనుకుంటున్నారు.

# భక్తులతో అయోధ్య కిటకిట

అయోధ్య , ఫిబ్రవరి 1, ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతోన్న మహాకుంభమేళా జనజాతరను తలపిస్తోంది. ఇప్పటి వరకూ దాదాపు 28 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించగా... ఒక్క మౌని అమావాస్య రోజే సుమారు 8 కోట్ల మంది వచ్చినట్టు ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. కుంభమేళాకు వచ్చినవారు అక్కడ పుణ్య స్నానాల అనంతరం అయోధ్యకు బారులు తీరుతున్నారు. దీంతో అయోధ్య వీధులు భక్తులతో కిటికిటలాడుతున్నాయి. జై శ్రీరామ స్మరణలతో అయోధ్య నగరం మారుమోగుతోంది. ఈ నేపథ్యంలో యోగి ఆదిత్యనాథ్ సర్కారు అప్రమత్తమైంది. రద్దీ నియంత్రణకు కేంద్ర బలగాలను రంగంలోకి దింపింది. కేవలం నాలుగు రోజుల్లోనే బాల రాముడిని దర్శనాలకు 65 లక్షల మంది అయోధ్య నగరంలోకి ప్రవేశించినట్లు ప్రభుత్వం వెల్లడించిందిఉదయం 4 గంటల నుంచి సరయూ నదిలో స్నానాలు ఆచరించి.. హనుమాన్ గర్హి ఆలయాన్ని దర్శించుకున్న తర్వాత బాలక్ రామ్ దర్శనాలకు వెళ్తున్నారు. రామ్‌పథ్, భక్తిపథ్‌లు జనసంద్రంలా మారిపోతున్నాయి. అర్ధరాత్రి వరకూ భారీ క్యూలైన్ సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో దర్శన సమయాలను అధికారులు పెంచారు. రోజులో 18 గంటల పాటు దర్శనాలకు అవకాశం కల్పించినట్టు తెలిపారు. ప్రతిరోజు రామాలయం, హనుమాన్ గర్హిని దర్శించే సుమారు 3 లక్షల మంది భక్తులకు వసతి కల్పిస్తుంది. భక్తుల రద్దీ నేపథ్యంలో స్వయంగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్న సీఎం యోగి ఆదిత్యనాథ్... వారికి ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని అధికారులకు సూచనలు చేస్తున్నారు.ఆలయ ప్రాంగణంలో మెడికల్ క్యాంపులను ఏర్పాటుచేశారు. అధికారులు, పోలీసులతో పాటు రామమందిర ట్రస్ట్ వాలంటీర్లు నిరంతరాయంగా భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నారు. అటు, కుంభమేళాకు కేవలం మౌని అమావాస్య రోజే దాదాపు 8-10 కోట్ల మంది వచ్చినట్లు అంచనా. అక్కడ నుంచి భక్తులు అయోధ్యకు వెళ్లడంతో గోండా, అంబేద్కర్ నగర్, సుల్తాన్‌పుర్, లక్నో రోడ్ల వద్ద రద్దీని నియంత్రిస్తున్నామని పోలీసులు వెల్లడించారు. రైల్వే స్టేషన్ల వద్ద కూడా యాత్రికులకు సహాయ కేంద్రాలను పెంచినట్టు అధికారులు తెలిపారు.దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్ణాటకతో పాటు గోవా, మహారాష్ట్ర, గుజరాత్ నుంచి రామమందిర దర్శనానికి భారీ సంఖ్యలో భక్తులు వస్తున్నట్లు అయోధ్య డివిజనల్ కమిషనర్ గౌరవ్ దయాళ్ తెలిపారు. రోజుకు దాదాపు 3 లక్షల మంది దర్శించుకుంటున్నారని.. రద్దీ నేపథ్యంలో దర్శన సమయాన్ని 18 గంటలకు పెంచామన్నారు.కాగా, కుంభమేళాలో వరుస ఘటనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. మౌని అమావాస్య రోజున తొక్కిసలాట చోటుచేసుకుని 30 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. గురువారం ఓ క్యాంపులో గుడారాలకు మంటలు అంటుకున్నాయి

# ఫిబ్రవరి 24 నుంచి బడ్జెట్ సెషన్

విజయవాడ, ఫిబ్రవరి 1, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలకు సిద్ధమవుతోంది. ఫిబ్రవరి 1 కేంద్రం తన వార్షిక బడ్జెట్ ప్రవేశ పెడుతుంది. ఇందులో రాష్ట్రానికి వచ్చే నిధులు అంచనా వేసుకొని రాష్ట్ర బడ్జెట్‌కు సిద్ధం చేయబోతోంది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. ఈ మేరకు ఆయా శాఖలకు ఆదేశాలు కూడా వెళ్లినట్టు సమాచారం. కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చి పది నెలలు కావొస్తోంది. ఇంత వరకు పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టలేదు. అసలు ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఆర్థిక సంవత్సరం మొత్తం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ తోనే ఆర్థిక కార్యకలాపాలు నడిచాయి. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు వీలు పడలేదు. ఎన్నికల నోటిఫికేషన్ ఉన్నందున ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టింది. తర్వాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కూడా పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టలేకపోయింది. అంతకు ముందు ఉన్న వైసీపీ సర్కారు ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్థం చేసిందని ఆరోపిస్తూ పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టేలా పరిస్థితులు లేవని చెప్పుకొచ్చింది. ఓటాన్ అకౌంట్‌తోనే నెట్టుకొచ్చిన సర్కారు మరోసారి నవంబర్‌లో అదే ఫాలో అయింది. అప్పుడు కూడా పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టలేకపోయింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన పది నెలల తర్వాత తొలిసారిగా ఈ ఫిబ్రవరిలో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి సిద్ధమవుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్‌తోపాటు మిగతా అభివృద్ధి పథకాలు నిధులు సర్దుబాటు చేయడం ప్రభుత్వానికి కత్తిమీద సాములాంటి ప్రక్రియే. అయినా కేంద్రం సాయం అందిస్తున్న నమ్మకంతో బడ్జెట్ కసరత్తు చేస్తోంది. పథకాల అమలుతోపాటు అమరావతి, పోలవరం, కొత్తగా తెరపైకి తీసుకొచ్చిన బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని కూడా బడ్జెట్‌లో చేర్చాలి. వీటన్నింటికీ ఎలా నిధులు కేటాయిస్తారనే ఆసక్తి ప్రజల్లో ఉంది. ఫిబ్రవరి 24 నుంచి జరగబోయే బడ్జెట్ సమావేశాలు దాదాపు నెల రోజుల పాటు నిర్వహించాలని చూస్తోంది. సమగ్రంగా అన్ని అంశాలు చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఎప్పుడూ పది ఐదు రోజులకు మించి జరగని సమావేశాలు చాలా కాలం తర్వాత ఇన్ని రోజులు జరగనున్నాయి. బడ్జెట్‌పై చర్చతోపాటు కీలకమైన కొన్ని పథకాల అమలుపై కూడా చర్చించనున్నారు. ఈ సమావేశాల్లోనే మరికొన్ని కీలక బిల్లులు కూడా ఆమోదించనున్నారు. ప్రమాణ స్వీకారానికి తప్ప ఇప్పటి వరకు అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తూ వస్తున్న వైసీపీ ఈసారైనా వస్తుందా అనేది అనుమానంగానే ఉంది. గత ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన వైసీపీ కేవలం 11 సీట్లకే పరిమితం అయింది. జగన్ మోహన్ రెడ్డికి కనీసం ప్రతిపక్ష హోదా కూడా రాలేదు. దీంతో అతి పెద్ద ప్రతిపక్షమైనందున ఆ ప్రతిపక్ష హోదా ఇవ్వాలని ఆయన పట్టుబడుతున్నారు. అప్పటి వరకు సభకు వచ్చేది లేదని తేల్చి చెప్పారు. వచ్చినా మాట్లాడేందుకు ప్రజా సమస్యలు చర్చించేందుకు తగిన సమయం ఇవ్వబోరని అందుకే సభకు రావడం లేదని చెబుతున్నారు. దీనిపై టీడీపీ నేతలు విమర్శలు చేస్తున్నారు. ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదా తాము ఎలా ఇస్తామంటూ ప్రశ్నిస్తున్నారు. సభా సమావేశాలు ఎగ్గొట్టేందుకే వైసీపీ కారణాలు వెతుక్కుంటోందని ఆరోపిస్తున్నారు. సభకు వచ్చిన తర్వాత ఎంత మాట్లాడనిచ్చారా లేదా అనేది తెలుస్తుందని రాకుండా నిందలు వేయడం ఏంటని నిలదీస్తోంది.

# కేరళ లిక్కర్ స్కాంలో కవిత పేరు



హైదరాబాద్, ఫిబ్రవరి 1,మొన్నటిదాకా దేశ రాజకీయాలలో ఢిల్లీ లిక్కర్ స్కాం సృష్టించిన సంచలనం అంతా ఇంతా కాదు. ఈ వ్యవహారంలో భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చాలా రోజులపాటు జైలు శిక్ష అనుభవించారు. ఇటీవల కాలంలోనే ఆమె జైలు నుంచి బెయిల్ మీద విడుదలయ్యారుజైలు నుంచి విడుదలైన తర్వాత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన రాజకీయ వ్యవహారాలను వేగవంతం చేశారు. బీసీ రిజర్వేషన్లపై ఉద్యమిస్తున్నారు.. తెలంగాణ జాగృతి నేతలతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అంతేకాదు రాష్ట్ర ప్రభుత్వ వ్యవహార శైలిపై విమర్శలు చేస్తున్నారు. ఇవి ఇలా ఉండగానే కవిత పై కేరళ విపక్ష నేత సతీషన్ సంచలన ఆరోపణలు చేశారు. గురువారం ఆయన మలపురం జిల్లాలోని ఎడవన్న ప్రాంతంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కీలక వివరాలను వెల్లడించారు. “2003లో ఈ కుంభకోణం జరిగింది. అప్పట్లో పాలక్కాడ్ జిల్లాలోని ఎలపల్లి పంచాయతీలో ఓయాసిస్ కమర్షియల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పేరు మీద భూములు కొన్నారు. ఆ తర్వాత ఆ కంపెనీకి అనుకూలంగా మద్యం విధానంలో సవరణలు చేశారు. అంతేకాదు మద్యం తయారు చేయడానికి ఆ కంపెనీకి అనుమతులు ఇచ్చారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి పినరయి విజయన్ దూకుడుగా వ్యవహరించారు. ఎక్సైజ్ మంత్రి రాజేష్ ను సంప్రదించకుండానే శాఖ పక్షంగా అనుమతులు ఇచ్చారు. ఈ తతంగాన్ని మొత్తం భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముందుండి నడిపించారు. ఆమె అప్పట్లో కేరళ వచ్చారు. ప్రభుత్వ పెద్దలను కలిసి.. చర్చలు జరిపారు.. నేను చేస్తున్న ఆరోపణలకు క్యాబినెట్ నోట్ ఆధారం. నేను మీడియాకు క్యాబినెట్ నోట్ విడుదల చేస్తే.. అది నకిలీదని మంత్రి ఖండించలేదు. ఓయాసిస్ కోసం మద్యం విధానాన్ని పూర్తిగా సవరించారు. దుకాణాల కేటాయింపులోనూ ఇదే విధానాన్ని అనుసరించారు. ఒయాసిస్ కంపెనీకి అనుమతులు వచ్చిన విషయం పాలక్కాడ్ జిల్లాలోని డిస్టిల్లరీలకు కూడా తెలియదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. 2023లో మధ్య విధానం అమల్లోకి రావడంతోనే ఒయాసిస్ కంపెనీ కి యూనిట్ నిర్వహణకు అనుమతులు వచ్చేశాయి. అయితే ఈ వ్యవహారంలో కవిత పాత్ర గురించి మరింత లోతుగా పరిశోధించాల్సి ఉంది. ఆమె కేరళలో ఎక్కడ ఉన్నారు? ఎక్కడ బస చేశారు? ఏం మార్గంలో ఆమె వచ్చారు? ఆమె కలిసిన ప్రభుత్వ పెద్దలు ఎవరు? ఈ వ్యవహారంలో ఆమెకు అండగా ఉన్నవారు ఎవరు?” అనే విషయాలపై మరింత లోతుగా పరిశీలించాల్సి ఉందని సతీషన్ ఆరోపించారుఒయాసిస్ కంపెనీ పంజాబ్, మధ్యప్రదేశ్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నది. పంజాబ్ రాష్ట్రంలో భూగర్భ జలాలను తీవ్రంగా కలుషితం చేస్తోందనే ఆరోపణలు ఓయాసిస్ కంపెనీపై ఉన్నాయి. ఈ కంపెనీ పై సతీషన్ అనేక రకాలుగా ఆరోపణలు చేసినప్పటికీ ఇంతవరకు ఒయాసిస్ యాజమాన్యం స్పందించలేదు..” నేను పార్లమెంటు సభ్యుడిగా కొనసాగినప్పుడు పాలక్కాడ్ ప్రాంతంలో నీటి కొరత తీవ్రంగా ఉంది. అందువల్ల అనేక ప్రాజెక్టులను తిరస్కరించాల్సి వచ్చింది. ఒయాసిస్ కంపెనీ 8 కోట్ల లీటర్ల నీటిని వినియోగిస్తుంది.. అలాంటి కంపెనీకి ఎలా అనుమతులు ఇచ్చారని” సతీషన్ ఆరోపించారు. మరోవైపు ఈ ఆరోపణలపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఇవి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న నీచ రాజకీయాలకు ఉదాహరణ అని మండిపడ్డారు. ఇటువంటి చిల్లర ఆరోపణలు చేస్తున్న వారిపై చట్టపరంగానే ముందుకెళ్తామని ఆమె పేర్కొన్నారు.


# ఆప్ కు ఊహించని షాక్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్) ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆమ్ ఆద్మీ పార్టీకి భారీ షాక్ తగిలింది. వరుసగా పార్టీని వీడుతున్నారు ఆప్ ఎమ్మెల్యేలు. శుక్రవారం (జనవరి 31) ఒక్కరోజే ఆప్ పార్టీకి చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు రాజీనామా చేశారు. ఈ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఈ ఎమ్మెల్యేలందరి టిక్కెట్లను రద్దు చేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటింగ్‌కు ఐదు రోజుల ముందు త్రిలోక్‌పురి ఎమ్మెల్యే రోహిత్ కుమార్, మెహ్రౌలీ ఎమ్మెల్యే నరేష్ యాదవ్, కస్తూర్బానగర్ ఎమ్మెల్యే మదన్ లాల్, పాలెం ఎమ్మెల్యే భావన గౌర్, జనక్‌పురి ఎమ్మెల్యే రాజేష్ రిషి ఆప్‌కి గుడ్ బై చెప్పారు.ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా ఉన్న వారందరికీ ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టిక్కెట్లు రద్దు చేసింది. కాగా, వీరితో పాటు బిజ్వాసన్ నుండి బిఎస్ జూన్, ఆదర్శ్ నగర్ నుండి పవన్ శర్మ కూడా రాజీనామా చేశారు.రాజీనామా చేసిన ఎమ్మెల్యేలుః భావనా గౌర్ ? పాలం నరేష్ యాదవ్ ? మెహ్రౌలీ రాజేష్ రిషి ? జనక్‌పురి మదన్ లాల్ ? కస్తూర్బా నగర్ రోహిత్ మెహ్రౌలియా ? త్రిలోక్‌పురి ః బా జూన్ ? బిజ్వాసన్ పవన్ శర్మ ? ఆదర్శ్ నగర్కుమార్ తన రాజీనామా లేఖలో అరవింద్ కేజ్రీవాల్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. “మీ మాటలు నమ్మి, నా సంఘం ఏకపక్షంగా మీకు మద్దతు ఇచ్చింది. దాని ఆధారంగా ఢిల్లీలో మూడుసార్లు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం ఏర్పడింది. ఇంత జరిగినా కాంట్రాక్టు వ్యవస్థకు స్వస్తి పలకలేదు. 20 ఏళ్లుగా పచ్చి ఉద్యోగాలు చేస్తున్న వారికి పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వలేదు. నా సొసైటీని రాజకీయ ఆశయాలను నెరవేర్చుకోవడానికి ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకున్నారు.” అంటూ కేజ్రీవాల్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా రాజీనామా లేఖను వెల్లడించారు.మదన్‌లాల్ అసెంబ్లీ స్పీకర్ రామ్‌నివాస్ గోయల్‌కు రాసిన లేఖలో, “నేను ఢిల్లీ అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నాను. నేను ఆమ్ ఆద్మీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను.. మీపైనా, పార్టీపైనా నాకు నమ్మకం పోయింది” అని కేజ్రీవాల్ లేఖలో భావన గౌర్ రాశారు.జనక్‌పురి ఎమ్మెల్యే రాజేష్ రిషి కూడా ఆప్‌పై తీవ్ర ఆరోపణలు చేస్తూ తన రాజీనామా లేఖలో ఇలా రాశారు, “అన్నా హజారే ఉద్యమం నుండి పుట్టి, ఢిల్లీని అవినీతి రహితంగా మార్చడానికి అరవింద్ కేజ్రీవాల్ స్థాపించిన ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పుడు అవినీతితో నిండిన పార్టీగా మారింది. అందుకు నేను చాలా బాధపడుతున్నాను. బరువెక్కిన హృదయంతో పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పార్టీలోని అన్ని పదవులకు రాజీనామా చేస్తున్నాను.” అంటూ రాసుకొచ్చారు.నరేష్ యాదవ్ తన రాజీనామా లేఖలో “నేను నిజాయితీ రాజకీయాల కోసమే ఆమ్ ఆద్మీ పార్టీలో చేరాను, కానీ నేడు నిజాయితీ ఎక్కడా కనిపించడం లేదు” అని రాశారు.” మెహ్రౌలీలో 100 శాతం నిజాయితీతో పనిచేశాను. ఆప్ అవినీతి ఊబిలో కూరుకుపోయిందని ఢిల్లీ ప్రజలకు తెలుసు.” అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# డాలర్ కాదంటే... వంద శాతం ట్యాక్స్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్) అమెరికా ఫస్ట్ అంటూ దూకుడు కంటిన్యూ చేస్తున్నారు యూఎస్ ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్. అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపిన ట్రంప్.. ఇప్పుడు ఉరిమి.. ఉరిమి బ్రిక్ దేశాలపై గురిపెట్టారు. రావొచ్చు.. పోవచ్చు.. వ్యాపారం చేసుకోవచ్చు. కానీ మారకం మాత్రం డాలర్లలో ఉండాలి. మీ దేశం.. మీ కరెన్సీ.. అమెరికాలో ఎగుమతులు, దిగుమతులకు సంబంధించి లావాదేవీలు మాత్రం పక్కాగా డాలర్లలోనే జరగాలని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. కాదు.. కూడదంటే వంద శాతం సుంకం తప్పదంటూ బ్రిక్స్ దేశాలకు వార్నింగ్ బెల్ ఇచ్చారు.బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, సౌతాఫ్రికా.. బ్రిక్స్ కూటమి ఏర్పడి 16 ఏళ్లు. ఆ తరువాత ఇండినేషియా, ఇరాన్, ఇథోపియా, అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాలు బ్రిక్స్‌లో చేరాయి. 2023లో జరిగిన బ్రిక్స్ సమావేశంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ డాలర్ డామినేషన్‌కు కళ్లెం వేసేలా ఓ కీలక ప్రతిపాదన చేశారు. అప్పటి సూచనపై ఇప్పుడు ట్రిగ్గర్ ఎక్కు పెట్టారు అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్. అమెరికాతో వాణిజ్య బంధాన్ని కొనసాగించాలంటే, ట్రేడింగ్ డాలర్లలోనే జరగాలని మెలిక పెట్టనే పెట్టేశారు ట్రంప్. అమెరికన్ డాలర్‌ను పక్కన పెట్టాలని చూసే దేశాలు ఆర్థికంగా అల్లకల్లోలం కాకతప్పదని డైరెక్ట్‌గా హెచ్చరిస్తున్నారు. ఇక, ఇప్పటికే ఇమిగ్రేషన్ విషయంలో ట్రంప్ కొత్త విధానాలు హడలెత్తిస్తున్నాయి. గోరుచుట్టపై రోకలిపోటులా ట్రంప్ ఇప్పుడు వాల్డ్ ట్రేడ్‌లో అమెరికన్ డాలర్ ఆధిపత్యం ఉండాలని పట్టుబడుతున్నారు. ముందు ముందు భారత్‌తో మనోడి వ్యవహారం ఎలా వుంటుందనే ఆందోళన మొదలైంది..!మళ్లీ వచ్చాడా.. ఇక సచ్చామే.. అని కొందరు భయపడినట్టుగానే కఠిన నిర్ణయాలతో తన మార్క్ చాటుకుంటున్నారు డొనాల్డ్ ట్రంప్. వస్తూ వస్తూనే సంచలన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లను పాస్ చేసేశారు. ఇప్పుడు ఏకంగా బ్రిక్స్ దేశాలకు వార్నింగ్ ఇచ్చారు. ఇక బ్రిక్స్ నుంచి ఎలాంటి రియాక్షన్ వుంటుందో చూడాలి..!

# నేడు ప్రపంచ చిత్తడినేలల దినోత్సవం




చిత్తడినేలలు అనే పదం విన్నవారే తక్కువ . ఇక ఆ చిత్తడినేలల ప్రాముఖ్య గురించి తెలిసిన వారు బహు తక్కువ . దాను ఫలితమే అతి వేగంగా అంతరించిపోతున్న చిత్తడినేలలు , భౌగోళికపరంగా , జీవ వైవిధ్య పరంగా చిత్తడినేలలు ఎంతో కీలకమైనవి . సముదర తీరప్రాంతాలలోనైనా , నదుల ప్రాంతాలలోనైనా సంవత్సరం లో అధిక కాలము నీరు నిలిచివుండి , తోతు తక్కువగా ఉండే ప్రదేశాలను చిత్తడి నేలలు గా పిలుస్తారు . మంచినీటి , ఉప్పునీటి సరస్సులు , మడ అడవులలు కలిగిన సాగర సంగమ ప్రాంతాలు , బురద కయ్యలు , ఉప్పునీటి కయ్యలు , ప్రవాహాలు కలిగిన ప్రాంతాలు వంటివన్నీ చిత్తడి నేలల కిందకే వస్తాయి .

జలవనరులు మానవాళి మనుగడకు ఎంతో కీలకం . అందుకే మానవ సంస్కృతి నదీ తీరాలలోనే విలసిల్లినది . సింధు , గంగానది , కృష్ణానదీ , గోదావరీ నదీతీరాలలోనే విలసిల్లినది . నేడు మహానగరములు గా భాసిల్లుతున్న కలకత్తా , ముంబయి , చెన్నై , టొకియో, న్యూయార్క్ వంటివన్నీ జలవనరుల ఆధారముగా ఎదిగినవే , అన్ని దిక్కులనుండి అక్కడికి ప్రజలను ఆకర్షించడానికి మూలము ఆ నగరాల ఆర్థికసంపద అయితే , ఆ ఆర్థిక సంపదను అందించినది ఆ ప్రాంతాలలో ఉన్న చిత్తడి నేలలే . ఒక ప్రాంత ఆర్థికవ్యవస్థలో చిత్తడి నేలలు కీలక పాత్ర వహిస్తాయి. సముద్రతీరం లో ఉన్న చిత్తడినేలలు ఆ ప్రదేశానికి స్థిరత్వాన్నిస్తాయి . అలల తాకిడికి ఆ ప్రాంతం దెబ్బతినకుండా రక్షిస్తాయి .

నదులప్రాంతం లో అయితే చిత్తడినేలలు వరదముంపుల నుండి రక్షిస్తాయి . చిత్తడినేలలు అనేక వందల రకాల మొక్కలు , జంతువులకు మెరుగైన ఆశ్రయాన్నిస్తాయి .

చేపలు , రొయ్యలు వంటి అనేక నీటిజాతులకు గుడ్లు పెట్టేందుకు , పిల్లలు ఎదిగేందుకు సౌకర్యము కల్పిస్తాయి . ఆయా ప్రాంతాలలో ఉండే నీటి నాణ్యతను పెంచడంలోనూ చిత్తదినేలలు పాత్ర వహిస్తాయి. ఆ ప్రదేశాలలోకి వదలబడిన కాలుష్యకారకాలను గ్రహిస్తాయి. ఇన్ని లాభాల్ని అందించే చిత్తడి నేలల విలువను డబ్బు రూపం లో లెక్కకడితే కొన్ని లక్షలకోట్ల రూపాయల్లో ఉంటుంది . నీటికి , భూమికి అనుసంధాన ప్రాంతంగా ఉండే ఈ చిత్తడినేలల ప్రాముఖ్యతను అర్థము చేసుకోలేకపోయిన ప్రజలు తమ ఆవాసాల విస్తరణలో చిత్తడి నేలలను మింగేయసాగారు . ముంబయి నగరం ఈ స్థాయికి విస్తరించిందంటే దానివెనక మాయమయిన చిత్తడి నేలలనేకము ఉన్నాయి . చిత్తడి నేలలు ఆక్రమించి , మట్టితో కప్పి తమ భవన నిర్మాణానికి వాడుకోవడం మొదలు పెట్టేరు . ఒకప్పుడు చిత్తడి నేల ఆడవులుగా ఉన్న ముంబయి ప్రాంతం లో నేడు కాంక్రీటు భవనాలు నిలిచాయి . ఇది కేవలము మనదేశానికి సంబంధిన సమస్యకాదు . ప్రపంచవ్యాప్తం గా పారిశ్రామిక అభివృద్ధితో తరిగిపోతున్న చిత్తినేలలను గుర్తించి అంతర్జాతీయ వేదిక ఒక ప్రత్యేక సదస్సును ఏర్పాటు చేసింది .

1971 ఫిబ్రవరి 02 న చిత్తడి నేలల మీద ప్రపంచ దృష్టి మళ్ళించే సదస్సు ఇరాన్ దేశములో రామ్‌సార్ పట్టణములో జరిగింది . కాస్పియన్ సముద్రతీరం మీదున్న అ రామ్‌సార్ జరిపిన చర్చల ఫలితం గా ప్రపంచం లోని దేశాలన్నీ తమ తమ దేశాల్లోని కీలక చిత్తడి నేలలను గుర్తించి వాటి పరిరక్షణ కు అవసరమైన చర్యలు చేపట్టాలని తీర్మాణము చేసారు . ప్రత్యేక చట్టాలతో వాటిని రక్షించాల్సిన భాద్యత ప్రభుత్వాలపైన పెట్టింది . అయినా చిత్తడి నేలల మీద దృష్టి 1997 వరకు కేంద్రీకరించబడలేదు .తొలిసారిగా ప్రపంచ చిత్తడినేలల దినోత్సవాన్ని 1997 లో ఫిబ్రవరి 02 న జరిపారు . నాటి నుండి ప్రతియేటా ఈ దినోత్సవం జరుగుతోంది . ఒక్కొక్క సంవత్సరము ఒక కొత్త అంశం మీద దృష్టి పెడుతూ ఈ దినోత్సవాన్ని జరుపుతున్నారు

## తెలుగు సినీ ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం ఏర్పరచుకున్నా నటుడు డైరెక్టర్ కళాతపస్వి కె.విశ్వనాథ్ –నేడు ఆయన వర్ధంతి



కళాతపస్వి కె.విశ్వనాథ్ దర్శకుడుగానే కాకుండా నటుడుగా కూడా తెలుగు సినీ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేకమైన పేజీలను ఏర్పరచుకున్నారు.. విశ్వనాథ్ గారి పూర్తి పేరు కాశీనాధుని విశ్వనాథ్.. ఈయన గుంటూరు జిల్లా రేపల్లెలో 1930 ఫిబ్రవరి 19న జన్మించారు. ఇక ఈయన విద్యాభ్యాసం మొత్తం అక్కడే హిందూ కాలేజీలో చదివారట. మొదట వారాహి స్టూడియోలో సౌండ్ ఆర్టిస్టుగా తన కెరీర్ ను మొదలుపెట్టిన ఈయన టాలెంట్ను నాగేశ్వరరావు గారు గుర్తించి ఆత్మగౌరవం అనే సినిమాతో డైరెక్టర్ గా అవకాశాన్ని కల్పించారు. ఆ తర్వాత ఈయన కెరియర్లో మలుపు తిప్పిన చిత్రం సిరిసిరిమువ్వ దీంతో ఈయన ప్రతిభ బయటికి వచ్చిందని చెప్పవచ్చు ఇలా ఎన్నో అద్భుతమైన చిత్రాలను తెలుగు తెరకు అందించారు విశ్వనాథ్ గారు.తెలుగు చిత్ర పరిశ్రమకు ఇంతటి గుర్తింపు తెచ్చిన విశ్వనాథ్ 50కుపైగా చిత్రాలకు దర్శకత్వం వహించారు. భారతీయ సంస్కృతికి చిహ్నమైన శాస్త్రీయ కళలను కథలుగా ఎన్నో అద్భుతమైన చిత్రాలను తెరకెక్కించారు ఈయన. జాతీయ పురస్కారం గెలుచుకొని తెలుగు సినీ పరిశ్రమలోనే ఒక చరిత్రను సృష్టించారు. ఈయన కెరియర్లు స్వాతిముత్యం స్వయంకృషి శుభలేఖ తదితర చిత్రాలు అందర్నీ ఆలోచింపజేసేలా కనిపిస్తూ ఉంటాయి. 2016లో ఈయన దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం అందుకున్నారు.. 1992లో రఘుపతి వెంకయ్య పురస్కారంతోపాటు పద్మశ్రీ అవార్డును కూడా అందుకోవడం జరిగింది. ఈయన 92 సంవత్సరాల వయస్సు లో పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతు ఫిబ్రవరి 2, 2023 గురువారం రోజున హైదరాబాదులోని ఒక ప్రముఖ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ రాత్రి ఈయన మరణించారు.

## ఐర్లాండ్‌లో విషాదం..

### ఇద్దరు ఏపీ విద్యార్థులు మృతి,,మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

ఐర్లాండ్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు తెలుగు విద్యార్థులు మృతిచెందారు. ఈ ఘటనలో మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. చనిపోయిన వారిని ఏలూరు జిల్లా జగ్గయ్యపేటకు చెందిన చిట్టూరి భార్గవ్ (24), పల్నాడు జిల్లా రొంపిచర్ల పడమటి పాలేనికి చెందిన చెరుకూరి సురేష్ (25)లుగా గుర్తించారు.క్రమంలో చిట్టూరి భార్గవ్, చెరుకూరి సురేష్‌లు మరో ఇద్దరితో కలిసి కారులో ట్రిప్‌కు వెళ్తుండగా రాతో అనే ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరిగింది. భారీగా మంచు కురవడంతో కారు చెట్టును ఢీకొట్టడంతో పక్కనే ఉన్న లోయలో పడిపోయారు. ఈ ఘటనలో భార్గవ్, సురేష్‌లు స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోగా.. మిగిలిన ఇద్దరికి తీవ్ర గాయాలుకావడంతో ఆస్పత్రికి తరలించారుభారీగా మంచు కురవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని చెబుతున్నారు.ఐర్లాండ్ నుంచి భార్గవ్ భౌతికకాయాన్ని తెప్పించాలని కోరగా.. నెట్టెం రఘురాం వెంటనే స్పందించి మంత్రి నారా లోకేష్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ మేరకు వెంటనే స్పందించి ఐర్లాండ్‌లో భారత రాయబారులతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఐర్లాండ్‌లో పూర్తి చేయాల్సిన లాంఛనాలు త్వరగా పూర్తిచేసి భౌతికకాయాన్ని వీలైనంత త్వరగా తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇద్దరు విద్యార్థుల మరణంతో తల్లిదండ్రులు, బంధువులు తీవ్ర విషాదంలో ఉన్నారు.

# తిరుపతి నగరంలో కుళ్ళిన చికెన్ విక్రయం...

## ఫంగస్ తో కుళ్ళిన చికెన్ డీప్ ఫ్రీజ్ లో పెట్టి అమ్మకాలు..

## షాప్ను సీజ్ చేసిన అధికారులు...

తిరుపతి నగరంలోని ఒక చికెన్ దుకాణంలో కుళ్లిన చికెన్ విక్రయించడంతో అధికారులు సీజ్ చేశారు. స్థానిక చికెన్ దుకాణాల్లో కేజీ చికెన్ 220 రూపాయల నుంచి 240 రూపాయల వరకు విక్రయిస్తుండగా ఈ దుకాణంలో మాత్రం కేవలం 150 రూపాయలుకు మాత్రమే విక్రయిస్తుండటంతో మార్కెట్లోని దుకాణ యజమానులు అనుమానం వచ్చి పరిశీలించారు. చనిపోయిన కోళ్లను కట్ చేసి సుమారు పది రోజులకు పైగా డీప్ ఫ్రిజ్లో పెట్టి కుళ్లిన చికెన్ను విక్రయిస్తున్న విషయాన్ని గమనించారు. వెంటనే మున్సిపల్ హెల్త్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు అక్కడికి చేరుకుని పరిశీలించి, కుళ్ళిన, ఫంగర్స్ వచ్చి దుర్వాసన వస్తున్న చికెన్ ప్రత్యక్షం కావడంతో ఆ చికెన్ దుకాణాన్ని సీజ్ చేశారు

# వచ్చే నెలలో వరంగల్ ఆస్పత్రి ప్రారంభం..

## వడివడిగ పనులు

వరంగల్, ఫిబ్రవరి 1,తెలంగాణ రాష్ట్రానికి వరంగల్ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ అన్ని రకాలుగా కృషి చేస్తోంది. ఈ మేరకు.. అన్ని రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. రవాణా సౌకర్యాలపై ఫోకస్ పెట్టిన ప్రభుత్వం.. రైల్వేలైన్లు, రోడ్డు మార్గాల నిర్మాణంపై కసరత్తు చేస్తోంది. మరోవైపు.. మామునూరు ఎయిర్పోర్టు పనుల్లో వేగం పెంచింది. ఇక.. వరంగల్లో వైద్యరంగాన్ని కూడా అదే స్థాయిలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ క్రమంలోనే.. వరగంల్ను హెల్త్ సిటీగా మార్చాలన్న ఉద్దేశంతో.. నగరంలోని సెంట్రల్ జైలు స్థలంలో నిర్మిస్తున్న మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనుల్లో వేగం పెంచింది.గత ప్రభుత్వ హయంలో 2021 జూన్ 21న మొదలుపెట్టిన 24 అంతస్తుల మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం శరవేగంగా సాగుతోంది. భవన నిర్మాణం ఇప్పటికే పూర్తవగా.. ప్రస్తుతం లోపల అత్యవసర సేవలు, 12 అంతస్తుల్లోని పకడలకు ఆక్సిజన్, ఫైర్, సెంట్రల్ ఏసీలైన్, విద్యుత్తు, నీటిపైప్‌లు, క్యాన్సర్ విభాగానికి రేడియేషన్ థెరపీ కోసం ప్రత్యేక బంకర్ల నిర్మాణం, ఆపరేషన్ థియేటర్ల నిర్మాణం అందులోని అన్ని అనగా ఆక్సిజన్, ఫైర్, ఏసీ, విద్యుత్తు, నీరు సరఫరాకు సంబంధించిన అనుసంధాన పనులు జరుగుతున్నాయి. అయితే.. ఈ నెలాఖరులోగా ఆసుపత్రి నిర్మాణ పనులపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు నోడల్ అధికారి, ఎంజీఎం ఇంఛార్జి సూపరింటెండెంట్ డా. కిషోర్‌కుమార్ తెలిపారు. అయితే.. ఈ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని 59 ఎకరాల్లో 24 అంతస్తుల్లో నిర్మిస్తుండగా.. 12 అంతస్తుల్లో 34 వైద్యవిభాగాల ఓపీ, ఐపీ సేవల కోసం వినియోగించుకునేందుకు అనుగుణంగా నిర్మిస్తున్నారు. కాగా.. ఈ ఆస్పత్రిలో ఏకంగా.. 2208 పడకలు, 500 మంది డాక్టర్లు, 1000 మంది స్టాఫ్ నర్సులు, మరో 1000 మంది పారా మెడికల్ వైద్య సిబ్బంది సేవలందించేలా సదుపాయాలు కల్పిస్తున్నారు.ఇక.. మిగిలిన అంతస్తుల్లో డాక్టర్ల సమావేశ మందిరం, పీజీ విద్యార్థుల తరగతి గదులు, గ్రంథాలయం, ల్యాబ్‌లు, ఇలా అన్నిరకాల సదుపాయాలు కల్పించనున్నారు. ఈ మేరకు.. అన్ని పనులు శరవేగంగా సాగుతున్నాయి.

కాగా.. భవన నిర్మాణం, సర్వీసుల కోసం రూ.884 కోట్లు ఖర్చు చేస్తుండగా.. రూ.107 కోట్లతో వైద్యపరికరాలు కొనుగోలు చేస్తున్నారు. ఇక.. మిగతా పనులకు రూ.125 కోట్లు ఖర్చు పెట్టనున్నారు. మొత్తంగా.. రూ.1,116 కోట్లతో ఈ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మిస్తున్నారు. కాగా.. ఈ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అందుబాటులోకి వస్తే.. వరంగల్ జిల్లా ప్రజలకు వైద్యానికి ఎలాంటి లోటు లేకుండా ఉంటుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# రోడెక్కుతున్న పల్లీల రైతులు

మహబూబ్ నగర్, ఫిబ్రవరి 1, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా, వికారాబాద్ ఇలా తెలంగాణవ్యాప్తంగా వేరుశనగ రైతులు రోడ్డెక్కుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండిచిన పంటకు గిట్టుబాటుధర కల్పించాలంటూ ఆగ్రహంతో రగిలిపోతున్నారు. కేవలం రెండు రోజుల్లోనే క్వింటా ధర ఏకంగా మూడువేలు తగ్గిపోవడంతో నష్టాలు తప్పవంటూ ఆందోళన చెందుతున్నారు. తెలంగాణాలో వేరుశనగ పంటపై ఆధారపడ్డ రైతులు ఎక్కువగానే ఉన్నారు. అయితే ఇప్పుడు ఈ రైతులకు పెట్టిన పెట్టుబడి తిరిగి వెనక్కు రావడం అటుంచితే నిండా అప్పుల్లో మునిగిపోయే దుస్థితి ఏర్పడింది.తాజాగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో క్వింటా వేరుశనగ ధర ఏడువేల రూపాయల నుంచి ఏకంగా రెండు రోజుల్లో నాలుగువేలకు పడిపోయింది. ఇదేమని ప్రశ్నించేందుకు వెళ్లిన రైతులకు అధికారుల నుంచి బెదిరింపులు ఎదురవ్వడంతో రెచ్చిపోయారు. మార్కెట్ కమిటీ చైర్మెన్ ను చొక్కా చిరిగేలా కొట్టారు. వికారాబాద్ జిల్లాలో సైతం వందలాదిగా రోడ్డెక్కిన పల్లీ రైతులు, గిట్టుబాటు ధర కల్పించాలంటూ ఆందోళనలు చేశారు. రైతులు ఇంతలా రోడ్డెక్కడానికి ప్రధాన కారణం లాభాలు పక్కన పెట్టి కనీసం గిట్టుబాటు ధరకూడా రాకపోవడమే.గతంలో 500 రూపాయలు ఉండే ఎరువుల బస్తా ఇప్పుడు 1800 రూపాయలు పలుకుతోంది. విత్తానాల ఖర్చు పెరిగిపోయింది. పురుగు మందుల ధరలు సరేసరి. కూలీల ఖర్చులు సైతం భారంగా మారాయి. ఇలా పెరిగిన ధరలను భరించి, ఆరుగాలం శ్రమించి, వేరుశనగ సాగు చేస్తే ఏకంగా రెండు రోజుల్లో క్వింటాకు మూడువేల రూపాయలు అమాంతం పతనమవ్వడంతో రైతులు తట్టుకోలేకపోతున్నారు. తెల్లవారుజామున మూడు గంటలకు జోరున మంచుకురుస్తున్నా పల్లీలు కోసేందుకు వెళ్లి, రోజంతా పొలంలో శ్రమించి, మార్కెట్‌కు తీసుకొస్తున్నామనారు. ఇక్కడకు వచ్చిన తర్వాత మార్కెట్ కమిటీ, మిల్లర్లు కుమ్మకై ధరలు తగ్గిస్తున్నారని తెలంగాణలో వేరుశనగ రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే అధిక వడ్డీలతో బయట అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టాం, ఇప్పుడు కనీసం పెట్టిన పెట్టుబడి కూడా వెనక్కు రాకపోతే ఎలా బతకాలంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తెలంగాణా వేరుశనగ రైతన్న.అయితే దీనిపై మార్కెట్ కమిటీ మరోలా స్పందిస్తోంది. వాతావరణ పరిస్థితులు కారణంగా ఈ ఏడాది వేరుశనగ పంటలో ఆశించిన స్థాయిలో నాణ్యత లేదు. పంట నాణ్యత లేకపోవడం వల్లనే ధరలు అమాంతం పడిపోయాయి. ఇదే విషయం రైతులకు వివరించే ప్రయత్నం చేస్తున్నామంటున్నారు. మా పంటకు నాణ్యత లేకపోతే రెండు రోజుల క్రితం క్వింటా ఏడువేల రూపాయలకుపైగా ఎందుకు ధర పలికింది. ఇప్పుడు కేవలం రెండు రోజుల్లోనే ఎందుకు ఇంతలా పతనమైంది. ఇదంతా మార్కెట్ కమిటీ అధికారులు చేస్తున్న కుట్ర, కావాలనే రైతులను ముంచుతున్నారంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా తెలంగాణ వ్యాప్తంగా వేరుశనగ రైతల పరిస్థితి దయనీయంగా మారింది. పంటలకు కనీసం గిట్టుబాటుధర కల్పిస్తామంటూ ప్రకటనలు చేసే ప్రభుత్వాలు, పల్లీ రైతలను ఆదుకోవాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. ఇలాగే వదిలిస్తే గతంలో పత్తి రైతుల ఆత్మహత్యల తరహాలో పల్లీ రైతుల ఆత్మహత్యలు తప్పవంటూ హెచ్చరిస్తున్నారు రైతులు. తెలంగాణ ప్రభుత్వం జోక్యం చేసుకుని వెంటనే రైతులకు న్యాయం చేయాలనే డి?మాండ్ చేస్తున్నారు.

# పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సుప్రీం వార్నింగ్

హైదరాబాద్, ఫిబ్రవరి 1, పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ వేసిన అనర్హతా పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీ తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీపై సుప్రీంకోర్టు ప్రశ్నల వర్షం కురిపించింది. ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత అని ప్రశ్నించింది. రీజనబుల్ టైమ్ అంటే మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేవరకా అంటూ అసహనం ప్రదర్శించింది. అయితే ఎంత కాలం పడుతుందా అన్నదానిపై తాను స్పీకర్ ను అడిగి నిర్ణయం చెప్తానని ముకుల్ రోహిత్గి సుప్రీంకోర్టుకు తెలిపారు. తదుపరి విచారణ వచ్చేవారానికి వాయిదా వేస్తూ ధర్మాసనం నిర్ణయం తీసుకుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై ఎన్నికల్లో గెలిచి, తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరిన పది మందిపై అనర్హతా వేటు వేయాలని రెండు వేర్వేరు పిటిషన్లను బీఆర్ఎస్ నేతలు దాఖలు చేసారు. పోచారం, కాలే యాదయ్య, సంజయ్ కుమార్, కృష్ణమోహన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, అరికెపూడి గాంధీలపై రిట్ పిటిషన్ దాఖలు చేసింది. వారిని అనర్హులుగా ప్రకటించాలని ఆ మేరకు తెలంగాణ స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేయాలని బీఆర్ఎస్ పార్టీ పిటిషన్ ద్వారా సుప్రీంకోర్టును అభ్యర్థించింది. ఈ అంశంపై తెలంగాణ హైకోర్టు ఇప్పటికే తీర్పు ఇచ్చింది. స్పీకర్ నిర్ణయాన్ని ప్రశ్నించలేమని, ఎటువంటి గడువు విధించలేమని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ తీర్పును సవాలు చేస్తూ బీఆర్ఎస్ పార్టీ తరపున ఈ పిటిషన్లు దాఖలు చేశారు. బీఆర్ఎస్ తరపున గెలిచిన ఎమ్మెల్యేలలో 10 మంది కాంగ్రెస్‌లో చేరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద వారిని అనర్హులుగా ప్రకటించాలని హైకోర్టును ఆశ్రయించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను వెంటనే అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్‌ను ఆదేశిస్తూ హైకోర్టు సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చారు. సింగిల్ జడ్జి తీర్పుపై శాసనసభ కార్యదర్శి హైకోర్టు ప్రత్యేక బెంచ్‌ను ఆశ్రయించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై ఎప్పుడైనా చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు ఉందని, దీనికి కాలపరిమితి లేదని ప్రత్యేక బెంచ్ తీర్పు ఇచ్చింది. అయితే, స్పీకర్ ఇప్పటివరకు ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ హైకమాండ్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఇలాంటి పిటిషన్లపై నిర్ణయం తీసుకునే హక్కు స్పీకర్ కు మాత్రమే ఉందని.. కోర్టులు ఆదేశించలేవని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నారు. తదుపరి విచారణలో స్పీకర్ ఏం చెబుతున్నారన్నది ఆసక్తికరంగా మారింది.

## తగ్గనున్న ఎలక్ట్రిక్ వాహనాల ధరలు

న్యూఢిల్లీ ఎలక్ట్రిక్ వాహనాల ధరలు తగ్గనున్నటు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. శనివారం పార్లమెంట్ లో ఆమె వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టారు. నిర్మాలా సీతారామన్ మాట్లాడుతూ లిథియం బ్యాటరీలపై ట్యాక్స్ తగ్గిస్తున్నట్లు బడ్జెట్లో ప్రకటించారు. దీంతో ఈవీ ధరలు తగ్గనున్నాయి. విద్యుత్ సంస్కరణలకు కీలకంగా రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం కావాలని తెలిపారు. వర్ధమాన ద్వితీయ శ్రేణి నగరాల్లో జీసీసీల ఏర్పాటుకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తామని మంత్రి వెల్లడించారు.

# పంచాయితీ ఎన్నికలపై కమలం ఫోకస్

హైదరాబాద్,ఫిబ్రవరి 1 తెలంగాణలో త్వరలోనే గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న వేళ.. కమలం పార్టీ కీలక చర్యలు తీసుకుంటుంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కొత్త అధ్యక్షులను ఎంపిక చేసే పనిలో పడింది. ఈ క్రమంలోనే ఇప్పటికే వార్డు, గ్రామ, మండల, డివిజన్ అధ్యక్షుల నియమాకాన్ని పూర్తి చేసింది. అనంతరం జిల్లా అధ్యక్షుల నియామకంపై దృష్టి పెట్టింది. ఈ నేపథ్యంలోనే సోమవారం కొత్త జిల్లా అధ్యక్షులను కమలం పార్టీ హైకమాండ్ ప్రకటించనుంది. ఈ మేరకు బీజేపీ తెలంగాణ ఇంఛార్జ్ సునీల్ బన్సల్, ఎన్నికల పరిశీలకులు అరవింద మీనన్, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డిలు కేంద్ర నాయకత్వంతో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు బీజేపీ హైకమాండ్ ఓకే చెప్పడంతో జిల్లా అధ్యక్షుల ఎంపికకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసింది.ఈ నేపథ్యంలోనే జిల్లా అధ్యక్షులుగా పోటీ పడేవారు.. చి నామినేషన్లు దాఖలు చేసేందుకు అవకాశం కల్పించింది. అయితే రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 11 జిల్లాల అధ్యక్షుల ప్రకటనను హైకమాండ్ పెండింగ్‌లో పెట్టినట్లు తెలుస్తుంది. మిగిలిన 22 జిల్లాలకు ఆశావాహుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఆ తర్వాత నామినేషన్లను పరిశీలించి.. కొత్త జిల్లా అధ్యక్షులను సోమవారం బీజేపీ హై కమాండ్ ప్రకటించనుంది.మరోవైపు.. 2 నెలల క్రితం నుంచే రాష్ట్రంలో పార్టీలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బీజేపీ జోరుగా నిర్వహించింది. ఆ తర్వాత కొన్నిరోజులకు బీజేపీ యాక్టివ్ మెంబర్ షిప్ డ్రైవ్‌ను కూడా చేపట్టింది. ఆ తర్వాత సంక్రాంతి పండగ వరకు గ్రామంలో వార్డు స్థాయి నుంచి మొదలుకొని దేశంలోనే జాతీయ అధ్యక్షుడి వరకు అన్ని ఎన్నికలు పూర్తి చేయాలని కమలం పార్టీ భావించినప్పటికీ కొన్ని కారణాల వల్ల ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తి కాలేదు. అయితే.. ఒక్కో రాష్ట్రంలో స్థానిక పరిస్థితులకు తగ్గట్టు.. యువత, మహిళలకు పెద్దపీట వేస్తున్న కమలం పార్టీ.. యాక్టివ్‌గా ఉన్న కార్యకర్తలను వార్డు స్థాయి నుంచి మొదలుకుని.. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు అప్పగించేందుకు రంగం సిద్ధం చేస్తోంది.మరోవైపు.. బీజేపీలో మొదటి నుంచి అధ్యక్షుడి ఎన్నికల ప్రక్రియ ఒక పద్ధతి ప్రకారం జరుగుతుంది. ఈ క్రమంలోనే మొదట బూత్ అధ్యక్షుడి నుంచి మొదలుకొని వార్డు, గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అధ్యక్షుల నియామకం ఉంటుంది. ప్రస్తుతం దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఈ రాష్ట్ర స్థాయి ఎన్నికలు కొనసాగుతున్నాయి. ఇక త్వరలోనే రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక కూడా ఉంటుందని పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. ప్రస్తుతం తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కొనసాగుతున్నారు. కిషన్ రెడ్డి తర్వాత రాష్ట్ర బీజేపీ పగ్గాలు ఎవరికి అప్పగించాలి అనేది హైకమాండ్ తర్జన భర్జన పడుతోంది. మరోవైపు.. ప్రస్తుతం అధ్యక్ష రేసులో కీలక నేతలు ఆశతో ఉన్నారు.అయితే బీజేపీ హైకమాండ్.. బీసీ నేతలకు అధ్యక్ష పదవి ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు మరోసారి బండి సంజయ్‌కే పార్టీ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని పార్టీ కార్యకర్తలు, నేతల్లో జోరుగా చర్చ జరుగుతోంది. అయితే పార్టీ అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తారో.. దాని ప్రభావం రాష్ట్రంలో పార్టీపై పడనున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే హైకమాండ్ ఆచితూచి వ్యవహరిస్తోంది. అయితే అన్ని రాష్ట్రాల అధ్యక్షుల ఎన్నిక పూర్తి అయిన తర్వాతే జాతీయ అధ్యక్షుడి నియామకం జరగనుంది. ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డా.. ఇప్పుడు కేంద్రమంత్రిగా ఉన్నారు. ఆయన పదవీ కాలం ఇప్పటికే ఎప్పుడో పూర్తి అయినా.. పలు కారణాల వల్ల పొడిగిస్తూ వస్తున్నారు

# యూపీలో భారీ పేలుడు

లక్నో ఉత్తర్ ప్రదేశ్ లో భారీ పేలుడు సంభవించింది. శనివారం వేకువజామున టీలా మోడ్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని భోపురా చౌక్ వద్ద గ్యాస్ సిలిండర్లతో వెళుతున్న ట్రక్కులో అగ్ని ప్రమాదం సంభవించింది. గ్యాస్ సిలిండర్లు వరుసగా పేలడంతో అగ్నిమాపక శాఖ అధికారులు ఘటనా స్థలంలోకి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. పేలుడు ధాటికి పలు ఇళ్లు ధ్వంసం కాగా, వాహనాలు దగ్ధమయ్యాయి

## పంటపొలాలపై ఏనుగుల స్వైర విహారం

తిరుపతి చంద్రగిరి నియోజకవర్గం, యర్రావారిపాలెం మండలం కోటకాడపల్లి పంచాయతీ అయ్యగారిపల్లె కు చెందిన ఉప్పు జయనరసింహులు మరియు కొంతమంది రైతుల కు చెందిన 4 ఎకరాలు వరిపొలం ను తొక్కి నాశనం చేసాయి. రైతుపొలం పంటపెట్టాలంటే మొత్తం భారీగా పెట్టుబడితో కూడుకున్నవిషయం. అలాంటిది ఏనుగులు పంటనాశనం చేయడం తో రైతుల ఆవేదన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఆడుకోవాలని రైతులు కోరుకుంటున్నారు.ఏనుగుల సంచారం ఉండటం తో సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని అధికారులు సూచించారు. ఏనుగు లు వున్నచోటుకి ఎట్టిపరిస్థితి లో వెళ్ళకూడదని తెలిపారు. ఏనుగు ల దగ్గర కు వెళ్లి తరిమె ప్రయత్నం చేస్తే ప్రతిఘటించి ప్రాణనష్టం కలిగించే అవకాశం ఉంది జాగ్రత్త గా ఉండాలని ల విజ్ఞప్తి చేసారు.

## కారు బీభత్సంబాలుడు మృతి

మేడ్చల్ జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి కారు బీభత్సం సృష్టించింది. రోడ్డు పక్కన ఉన్న గుడిసెలోకి కారు దూసుకెళ్లింది. ఘటనలో కారు నాలుగు సంవత్సరాల బాలుడు మృతి చెందాడు. మద్యం మత్తులో ఒక మైనర్ కారు నడిపినట్లు సమాచారం. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది...

# 90 గజాల స్థలం రూ.35 వేలు కొత్త రకం మోసానికి దారులు

హైదరాబాద్,ఫిబ్రవరి 1 హైదరాబాద్‌లో భూముల ధరలు ఏ స్థాయిలో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. చదరపు గజం లక్షపైనే ఉంటుంది. మెయిన్ సిటీలో అయితే గజం 3-4 లక్షలకు పైగా ఉంటే.. నగర శివారు ప్రాంతాల్లోనూ గజం 50 వరకు ఉంటుంది. అలాంటింది హైదరాబాద్ నగరంలో తక్కువ ధరకే ప్లాట్లు. అది కూడా 90 గజాల స్థలం రూ.35 వేలు మాత్రమే. ఈ మాటలకు ఆకర్షితులైన చాలా వేల మంది ప్లాట్లు కొనుగోలు చేశారు. తక్కువ ధరకే ప్లాట్లు వస్తుండటంతో ఎగబడి కొన్నారు. తీరా అసలు విషయం తెలిసి ఖంగుతున్నారు.హైదరాబాద్- విజయవాడ హైవే మార్గంలోని ఆటోనగర్ హయత్ నగర్ మధ్య హరిణ వనస్థలి పార్కు ఉంది. కొన్ని వందల ఎకరాల్లో ఆ పార్కు విస్తరించి ఉంది. సమీప ప్రాంతంలో గజం రూ. 50 వేల నుంచి లక్ష వరకు పలుకుతోంది. ఆ పార్కుపై కన్నేసిన కొందరు కేటుగాళ్లు కబ్జా చేశారు. దాదాపు 582 ఎకరాల పార్కు స్థలాన్ని అక్రమంగా కబ్జా చేసి అమాయకులకు విక్రయించారు. హరిణ వనస్థలి పార్కున్న భూమి మె?త్తం ప్రైవేటు పట్టాభూమి అంటూ తప్పుడు పత్రాలు సృష్టించారు. 1336 ఫసలీ రికార్డుల ప్రకారం హైదరాబాద్ నగరానికి చెందిన హనీఫాబీ అనే మహిళను ఆ భూములకు కస్టోడియన్‌గా నమ్మించారు. ఈ భూముల్లో కొన్నింటిని ఫారెస్ట్ డిపార్ట్‌మెంటుకు లీజుకు ఇచ్చినట్లు చెప్పారు. అయితే ఫారెస్ట్ అధికారులు ఆ భూములు వెనక్కి ఇవ్వకుండా వారే కబ్జా చేశారంటూ నమ్మించారు. ఈపత్రాలను చాలా మంది అమాయకులకు చూపించి విక్రయించారు.హరిణ వనస్థలి పార్కులోనూ, పార్కు వెలుపల స్థలమంతా తమదేనంటూ మోసాలకు పాల్పడుతున్నారు. 90 గజాల స్థలం రూ.35 వేలకు విక్రయిస్తుండటంతో.. తక్కువ ధరకే ఖరీదైన ప్రాంతంలో స్థలం వస్తుందంటూ వేలమంది ప్లాట్లు కొనుగోలు చేశారు. ఈ రెండు, మూడేళ్ల కాలంలోనే సుమారు 50 వేల ప్లాట్లు విక్రయించినట్లు తెలిసింది. ఈ మేరకు రంగంలోకి దిగిన అధికారులు నిందితులపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అడ్వొకేట్ జిలానీ, యూసఫ్‌ఖాన్ అనే వ్యక్తులను అరెస్టు చేశారు. కాగా, ప్లా?ట్లు కొనుగోలు చేసిన ప్రజలు లబోదిబోమంటున్నారు. తక్కువ ధరకే వస్తున్నాయని కదా అని రెండు, మూడు ప్లా?ట్లు కొన్నామని.. ఇప్పుడు తమ పరిస్థితి ఏంటని వాపోతున్నారు. అయితే మరీ ఇంత అమాయకత్వం, అత్యాశ పనికిరాదని.. లక్షలు విలువ చేసే స్థలాన్ని రూ.35 వేలకు విక్రయిస్తే ఎలా కొనుగోలు చేశారని ప్రశ్నిస్తున్నారు.

# మందు ముట్టుకుంటే షాక్

నిజామాబాద్, ఫిబ్రవరి 1, మద్యం ప్రియులకు కిక్కు దించే సమాచారం వస్తోంది. మద్యం ధరల పెంపునకు తెలంగాణ ఎక్సైజ్ శాఖ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ధరల పెంపుపై ఎక్సైజ్ శాఖకు త్రిసభ్య కమిటీ ఇప్పటికే నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. ఈ కమిటీ ఇచ్చిన రిపోర్టుపై ఎక్సైజ్ శాఖ అధ్యయనం చేసి.. ధరలను పెంచాలనే నిర్ణయానికొచ్చినట్టు తెలుస్తోంది. మద్యం ప్రియులకు కిక్కు దించే సమాచారం వస్తోంది. మద్యం ధరల పెంపునకు తెలంగాణ ఎక్సైజ్ శాఖ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ధరల పెంపుపై ఎక్సైజ్ శాఖకు త్రిసభ్య కమిటీ ఇప్పటికే నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. ఈ కమిటీ ఇచ్చిన రిపోర్టుపై ఎక్సైజ్ శాఖ అధ్యయనం చేసి.. ధరలను పెంచాలనే నిర్ణయానికొచ్చినట్టు తెలుస్తోంతెలంగాణ సచివాలయంలో ఇటీవల ఎక్సైజ్ అధికారులు సమావేశమై ధరల పెంపు అంశంపై చర్చించారు. దీంతో ఫిబ్రవరి 1 నుంచి మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది.తెలంగాణ సచివాలయంలో ఇటీవల ఎక్సైజ్ అధికారులు సమావేశమై ధరల పెంపు అంశంపై చర్చించారు. దీంతో ఫిబ్రవరి 1 నుంచి మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది. ప్రీమియం బ్రాండ్స్, బీర్లపై 15 శాతం వరకు మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది. నిరుపేదలు ఎక్కువగా కొనుగోలు చేసే చీప్ లిక్కర్ రేట్లను తక్కువ శాతం పెంచాలని ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్ణయించినట్టు తెలుస్తోంది. ప్రీమియం బ్రాండ్స్, బీర్లపై 15 శాతం వరకు మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది. నిరుపేదలు ఎక్కువగా కొనుగోలు చేసే చీప్ లిక్కర్ రేట్లను తక్కువ శాతం పెంచాలని ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్ణయించినట్టు తెలుస్తోంది.పంచాయతీ ఎన్నికల కంటే ముందే మద్యం ధరలను ప్రభుత్వం పెంచే అవకాశం ఉంది. నాలుగేళ్లుగా రాష్ట్రంలో మద్యం ధరలు పెంచకుండా పాత రేట్లతోనే వ్యాపారాలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో మద్యం తయారీ, సరఫరా చేస్తున్న కంపెనీలు.. లిక్కర్ రేట్లపై చాలా అసంతృప్తిగా ఉన్నట్టు చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో బీర్ల రేట్లు పెంచాలని కంపెనీలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నాయి. ఇటీవల ఓ కంపెనీ బీర్ల సరఫరా ఆపేస్తున్నామని లేఖ రాసింది. దీంతో మద్యం ధరల పెంపు అంశంపై కదలిక వచ్చింది కంపెనీలు లేఖలు రాయడంపై రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. దీంతో అవి దిగిరాక తప్పలేదు. ఇటు మద్యం ధరల పెంపు అంశంపై త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశామని.. ఆ కమిటీ సూచనల మేరకు ధరల పెంపుపై ఓ నిర్ణయం తీసుకుంటామని సీఎం ప్రకటించారు.

# కుటుంబ సర్వే, ఎస్సీ వర్గీకరణపై లిస్ట్ రెడీ


హైదరాబాద్, ఫిబ్రవరి 1,సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేతో పాటు ఎస్సీ వర్గీకరణ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఈ అంశాలకు సంబంధించిన నివేదికలు రాబోతున్నాయని చెప్పారు. ఈ రెండు అంశాలపై శాసనసభలో చర్చిస్తామని ప్రకటన చేశారు.రాష్ట్రంలో విజయవంతంగా పూర్తి చేసిన కుల గణన (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 2024) తో పాటు ఎస్సీ వర్గీకరణ అంశంపై శాసనసభలో చర్చకు పెట్టనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండలం మొగిలిగిద్ద ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఈ రెండు అంశాలపై కీలక ప్రకటన చేశారు.ఫిబ్రవరి 2 వ తేదీన కుల గణన నివేదిక రాబోతోందని రేవంత్ రెడ్డి చెప్పారు. అలాగే ఎస్సీ వర్గీకరణపై నియమించిన ఏకసభ్య జ్యుడీషియల్ కమిషన్ కూడా నివేదిక ఇవ్వబోతోందని పేర్కొన్నారు. ఈ రెండు అంశాలపై శాసనసభలో చర్చిస్తామని స్పష్టం చేశారు.బ్రిటిషర్ల కాలంలో జరిగిన కులగణన ఆ తర్వాత జరగలేదని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఎంత మంది ప్రధానమంత్రులు, ముఖ్యమంత్రులు మారినా వెనుకబడిన తరగతుల వారి లెక్కలు తేల్చలేదని చెప్పుకొచ్చారు. ఈ విషయంలో తమ ప్రభుత్వం ఇంటింటికి వెళ్లి బీసీల లెక్కలు తేల్చిందని పేర్కొన్నారు.తెలంగాణ వ్యాప్తంగా గతేడాది నవంబర్ లో సమగ్ర కుటుంబ సర్వేను చేపట్టిన సంగతి తెలిసిందే. నవంబర్ 8వ తేదీ వరకు కుటుంబాలను గుర్తించి గృహాలకు స్టిక్కర్లు అంటించారు. అనంతరం ఇంటింటి సర్వే చేపట్టారు. ఓ వైపు సర్వే కొనసాగుతుండగానే మరో వైపు సేకరించిన సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో డేటాను ఎంట్రీ పూర్తి చేస్తూ వచ్చారు.ఇక డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు దొర్లకుండా తగ్గిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేస్తూ వచ్చింది. ఎలాంటి తప్పులకు అవకాశం ఇవ్వొద్దని సూచించింది. క్షేత్రస్థాయిలో ఎంపీడీవోలు, తహసీల్దార్లతో పాటు ఇతర అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేశారు. సర్వే వివరాలు బయటకు వెళ్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టింది.జిల్లాల నుంచి వచ్చిన వివరాలను క్రోడీకరించి? ముసాయిదాను సిద్ధం చేసే పనిలో ప్రభుత్వం ఉంది. ఇది కూడా పూర్తి కావొచ్చినట్లు అధికారులు తాజాగా తెలిపారు. ఫిబ్రవరి 2వ తేదీలోగా కేబినెట్ సబ్ కమిటీ కి ఈ ముసాయిదా అందనుంది. ఆ తర్వాత ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా తాజాగా ప్రకటన చేశారు.మరోవైపు ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. హైదరాబాద్ వేదికగా భారీ కార్యక్రమాన్ని చేపట్టేందుకు కూడా తేదీని ఖరారు చేశారు. అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నిర్ణయాన్ని వెంటనే అమలు చేయాలని కోరుతున్నారు

## జిల్లాలో ఆపరేషన్ స్మైల్ -చీఎవ విడుతలో 40 మనీది బాలకార్మికులకు విముక్తి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




భద్రాద్రిబాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్ -చీఎ విడుతలో జిల్లా వ్యాప్తంగా 40 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ శనివారం ఒక ప్రకటనను విడుదల చేశారు.ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం జిల్లాలో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ఇందులో భాగంగా జనవరి 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ స్మైల్ -చీఎ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది.ఇందులో 40 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు.ఇందులో 33 మంది మగ పిల్లలు,ఏడుగురు బాలికలు ఉన్నారని తెలిపారు.ఈ 40 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 27 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు.ఆపరేషన్ స్మైల్ -చీఎ లో భాగంగా బాల కార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్బంగా ఎస్పీ అభినందించారు.

# జనవరి 2025 ఉత్పత్తిని ప్రకటించిన. ఆర్ఎఫ్ సిఎల్ సీజీమ్ ఉదయ్ రాజహంస.



గోదావరిఖని రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారంలో జనవరి - 2025 ఉత్పత్తులను యాజమాన్యం ప్రకటించింది. దేశంలో ఎరువుల కొరతను తీర్చేందుకు కేంద్ర ,రాష్ట్ర భాగస్వామ్యంతో రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారాన్ని ప్రారంభించారు.. 2021 మార్చ్ 22న కర్మాగారంలో పూర్తిస్థాయిలో ఉత్పత్తులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం ప్లాంట్లో ఉత్పత్తి అయిన నీమ్ కోటెడ్ యూరియా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర,తమిళనాడు, ఛత్తీస్‌గఢ్,మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నాము.

జనవరి 2025 లో కర్మాగారం 110604.33 మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేసాము. ఇందులో తెలంగాణకు 54555.30 మెట్రిక్ టన్నులు, ఆంధ్ర ప్రదేశ్ కు 30377.25 మెట్రిక్ టన్నులు, కర్ణాటక కు 8734.68 మెట్రిక్ టన్నులు, మహారాష్ట్ర కు 2623.59 మెట్రిక్ టన్నులు, ఛత్తీస్‌గఢ్ కు 5643.72 మెట్రిక్ టన్నులు, తమిళనాడు కు 8669.79 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసాము.

ఈ సందర్భంగా, సంస్థ పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యాన్ని మరియు 110604.33 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించటంలో కీలకపాత్ర పోషించిన కార్మికులు, ఉద్యోగులు, అధికారులకు ఆర్ ఎఫ్ సి ఎల్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి అభినందనలు తెలిపారు. అలాగే సంస్థకు మద్దతుగా ఉన్న రాష్ట్ర, జిల్లా యంత్రాంగానికి, కేంద్ర ఎరువులు, రసాయానాలు మంత్రిత్వ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రేవేట్ డిగ్రీ , పీజీ కాలేజీల మేనేజ్మెంట్ అసోసియేషన్ అందోళన

ఇందిరాపార్క్ ధర్నాచౌక్ ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఇందిరా పార్కు ధర్నా చౌక్ దగ్గర తెలంగాణ ప్రేవేట్ డిగ్రీ , పీజీ కాలేజీల మేనేజ్మెంట్ అసోసియేషన్ అందోళనకు దిగింది. మూడేళ్ళుగా బకాయిలు రాకపోవడంతో స్టాఫ్ కు జీతాలు , కాలేజీ బిల్డింగ్ లకు రెంట్ చెల్లించలేకపోతున్నామని నిరసనకారులు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ విషయంపై పలుమార్లు ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని , డిసెంబర్ 20 లోగా పూర్తి బకాయిలు చెల్లిస్తామని హామీని ఇచ్చారు. కానీ ఇప్పటివరకు బకాయిలు చెల్లించకపోవడంతో , పలువురు యజమానులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని , తమ బకాయిలను విడుదల చేసి తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు. తరువాత రం ధర్నా చౌక్ నుండి సెక్రటేరియట్ వరకు తలపెట్టిన మహర్యాలీ కు అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు.

## విద్యతోనే సమాజ వికాసంమంత్రి సీతక్క

హైదరాబాద్మలబార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్షిప్ల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క హజరయ్యారు. విద్యార్థులకు స్కాలర్షిప్ చెక్కులను అందజేసారు. అన్ని ఆటంకాలను అధిగమించి మధ్యలో రాణించాలని విద్యార్థులకు హితబోధ చేసారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ అన్ని కష్టాలను తట్టుకొని ముందడుగు వేస్తేనే విజయం. ఆర్థిక ఇబ్బందులతో ఎవరి చదువు ఆగకూడదు. అందుకే మలబార్ ట్రస్ట్ పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం అందజేస్తుంది. మలబార్ ఫౌండేషన్కు అభినందనలు. చదువుతోపాటు విద్యార్థులకు సంస్కారం గౌరవ మర్యాదలు అవసరం. ఉన్నత స్థానాలకు చేరుకున్న తోటి వారిని గౌరవించడం మర్చిపోవద్దు . నేను ఎన్నో కష్టనష్టాలు ఓర్చుకొని ఈ స్టేజికి చేరుకున్నా. చిన్నతనంలోని బడికి దూరమైనా.. ఇప్పుడు చదువుకు దూరంగా లేను. మంత్రిగా ఉండి కూడా ఎల్ఎల్ఎం పూర్తి చేశాను. ఆకలి లేని సమాజం కోసం నా వంతు కృషి చేస్తున్నాను. కరోనా సమయంలో ప్రజల ఆకలి తీర్చేందుకు గో హంగర్ గో అనే కార్యక్రమాన్ని నిర్వహించాను. సమాజాన్ని మార్చడంలో చదువు ఓ పదునైన ఆయుధం. విద్యతోనే సమాజం వికసిస్తుందని అన్నారు.

# బ్యాంక్ రుణాల్లో వర్గీకరణ అవసరం

గుంటూరు బ్యాంక్ రుణాల్లో వర్గీకరణ అవసరమని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ చెప్పారు. గుంటూరులో మాట్లాడుతూ ... ఉద్యోగాల కోసం ఎస్సి వర్గీకరణ కాకుండా దళితులు, బిసిలు, ఆదివాసీలు వ్యాపారాల్లో రాణించేందుకు బ్యాంకులు సహకరించ డం లేదన్నారు. అగ్ర కులాలకు చెందిన వారికి రుణాలు ఇస్తున్నా రని, చెల్లించక పోయినా మాఫీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. సుప్రీం కోర్టు జడ్జీల పోస్టుల్లో వర్గీకరణ కావాలన్నారు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో వర్గీకరణ, సామాజిక న్యాయం జరగాలని కోరారు. 33 మంది సుప్రీం కోర్టు జడ్జీలుంటే, ఒకే సామాజిక తరగతి వారు 20 మంది సుప్రీంకోర్టు జడ్జీలుగా ఉన్నారన్నారు. అమరావతి కోర్టులో ఎంత మంది ఎస్సి, ఎస్టి, ఒబిసి జడ్జీలున్నారని ప్రశ్నించారు. సిఆర్డిఎ కాంట్రాక్ట్ పనుల్లో ఎంతమందికి ఎస్సి, ఎస్టి, ఒబిసిలకు ఇచ్చారు? ఇక్కడ వర్గీకరణ కావాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజనకు దళిత విభజనే కారణం అన్నారు. దళిత విభజన జోలికిపోతే చంద్రబాబు నష్టపోతారని, లోకేష్ కంటున్న కలలు కలలుగానే మిగులుతాయని పేర్కొన్నారు.

# కేసీఆర్ జన్మదిన వేడుకలు ఓయూలో క్రికెట్ టోర్నమెంట్

హైదరాబాద్ ఓయూలో తెలంగాణా రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్బంగా నాగారం ప్రశాంత్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్ మాజీ ఎమ్మెల్యే గాధరి కిషోర్ ప్రారంభించారు. అబద్దపు హామీలు గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇవాలా తప్పించుకొని తిరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదిస్తూ ప్రతి ఒక్కరూ ప్రశ్నించే దిశగా ముందుకు సాగాలన్నారు గాధరి కిషోర్. ఓయూ వేదికగా మాట్లాడాల్సిన మేధావులంతా మూగబోయారన్నారు. ఓయూ అధికారుల వయోపరిమితి 60 నుండి 65 కి పెంచి రాష్ట్ర ప్రభుత్వం నిరోద్యోగుల నోట్లో మట్టికొట్టిందన్నారు. కనీసం విషయ పరిజ్ఞానం లేని వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం ప్రజల పాలిట శాపమైందని తెలిపారు గాధరి కిషోర్. ఈ కార్యక్రమంలో గెల్లు శ్రీనివాస్ యాదవ్ తో సహా పలువురు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## ఏడు నెల్లలో రెండు లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయి

విశాఖపట్నం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఏడు నెలలో 2 లక్షల కోట్లు పెట్టుబడులు కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందని రాష్ట్ర కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్,విశాఖ జిల్లా తెలు గుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు.గత ఐదు ఏళ్లలో వైసీపీ ఎం సాధించిందని ప్రశ్నించారు.ప్రజ లు ఇచ్చిన అవకాశాన్ని వైసీపీ దోచు కువడానికి ఉపయోగించిందని, జగ న్ పాలన నచ్చక 2024 ఎన్నికల్లో ప్రజలు వైసీపీని పాతాళానికి తొక్కే సారని, వైసీపీ పాలన వలన ఏపీ అభివృద్ధి 15 సంవత్సరాలు వెనక్కి వెళ్ళి పోయిందని,గత వైసీపీ పెట్టిన 22 వేలు కోట్లు బకాయిలను కూట మి ప్రభుత్వం చెల్లించిందని అన్నా రు. వైసీపీ రాష్ట్రాన్ని అప్పుల ఊబి లోకి నెట్టేసిందని,లిక్కర్ , ఇసుక లో జగన్ అండ్ కో పెద్ద మొత్తంలో దోచుకున్నారని, జగన్మోహన్ రెడ్డి ఇంట్లో పబ్జి అడుకొని రాష్ట్రాన్ని పరిపాలించారని ఎద్దేవా చేశారు.

# నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు.

జయశంకర్ భూపాలపల్లి,నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా వేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో నేషనల్ డి వార్మింగ్ డే జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటి సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఫిబ్రవరి 10న తీసుకొని వారికి తిరిగి 17 వ తేదీన అల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 69,652 మంది పిల్లలు గుర్తించడం జరిగిందని జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వైద్యాధికారి నుండి మొదలు కొని ఆశా సిబ్బంది వరకు డి వార్మింగ్ డే లో భాగస్వాములు కావాలని ఆదేశించారు. చిన్నారులకు వైద్య సిబ్బంది పర్యవేక్షణ లో మాత్రమే మాత్రలు ఇవ్వాలని పేర్కొన్నారు.పంచాయతీ అధికారులు గ్రామాలలో టామ్ టామ్ వేయించి అల్బెండజోల్ మాత్రల వాడకం గురించి విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందించాలని సూచించారు. గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు, ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన పిల్లలకు, వివిధ కారణాల వల్ల ఇంటి వద్ద ఉన్న పిల్లలను గుర్తించి మాత్రలు అందించాలని తెలిపారు. 1 నుండి 3 సంవత్సరాలలోపు పిల్లలకు ట్యాబ్లెట్లును పిండి చేసి అందించాలని, 3 నుండి 19 సంవత్సరాల పిల్లలకు నేరుగా ట్యాబ్లెట్లు అందించాలని తెలిపారు. కడుపులో నులిపురుగుల ఉండటం వల్ల తిన్న ఆహారం వంటబట్టక పిల్లలు రక్త హీనతను గురవుతారని మాత్రలు వేసుకోవడం వల్ల నులిపురుగుల చనిపోతాయని, ఆహారం మంచిగా జీర్ణం అయి పిల్లల ఎదుగుదల బావుంటుందని తెలిపారు. అనంతరం మాతా శిశు వైద్య ఆరోగ్య సేవలు, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలపై గర్భిణీలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి గర్భిణీ సగటున రోజుకు తీసుకోవేయాల్సిన ఆహార నియమాలు తెలుపాలని అన్నారు. పిండం వృద్ధికి తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు గర్భిణీలకు తెలియచేయాలని స్పష్టం చేశారు. ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్ల ద్వారా గర్భిణుల, శిశువుల ఆరోగ్యం అలాగే బాలింతలు ఆరోగ్యంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి ఆరోగ్యవంతమైన శిశు జననానికి అవగాహన కల్పించాలని సూచించారు. ఎప్పటి కపుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ మాతా, శిశు మరణాలు జరగకుండా చూడాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం అధికారి డా ప్రమోద్ వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ -చీఎ విజయవంతం. కమిషనరేట్ లో 88 మంది బాలలకు విముక్తి..




గోదావరిఖనిబాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, మరియు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన/ వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో, వివిధ కంపని లలో పనిచేస్తూ మరియు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించడం జరుగుతుంది. దానిలో భాగంగా కమిషనరేట్ వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్-చీఎ కార్యక్రమం పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ విజయవంతంగా ముగిసిందని రామగుండము పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజి) ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనరేట్ పరిధిలో ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్.ఐ మరియు నలుగురు సిబ్బందిని నియమించి టీం లు ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమాన్ని కమిషనరేట్ వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించడం జరిగిందనీ, దానిలో ×కమిషనరేట్ పరిదిలో 88 మంది బాల బాలికలను గుర్తించడమైనదని తెలిపారు. పెద్దపల్లి జిల్లా పరిదిలో బాలురు-11, బాలికలు - 03 మొత్తం మంది - 14, మరియు 02 కేసులు నమోదు చేసి 04 బాలకార్మికులని విముక్తి చేసి పాఠశాల లో చేర్పించడం జరిగినది. మంచిర్యాల జిల్లా పరిదిలో బాలురు-55, బాలికలు - 19 మొత్తం మంది-74 మంది మరియు 01 కేసు నమోదు చేసి 02 బాలకార్మికులని బాలకార్మికులని విముక్తి చేసి పాఠశాల లో చేర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, మరియు ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుందనీ, అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 (చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్) వారికి మరియు డైల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరనీ తెలిపారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని సీపీ అభినందించారు.

# సినిమా



## శంభాజీ మహారాజ్ జీవితం అధారంగా 'ఛావా'



విక్కీ కౌశల్, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ఛావా'. దినేష్ విజన్ నిర్మాతగా లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ ఈనెల 14న రిలీజ్ కాబోతోంది.ఛత్రపతి శివాజీ మహారాజ్ తనయుడు శంభాజీ మహారాజ్ జీవితం ఆధారంగా ఈ సినిమా రూపొందింది. ఈ చిత్రంలోని 'జానూ తూ..' అంటూ సాగే సాంగ్ లాంచ్ ఈవెంట్‌ను చిత్ర బృందం శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించింది. అయితే కాలికి గాయమై నొప్పితో ఉన్నప్పటికీ కథానాయిక రష్మిక మందన్న వీల్‌చైర్‌లో ఈ ఈవెంట్‌కి రావడం అందర్నీ సర్‌ప్రైజ్ చేసింది. ఈ సందర్భంగా హీరో విక్కీ కౌశల్ మాట్లాడుతూ, 'ఈ సినిమా కోసం శారీరకంగా, మానసికంగా ఎంతో ప్రిపేర్ అయ్యాను. యుద్ధాలు, గుర్రపు స్వారీల్లో శిక్షణ తీసుకున్నాను. అన్నింటికిమించి ఛత్రపతి శంభాజీ మహారాజ్ అనే పాత్రలోకి పరకాయ ప్రవేశం చేయడం, నా మనసుని ఆ పాత్ర కోసం సన్నద్ధం చేసుకోవడం సవాలుగా అనిపించింది. దర్శకుడు లక్ష్మణ్ మొదటి నుంచి కూడా నన్ను పాత్ర పేరుతోనే పిలుస్తుంటారు. నేను ఈ పాత్రను పోషించగలను అనే నమ్మకాన్ని అలా ఆయన నాలో ముందు నుంచీ కలిగిస్తూనే వచ్చారు. నిజమైన యోధుల కథను చెబుతున్నందుకు నాకెంతో గర్వంగా ఉంది. ఇంత గొప్ప చిత్రాన్ని నిర్మించిన దినేష్ విజన్‌కి, తెరకెక్కించిన లక్ష్మణ్‌కి ధన్యవాదాలు. రెహమాన్ సంగీతం సినిమా స్థాయిని పెంచేసింది. ఇలాంటి పాత్ర నాకు దొరకడం నా అదృష్టం. జీవితంలో ఒక్కసారే ఇలాంటి అవకాశం వస్తుంది. ఈ మూవీ చాలా గొప్పగా వచ్చింది. అందరికీ నచ్చుతుంది' అని అన్నారు. 'ఈ చిత్రంలో మాటలకు అందని భావం ఉంటుంది. అలాగే ఓ దైవత్వం ఉంటుంది, అంతులేని ప్రేమా ఉంటుంది. అందుకే ఈ చిత్రాన్ని చేయాలని ఫిక్స్ అయ్యా. ఫిక్షనల్ క్యారెక్టర్ల విషయంలో కొన్నింటిని మేనేజ్ చేయొచ్చు.

## ఎగిరే గువ్వలాగా..



ఎగిరే గువ్వలాగా..దర్శకుడు రామ్ గోపాల్ వర్మ నిర్మించిన నయా సినిమా 'శారీ' (టూ మచ్ లవ్ కెన్ బి స్కేరీ అనేది ట్యాగ్‌లైన్'.గిరి కృష్ణకమల్ దర్శకత్వంలో ఆర్జీవి-ఆర్వి ప్రొడక్షన్స్ ఎల్‌ఎల్‌పి బ్యానర్ వ్యాపారవేత్త రవి శంకర్ వర్మ తెరకెక్కిస్తున్నారు. పాన్ ఇండియా మూవీగా తెలుగు, హిందీ, తమిళ, మళయాళ భాషల్లోఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. సత్య దు, ఆరాధ్య దేవి హీరో, హీరోయిన్లుగా పలు నిజ జీవిత సంఘటనల ఆధారాలతో సైకలాజికల్ థ్రిల్లర్‌గా దీన్ని రూపొందించారు.తాజాగా శుక్రవారం ఆర్‌జీవీ మ్యూజిక్ డెన్ ద్వారా ఈ చిత్రంలోని సెకండ్ లిరికల్ వీడియో సాంగ్ 'ఎగిరే గువ్వలాగా..'ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆర్‌జీవీ మాట్లాడుతూ,'ఈ పాట రాకేష్ పనికెళ్ళ ట్యూన్ చేసి లిరిక్ కూడా తనే ఇచ్చాడు. పాటలో సాహిత్యం ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. సింగర్ సాయి చరణ్ ఈ పాటను అద్భుతంగా పాడారు' అని తెలిపారు. "మా చిత్రంలోని తొలి లిరికల్ సాంగ్ 'ఐ వాంట్ లవ్'కి విశేష స్పందన లభించింది. 'ఎగిరే గువ్వలాగా..' పాటను హిందీ, తమిళ, మళయాళ భాషల్లో కూడా రిలీజ్ చేశాం. ప్రస్తుతం సెన్సార్ జరుగుతోంది. త్వరలోనే విడుదల తేదీ ప్రకటిస్తాం' అని నిర్మాత రవి శంకర్ వర్మ చెప్పారు.

## చాలా అవకాశాలు వదులుకున్నా..



'నా దగ్గరికి చాలా రకాల స్క్రిప్టులు వచ్చేవి. అమ్మాయిలను కొట్టడం, ఐటెం సాంగ్స్ చేయటం, నడుము గిల్లడం, నేను చెప్పినట్లుగా అమ్మాయిలు నడుచుకోవటం, ఎక్కడికి వెళ్లాలి? ఏమి చేయాలన్నది నేనే ఆదేశాలివ్వటం%ౌ%.ఇలాంటి కంటెంటెంట్‌తో కొన్ని కథలు వచ్చాయి. వాటిని నేను రిజెక్ట్ చేశాను. బహుశా అవి ఒప్పుకుని ఉంటే ఈ రోజు నేను పెద్ద స్టార్ అయ్యిండే వాడినేమో!. కానీ నేను నా మనసుకు నచ్చినవే చేసుకుంటూ పోయా. చాలామంది నా దగ్గరకు వచ్చి మీరు ఆడవాళ్లకు చాలా గౌరవం ఇస్తారని చెప్తూ ఉంటారు. మహిళలకే కాదు, పేరెంట్స్, పిల్లలకు ఇలా అందరికీ గౌరవ ప్రాధాన్యతలిస్తారని అంటుంటారు. అంతేకాదు వారి పిల్లలు పదిహేనేళ్లుగా నా సినిమాలు చూస్తున్నారని చెబ్తుంటారు. ఇంతకంటే సంతోషకరమైంది ఏముంటుంది?. ఈ అభిమానానికి కోట్లల్లో కూడా వెలగట్టలేం. చాలామంది హీరోలు యాక్షన్‌కే ప్రాధాన్యత ఇస్తున్నారు. మగవాళ్లు బాధనను బయటకు చూపించకూడదన్నట్లుగా ఉంటున్నారు. కానీ నేను అలా కాదు. స్క్రీన్స్‌పై ఏడవటాన్ని కూడా సంతోషంగా చేస్తాను' అని కథానాయకుడు సిద్ధార్థ్ అన్నారు. తెలుగు, తమిళ భాషల సినిమాల్లో నటిస్తున్న కథానాయకుడు సిద్ధార్థ్. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఓ వేడుకకు హాజరైన ఆయన పై విధంగా మాట్లాడారు.

## మోనాలిసాకు లక్కీ ఆఫర్



మహా కుంభమేళాలో మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ అమ్మాయి సోషల్ మీడియాలో జోరుగా వైరలైన సంగతి తెలిసిందే. పూసలమ్ముకునే ఆ అమ్మాయి ఫొటో ని కొంతమంది తీయగా ఆమె ఓవర్ నైట్‌లో పాపులర్‌రైం ది. ఆ అమ్మాయికి 'కుంభమేళా మోనాలిసా' అనే ట్యాగ్ లైన్ కూడా వచ్చేసింది. అంతేకాదు ఆ అమ్మాయి అందానికి ముగ్దుడైన బాలీవుడ్ దర్శకుడు సనోజ్ మిశ్రా, ఆమె కు తన సినిమాలో హీరోయిన్ ఛాన్స్ ఆఫర్ చేశాడు. ఇలాంటివన్నీ సాధారణంగా ప్రకటనలకే పరిమితం అవుతాయని, కార్యరూపం దాల్చవని అంతా అనుకుంటారు. కానీ మిశ్రా మాత్రం ఆ అమ్మాయిని వెతికి పట్టుకున్నాడు. మధ్యప్రదేశ్ ఖర్గోన్ జిల్లాలో ఉన్న మహేశ్వర్ అనే ఊరిలో ఉన్న మోనాలిసా ఇంటికెళ్లాడు. ఆమెను తన సినిమాలోకి తీసుకుంటున్నట్టు చెప్పాడు. అక్కడికక్కడే అగ్రిమెంట్ కూడా రాయించుకున్నాడు. అలా తొలి సినిమాకు సంతకం చేసిన మోనాలిసా.. మిశ్రా తీయబోయే 'ది డైరీ ఆఫ్ మణిపూర్' చిత్రంలో శక్తివంచన లేకుండా పనిచేస్తానని చెప్పుకొచ్చింది. మోనాలిసా చాలా అమాయకంగా ఉందని, ఆమెకు పూర్తిస్థాయిలో నటనలో శిక్షణనిచ్చే బాధ్యత తీసుకుంటానని తెలిపాడు మిశ్రా.

## హీరో, హీరోయిన్ లేకుండా సినిమా తీశాం



'హీరో హీరోయిన్ లేకుండా ఒక సినిమా తీయాలి అంటే ఎలా అని ఆలోచనతో ఈ కథ మొదలైంది. కథ హీరో అయితే ఎలా ఉండబోతుంది అని ఈ కథ రాశాం. ఈ చిత్రానికి పనిచేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా. ఈ సినిమాను మొత్తం దగ్గరుండి చూసుకున్నది మా అన్నయ్య గౌతమ్ పట్నాయక్. ఈ చిత్రంలోని కీలక పాత్ర విషయానికి వస్తే నాకు వంశీ మాత్రమే ఖచ్చితంగా ఈ కథకు, పాత్రకు ఫర్ఫెక్ట్ అని అనిపించింది. వేరే ఎవరిని నేను ఆ పాత్రకు ఊహించుకోలేక పోయాను. జెమిని సురేష్ క్యారెక్టర్ ప్రత్యేకమైంది' అని దర్శకుడు ఆర్‌పి పట్నాయక్ అన్నారు. ఆయన దర్శకత్వం వహించిన కొత్త సినిమా 'కాఫీ విత్ ఏ కిల్లర్'. సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సతీష్ నిర్మించిన ఈ చిత్రంలో టెంపర్ వంశీ, శ్రీనివాసరెడ్డి, సత్యం రాజేష్, రవిబాబు, అంబటి శ్రీను, శ్రీరాప, జెమిని సురేష్ తదితరులు కీలక పాత్ర పోషిస్తున్నారు. నేరుగా ఈ సినిమా ఓటీటీ లోనే విడుదలయ్యింది.

## తండేల్ పెద్ద విజయం సాధించాలి



యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వంలో మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్ బ్యానర్‌పై బన్నీవాసు నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. శుక్రవారం బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్ ఖాన్ ఈ మూవీ హిందీ ట్రైలర్‌ను ముంబైలో లాంచ్ చేశారు. ఈ ఈవెంట్‌లో బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్ ఖాన్ మాట్లాడుతూ "తండేల్ ఫిబ్రవరి 7న వస్తుంది. అలాగే మా అబ్బాయి నటించిన సినిమా కూడా అదే రోజు వస్తుంది.అయినా పర్లేదు ఈ సినిమా ట్రైలర్ లాంచ్ కి వస్తానని చెప్పాను. కథ బావుంటే ఎన్ని సినిమాలు అయినా ఆడియన్స్ చూస్తారు. తండేల్ ట్రైలర్ నాకు చాలా నచ్చింది. డైరెక్టర్ చాలా అద్భుతంగా తీశారు. ఈ సినిమా చాలా పెద్ద విజయం సాధించాలి"అని అన్నారు. యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య మాట్లాడుతూ "ఇది ఒక బ్యూటిఫుల్ లవ్ స్టోరీ. శ్రీకాకుళం వెళ్లి అక్కడ మత్స్యకారుల్ని కలుసుకోవడం జరిగింది. వాళ్ళు చెప్పిన సంఘటనలు విన్నప్పుడు ఈ సినిమా నాకు ఎంత ఛాలెంజింగ్‌గా ఉంటుందో అర్థమైంది. ఇలాంటి కథలు యాక్టర్స్‌కి చాలా అరుదుగా వస్తాయి. ఇలాంటి సినిమాలో పార్ట్ కావడం అదృష్టంగా భావిస్తున్నాను. చందు చాలా అద్భుతంగా సినిమాని తీశాడు"అని తెలిపారు. నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ "తండేల్ నిజంగా జరిగిన కథ. వైజాగ్ తీర ప్రాంతంలోని కొందరు వ్యక్తులు చేపల వేటకు గుజరాత్ వెళ్లి పొరపాటున బోర్డర్ క్రాస్ చేసి పాక్ సైన్యం చేతిలో చిక్కుకొని జైలు పాలైనవారి కథ ఇది. దర్శకుడు చందు ఈ కథని అద్భుతంగా తీర్చిదిద్దాడు. జైలు సీన్స్, విలేజ్ సీన్స్, లవ్ స్టోరీ ఆడియన్స్ ని విశేషంగా ఆకట్టుకుంటాయి"అని తెలియజేశారు. డైరెక్టర్ చందూ మొండేటి మాట్లాడుతూ "ఇది బ్యూటీఫుల్ లవ్ స్టోరీ. రాజు అనే క్యారెక్టర్ కరాచీలో తన మనుషుల కోసం ఏం చేశాడనేది కూడా చాలా ఆసక్తికరంగా వుంటుంది"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ పాల్గొన్నారు.



# క్రీడలు



## కోహ్లి క్లీన్ బౌల్డ్



ఇటీవల న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలతో జరిగిన టెస్టు సిరీస్‌లలో ఘోరంగా విఫలమైన టీమిండియా సీనియర్ ఆటగాడు విరాట్ కోహ్లి రంజీ ట్రోఫీలో ఆడడం ద్వారా మళ్లీ గాడిలో పడాలని తహతహలాడుతున్నాడు. ఈ క్రమంలో ఢిల్లీ తరఫున రంజీ మ్యాచ్ ఆడాడు. రైల్వేస్‌తో జరుగుతున్న ఎలైట్ గ్రూప్ డి మ్యాచ్‌లో కోహ్లి బరిలోకి దిగాడు. అయితే ఈ మ్యాచ్‌లో కోహ్లి పూర్తిగా నిరాశ పరిచాడు. 15 బంతులు ఎదుర్కొన్న కోహ్లి ఒక ఫోర్‌తో 6 పరుగులు చేసి రైల్వే బౌలర్ హిమాన్షు సంగ్వాన్ వేసిన అద్భుత బంతికి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. కోహ్లి బ్యాటింగ్ విన్యాసాలను చూడాలని భారీ సంఖ్యలో స్టేడియానికి తరలివచ్చిన అభిమానులకు నిరాశే మిగిలింది. కోహ్లి తన పేలవమైన ఫామ్‌ను ఈసారి కూడా కొనసాగిస్తూ సింగిల్ డిజిట్ స్కోరుకే పెవిలియన్ చేరాడు. కొంత కాలంగా కోహ్లి వరుస వైఫల్యాలు చవిచూస్తున్న సంగతి తెలిసిందే. మళ్లీ ఫామ్‌ను అందిపుచ్చుకోవాలనే లక్ష్యంతో రంజీ బరిలోకి దిగాడు. కానీ రంజీలోనూ అతని బ్యాటింగ్ తీరు ఏమాత్రం మారలేదు. బంతిని అంచన వేయడంలో విఫలమై క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. ఇక ఈమ్యాచ్‌లో ఢిల్లీ తొలి ఇన్నింగ్స్‌లో 7 వికెట నష్టానికి 334 పరుగులు చేసింది. కెప్టెన్ ఆయూష్ బడోని 77 బంతుల్లో 12 ఫోర్లు, 3 సిక్సర్లతో 99 పరుగులు చేసి ఔటయ్యాడు. ఈ క్రమంలో ఒక్క పరుగు తేడాతో సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. శుక్రవారం రెండో రోజు ఆట ముగిసే సమయానికి సుమిత్ మాథూర్ 78 (బ్యాటింగ్), సిద్ధాంత్ శర్మ 15 (బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. కాగా, ఢిల్లీ ఇప్పటి వరకు 93 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధిం చింది. కాగా, రైల్వేస్‌మొదటి ఇన్నింగ్స్‌లో 241 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే.

## సచిన్‌కు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు



టీమిండియా దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్‌కు బిసిసిఐ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును ప్రకటించింది. ముంబయిలో శనివారం జరిగే బిసిసిఐ వార్షిక సమావేశంలో సచిన్‌ను ఈ అవార్డుతో ఘనంగా సత్కరించనున్నట్లు వెల్లడించింది. 51ఏళ్ల సచిన్ అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఏకైక ఆటగాడిగా ఇప్పటికీ కొనసాగుతున్నాడు. అలాగే సెంచరీల్లోనూ వంద సెంచరీలు కొట్టిన ఏకైక ఆటగాడు కూడా టెండూల్కర్ మాత్రమే. వన్డేల్లో 44.83 సగటుతో 18,426 పరుగులు చేయగా.. ఇందులో 49 సెంచరీలు, 96 అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఇక టెస్ట్‌ల్లో 53.78 సగటుతో 15,921 పరుగులు చేశాడు. ఇందులో 51 సెంచరీలు, 68 అర్ధ సెంచరీలు ఉన్నాయి. భారత్ తరఫున మొత్తం 664 మ్యాచ్‌లు ఆడాడు. 48.52 సగటుతో 34,357 పరుగులు చేశాడు. వీటిలో 100 సెంచరీలు, 164 అర్ధ సెంచరీలు ఉన్నాయి. క్రికెట్ జగత్తులో 200 టెస్టులు, 463 వన్డేలు ఆడిన ఏకైక ప్లేయర్ సచిన్ మాత్రమే. కెరీర్‌లో ఒకే ఒక్క టి20 మ్యాచ్ మాత్రమే ఆడి ఈ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పేశాడు. 2023లో ప్రతిష్టాత్మక సికె నాయుడు అవార్డు దిగ్గజ వికెట్ కీపర్ ఫరోక్ ఇంజనీర్, మాజీ కోచ్ రవిశాస్త్రికి లభించాయి. 1994లో భారత జట్టు తొలి కెప్టెన్ కర్నల్ సికె నాయుడు గౌరవార్థం ఈ అవార్డును బిసిసిఐ క్రికెటర్లకు అందజేస్తూ వస్తోంది. సికె నాయుడు 1916 నుంచి 1963 వరకు సుదీర్ఘంగా 47ఏళ్ల పాటు ఫస్ట్‌క్లాస్‌లో కొనసాగారు. ఇది ఒక ప్రపంచ రికార్డు.

## క్రికెట్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్..



టీమిండియా మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ త్వరలో మరోసారి మైదానంలోకి దిగనున్నాడు. దేశం తరఫున బ్యాట్ పట్టి అభిమానులను అలరించనున్నాడు. అంతర్జాతీయ క్రికెట్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ లెఫ్ట్ హ్యాండర్ ఆటను చూసేందుకు క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. క్రికెట్ చరిత్రలో గొప్ప లెఫ్ట్-హ్యాండ్ బ్యాటర్లలో ఒకరిగా గుర్తింపు పొందిన యువరాజ్ సింగ్ త్వరలో ప్రారంభమయ్యే ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ తొలి సీజన్‌లో ఇండియా మాస్టర్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ టోర్నమెంట్ ఫిబ్రవరి 22 నుంచి మార్చి 16, 2025 వరకు జరగనుంది. యువరాజ్ సింగ్ పేరు వినగానే క్రికెట్ అభిమానులకు ఎన్నో గొప్ప జ్ఞాపకాలు గుర్తొస్తాయి. ముఖ్యంగా, 2007 ×జజ ు20 వరల్డ్ కప్ లో ఇంగ్లండ్ బౌలర్ స్టువర్ట్ బ్రాడ్ బౌలింగ్‌లో ఒకే ఓవర్లో ఆరు సిక్సర్లు బాదిన అదిరిపోయే ఇన్నింగ్స్, అలాగే 2011 వన్డే వరల్డ్ కప్లో భారత విజయానికి కీలక పాత్ర పోషించి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు గెలుచుకున్న క్షణాలు అభిమానులకు చిరస్థాయిగా నిలిచిపోతాయి. ఇంటర్నేషనల్ మాస్టర్ లీగ్‌కు ప్రాతినిధ్యం వహించడం పై యువరాజ్ సింగ్ స్పందించాడు. “సచిన్ తెండూల్కర్ సహా నా పాత సహచరులతో మళ్లీ మైదానంలో అడుగుపెట్టడం ఒక గొప్ప అనుభూతి. ఈ టోర్నమెంట్ మన క్రికెట్ గోల్డెన్ యుగాన్ని గుర్తుచేస్తుంది. నన్ను ఆదరించిన క్రికెట్ అభిమానులకు మరిన్ని గొప్ప జ్ఞాపకాలు అందించేందుకు నేను ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను’ అన్నాడు. దక్షిణాఫ్రికా మాస్టర్స్ జట్టుకు జె.పి. డుమిని, శ్రీలంక మాస్టర్స్ తరఫున ఉపుల్ తరంగ బరిలోకి దిగనున్నారు సౌత్ ఆఫ్రికా ఆటగాడు జేపీ డుమిని విషయానికి వస్తే.. క్లాసీ స్ట్రోక్‌ప్లే, అవసరమైనప్పుడు ఆఫ్ స్పిన్ బౌలింగ్‌తో జట్టుకు ఉపయోగపడిన ఈ ఆటగాడి ఖాతాలో 9,000కు పైగా అంతర్జాతీయ పరుగులు ఉన్నాయి. దక్షిణాఫ్రికా టీ20 జట్టు కెప్టెన్‌గా కూడా వ్యవహరించిన అతను ఈ టోర్నీలో పాల్గొనడంపై ఇలా స్పందించాడు. ‘దక్షిణాఫ్రికా మాస్టర్స్ తరపున ×మీలో పాల్గొనడం నాకు గర్వకారణం. ప్రపంచ క్రికెట్ దిగ్గజాలతో కలిసి ఆడటం గొప్ప అనుభవంగా ఉంటుంది. అభిమానులకు ఉత్కంఠభరితమైన క్రికెట్ ఎంటర్‌టైన్‌మెంట్ గ్యారంటీ’ అని చెప్పాడు. ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ ఫిబ్రవరి 22, 2025 నుండి ప్రారంభమై, మార్చి 16, 2025 వరకు జరుగుతుంది. మ్యాచ్‌లు నవి ముంబై, రాజ్‌కోట్, రాయ్‌పూర్ మైదానాల్లో నిర్వహించనున్నారు. ఈ మ్యాచ్ లన్నీ కలర్స్ సినీ ప్లెక్స్ ఛానెల్ తో పాటు డిస్నీ ప్లస్ హాట్ స్టార్ యాప్ లో స్ట్రీమింగ్ అవుతాయి. ప్రతిరోజు రాత్రి 7.30 గంటలకు ఈ మ్యాచ్ లు ప్రారంభమవుతాయి.

## ఫైనల్లో యువ భారత్

## సెమీస్‌లో ఇంగ్లండ్‌పై ఘన విజయం



ఐసిసి అండర్-19 మహిళల టి20 ప్రపంచకప్ ఫైనల్లో భారత జట్టు ప్రవేశించింది. శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో ఇంగ్లండ్ మహిళలపై తొమ్మిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఇంగ్లండ్ నిర్దేశించిన 114 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా.. మరో ఐదు ఓవర్లు మిగిలి ఉండగానే ఛేదించింది. ఓపెనర్లు కమలిని-త్రిష జోడి తొలి వికెట్‌కు శుభారంభం అందించారు. వీరిద్దరూ 60 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఫోబ్ బ్రెట్ బౌలింగ్ త్రిష అవుట్ అయ్యింది. 29 బంతుల్లో 35 పరుగులు చేసింది. ఆ తర్వాత కమలిని-సానిక చల్కే జోడీ టీమిండియా విజయాన్ని ఖరారు చేశారు. దీంతో భారత్ ఐదు ఓవర్లు మిగిలి ఉండగానే విజయం సాధించింది. కమలిని 50 బంతుల్లో 56 పరుగులతో రాణించింది. సానికా 12 బంతుల్లో ఒక ఫోర్ సహాయంతో 11 పరుగులు చేసి అజేయంగా నిలిచారు. అంతకుముందు ఇంగ్లండ్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. దేవినా పెర్రిన్, కెప్టెన్ అబి నార్గ్రోవ్ తప్ప ఇతర బ్యాటర్స్ రాణించలేకపోయారు. పెర్రిన్ 40 బంతుల్లో ఆరు ఫోర్లు, రెండు సిక్సర్లతో 45 పరుగులు చేయగా, నార్గ్రోవ్ 25 బంతుల్లో మూడు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 30 పరుగులు చేసింది. పారుణిక సిసోడియా, వైష్ణవి శర్మ బంతితో ఆకట్టుకున్నారు. ఇద్దరు చెరో మూడు వికెట్ల పడగొట్టారు. ఆయుషి శుక్లాకు రెండు వికెట్లు దక్కాయి. దీంతో ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సిసోడియా(3/21)కు దక్కింది.

## సెంచరీ హీరో తన్మయ్‌కు జగన్మోహన్ రావు అభినందనలు



ప్రస్తుతం జరుగుతున్న రంజీ సీజన్‌లో నాలుగు శతకాలు, రెండు హాఫ్ సెంచరీలతో సాధించిన హైదరాబాద్ ఓపెనర్ తన్మయ్ అగర్వాల్‌ను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్మోహన్ రావు అభినందించారు. నాగపూర్‌లో విదర్భతో జరుగుతున్న ఈ సీజన్ ఆఖరి రంజీ మ్యాచ్‌ను జగన్మోహన్ రావు ప్రత్యక్షంగా వీక్షించారు. హైదరాబాద్ ఆటగాళ్ల ప్రదర్శనను తిలకించి మ్యాచ్ అనంతరం జట్టుతో సమావేశమై వారి ఆటతీరుపై విశ్లేషించారు. గ్రూప్-బిలో టాపర్‌గా ఉన్న విదర్భపై ఎలాగైనా గెలవాలని సూచించారు. ఈ సీజన్‌లో ఆడిన ఏడు మ్యాచ్లో 84.36 సగటుతో 928 పరుగులు చేసిన తన్మయ్ ను ప్రశంసించారు. తన్మయ్ త్వరలో టీమిండియాలోకి రావాల ని ఆకాంక్షించారు. తన సొంత నిధులు నుంచి రూ.లక్ష నగదు బహుమతిని జగన్మోహన్ రావు ప్రకటించారు. ఇక, ఏడు మ్యా చ్లో 33 వికెట్లు పడగొట్టిన స్పిన్నర్ తనయ్ త్యాగరాజన్ ప్రదర్శననూ కొనియాడారు. ఈ సీజన్ హైదరాబాద్ విజయంతో ముగించాలని, ఆ బాధ్యతను కెప్టెన్ సివి మిలింద్, అంతర్జాతీయ పేసర్ మహ్మద్ సిరాజ్ తీసుకోవాలని సూచించారు.

## హర్షిత్, బిష్ణోయ్ దెబ్బకు ఇంగ్లండ్ ధమాల్



ఇంగ్లండ్‌తో జరిగిన నిర్ణయాత్మక నాల్గో టి20లో టీమిండియా 15 పరుగుల తేడాతో గెలిచి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్‌ను చేజిక్కించుకుంది. తొలుత టీమిండియా బ్యాటర్లు నిరాశపరిచినా.. దూబే, పాండ్యా అర్ధసెంచరీలతో రాణించడంతో భారతజట్టు 20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 181పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. ఛేదనలో ఇంగ్లండ్ ఓపెనర్లు ధాటిగా ఇన్నింగ్స్‌ను ఆరంభించినా.. ఆ తర్వాత హర్షిత్ రాణా, బిష్ణోయ్ ల దెబ్బకు 166పరుగులకే కుప్పకూలింది. దీంతో ఐదు టి20ల సిరీస్‌ను భారత్ 3-1తో చేజిక్కించుకొంది.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు శుభారంభం దక్కలేదు. 12 పరుగుల వద్ద వరుసగా మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. సంజూ శాంసన్(1), తిలక్ వర్మ(0), సూర్యకుమార్(0) దారుణంగా విఫలమయ్యారు. ఆ దశలో అభిషేక్ శర్మ(29), రింకు సింగ్(30) కలిసి జట్టును ఆదుకున్నారు. వీరిద్దరూ 4వ వికెట్‌కు 45పరుగులు జోడించారు. ఆ తర్వాత వీరిద్దరూ ఔటైనా.. హార్దిక్ పాండ్యా (53బీ 30బంతుల్లో, 4ఫోర్లు, 4సిక్సర్లు), శివమ్ దూబే (53బీ 34 బంతుల్లో 7ఫోర్లు, 2సిక్సర్లు) అర్ధసెంచరీలతో ఆదుకున్నారు. దీంతో టీమిండియా 19 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 178 పరుగులు చేసింది. చివరి ఓవర్‌లో టీమిండియా కేవలం 3 పరుగులు మాత్రమే చేసి మూడు వికెట్లు కోల్పోయింది. చివరి ఓవర్‌ను జేమీ ఓవర్టన్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఇంగ్లండ్ బౌలర్లలో సాకిబ్ మహమూద్‌కు మూడు, జేమీ ఓవర్టన్‌కు రెండు, బ్రైడన్ కార్స్, ఆదిల్ రషీద్‌కు తలో వికెట్ పడగొట్టారు. ఛేదనలో భాగంగా ఇంగ్లండ్ ఓపెనర్లు సాల్ట్(23), డకెట్(39) ధాటిగా ఇన్నింగ్స్‌ను ఆరంభించారు. ఈ జోడీని బిష్ణోయ్ విడదీశాడు. ఆ తర్వాత బ్రూక్(51బీ 26బంతుల్లో 5ఫోర్లు, 2 సిక్సర్లు) ధనా ధన్ అర్ధసెంచరీతో మెరిసినా.. లోయర్ ఆర్డర్ బ్యాటర్ల పని హర్షిత్(3/33), వరుణ్ చక్రవర్తి(2/28) పని పట్టారు. దీంతో ఇంగ్లండ్ ఇన్నింగ్స్ 19.4ఓవర్లలో 166పరుగుల వద్ద ముగిసింది. ఈ సిరీస్ గెలుపుతో ఇంగ్లండ్‌పై భారత్ వరుసగా ఐదో టి20 సిరీస్‌ను చేజిక్కించుకొని రికార్డు నెలకొల్పింది.

# మణికొండలో బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్









MANIKONDA BALL BADMINTON ASSOCIATION
(Regd. No. 698 of 2024)
Plot No. 261/P, 262/P, Flat No. 201, Yellow Stone, Road No.22
Alkapur Township, Manikonda/Gandipet/Rangareddy/Telangana.
Chief Patron : A. Naveen Kumar, Corporator, (Manikonda Municipality)
Chief Adviser : Ande Laxman Rao, Managing Trustee, Sahyog Charitable Trust.

President : V. Ananda Rao
General Secretary : V. Srinivasa Rao
Vice Presidents : G. Narahari Sastry, B. Haranadha Reddy
Working Presidents: T. Seetharama Raju, S. Prakash
Treasurer : G. Devender Reddy
Joint Secretaries : K. Ramesh, V.V. Durga Rao
Organising Secretaries : G. Rama Mohan Rao, P. Kodanda Rami Reddy, Y.S. Rajkumar
Executive Members : B. Naveen Kumar, T. Srinivasa Rao, E. Sampath, K. Sathyam, M. Murali Krishna

INVITATION
You are cordially invited for the
STATE LEVEL INVITED TEAMS BALL BADMINTON TOURNAMENT (TWO SENIOR)
CONDUCTED BY
MANIKONDA BALL BADMINTON ASSOCIATION
AT
Prof. Jayashankar Park, Road No. 30, Alkapur Township, Manikonda
On 02-02-2025 from 8 AM
Chief Guest ( At opening Ceremony)
➢ Pradeep Kumar Garu, Commissioner, Manikonda Municipality
Chief Guest (at Closing Ceremony)
➢ Shri V. Venkata Ramana Garu, Secretary, State Ball Badminton Association, Telangana State.
For MANIKONDA BALL BADMINTON ASSOCIATION
PRESIDENT / SECRETARY / TREASURER

**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 1 ఫిబ్రవరి 2025** మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారి ఆద్వర్యంలో ఫిబ్రవరి 2 ఆదివారం రోజున ఉదయం 8 నుండి రాత్రి 10 వరకు జరిగే తెలంగాణ స్టేట్ లెవెల్ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ ముఖ్య అతిథిగా మునిసిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, టోర్నమెంట్ ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ ముఖ్య అతిథిగా తెలంగాణ స్టేట్ లెవెల్ బాల్ బ్యాడ్మింటన్ ప్రధాన కార్యదర్శి వెంకటరమణలు పాల్గొంటున్నారు, ఇట్టి కార్యక్రమం నిర్వహణ సందర్భముగా స్థానిక జూనియర్ టీమ్కు టీషర్టులు అందచేస్తున్న అసోసియేషన్ ముఖ్య సలహాదారు అందె లక్ష్మణ్ రావు, అధ్యక్షుడు ఆనంద్, కార్యదర్శి శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షుడు హరిహరనాథ్ రెడ్డి, నరహరి శాస్త్రి, సీతారామరాజు, రమేష్, రామిరెడ్డి, దేవేందర్ రెడ్డి, రాజు, అసిమ్ తదితరులు టోర్నమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం కావించడానికి కలసి కట్టుగా సంఘటితంగా పనిచేస్తూ ముందుకు సాగుతున్నారు.

# సఫాయి కర్మచారులకు బీ ఆర్ ఎస్ మద్దతు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 1 ఫిబ్రవరి 2025**మణికొండ భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున కలసి కట్టుగా నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణకు అత్యంత ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో భాగంగా సఫాయి కర్మచారుల సమస్యలు దృష్టికి రావడంతో వారికి సంఘీభావం తెలుపుతూ వారి సమస్యలలో ప్రధానముగా తెల్లవారుజామున 5 గంటలకు మొదలు పెట్టి 9 వరకు చీపుర్లు పట్టుకొని వీధి మొత్తంగా ఊడుస్తూ మళ్లీ 9.30 మొదలుకొని మధ్యాన్నం 1 వరకు పనిచేస్తున్నను గత 2 సంవత్సరములుగా జీత బత్యాలు పెంచకుండా, ఉద్యోగ భద్రత కల్పించకుండా, జబ్బు పడితే ఇన్స్యూరెన్స్ లేకుండా నానా పాట్లు పడుతున్నామని వాపోయారు ఇట్టి విషయాలు మునిసిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, సమ న్యాయం చేయమని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశిన వారిలో భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ళ ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, మహిళా అధ్యక్షురాలు రూపా రెడ్డి మరియు సీనియర్ నాయకులు అందే లక్ష్మణరావు, కీర్తి లతా గౌడ్, బుధోలు బబ్లు, మాల్యాద్రి నాయుడు, సంఘం శ్రీకాంత్, శ్రీనాథ్ గౌడ్, ఏర్పుల శ్రీకాంత్, యాలాల కిరణ్ సుమ, భానుచందర్, షైక్ ఆరిఫ్, బాలాజీ , బొడ్డు శ్రీధర్, సుమన్, రమణారెడ్డి, రాజు, శ్రీశైలం విట్టల్ మొదలగు వారు పాల్గొన్నారు.



# ప్రభత్వహామీ అమలుకు నోచుకోలేదు




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 1 ఫిబ్రవరి 2025** తెలంగాణ రాష్ట్రమ్లో పదవ తరగతి చదివే విద్యార్థులకు పాఠశాల సమయం తత్ ప్రశ్చయాత్ అదనపు తరగతులు నిర్వహించే సందర్భంగా విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం సమకురుస్తామని ప్రభుత్వ పరంగా హామీ ఇవ్వడం అందుకు 11 కోట్ల బడ్జెట్ అవసరమని తెలుపుతూ ఫిబ్రవరి 1 నుండి 20 మార్చ్ వరకు ఏకమొత్తంగా 38 రోజుల పాటు ఉడక పెట్టిన పెసర్లు, బెబ్బర్లు, శనిగలు, బెల్లం పల్లీల పట్టి, పకోడీ, మిల్లెట్ రూపాలలో రోజుకు ఒక రకంగా అందిస్తామని తెలియ జేసిన దరిమిలా ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రశంసించడం జరిగినది, కానీ యథా ప్రకారం ప్రజలకు ఇచ్చిన అన్ని హామిలతో పాటు పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థం తలపెట్టిన సాయంత్రం అల్పాహారం విషయంలో కూడా తుంగలో తొక్కి జత చేయడం విచారకర విషయమని వి ఆర్ 4 సహ్యోగ్ చారిటబుల్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు భాధతప్త హృదయంతో కలత చెందుతూ, యదావిధిగా తమ విద్యుక్త ధర్మంగా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఈ రోజు కూడా మా యొక్క సంస్థ వి.ఆర్.4 సహాయోగ్ చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో మణికొండ గవర్నమెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యొక్క 210 మంది విద్యార్థులకు సాయంత్రం అల్పాహారంగా బిస్కెట్ మరియు ఖారా అందజేయడం జరిగినదని, ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిరంజన్, ఉపాధ్యాయులు శివరాం, కుమార్, ప్రదీప్ కుమార్ ఇతర పాఠశాల ఉపద్యాయినీలు మరియు ట్రస్ట్ కోశాధికారి దిలీప్ కక్కడ్, బోడ్డు శ్రీధర్, సుమ నళిని తది తరులు పాల్గొనీ కార్యక్రమాన్ని జయప్రదం గావించిన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలయ్యేలా చూడాలి

## వైద్య సేవలపై గర్భిణులతో ఫోన్లో మాట్లాడిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## కోనరావుపేట కేజీబీవీ, జూనియర్ కళాశాల, తహసిల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల ఆకస్మిక తనిఖీ



**రాజన్న సిరిసిల్ల జిల్లా,ఫిబ్రవరి-01 (ప్రజాబలం ప్రతినిధి)** జిల్లాలోని గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసోవమయ్యేలా అవగాహన కల్పించాలని వైద్యాధికారులు,సిబ్బందిని ఆదేశించారు.కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆసుపత్రి ఆవరణ, ఇన్ పేషెంట్ వార్డ్,ల్యాబ్,ఫార్మసీ పరిశీలించారు. ఈరోజు ఓపి, అలాగే రక్త పరీక్షలపై ఆరా తీశారు. అనంతరం పీహెచ్సీ పరిధిలో వైద్య సేవలు పొందుతున్న గర్భిణులతో నేరుగా ఫోన్లో మాట్లాడారు. ఇక్కడ అందుతున్న సేవలు, మందులువారి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఫార్మసీ నీ పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.దాదాపు ముగ్గురు గర్భిణులకు ఫోన్ చేసి వివరాలు అడిగారు. అనంతరం వైద్యులు, ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడారు. మండలంలోని గర్భిణులకు ప్రభుత్వ దావకానాల్లో అందిస్తున్న సేవలు, మందులపై అవగాహన కల్పించాలని వారు ఈ సేవలను వినియోగించుకునేలా చూడాలని ఆదేశించారు. గర్భిణులు, బాలింతలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని నిరంతరంవారి ఆరోగ్య వివరాలను సేకరించాలని వారికి కావాల్సిన మందులు అన్ని అందుబాటులో ఉంచాలని వైద్యులకు సూచించారు.

**10 జీపీఏ వచ్చేలా తీర్చిదిద్దాలి**

రానున్న పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు 10 జీపీఏ అన్ని సబ్జెక్టుల్లో వచ్చేలా తీర్చిదిద్దాలని ఆయా సబ్జెక్టు టీచర్లకు కలెక్టర్ సూచించారు. కొనరావుపేటలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని(కేజీబీవీ) కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు తరగతి గదులు, స్టోర్ రూమ్ ఆహారం వన్డే గదిని పరిశీలించారు. కూరగాయలు, సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు మ్యాథ్స్ సైన్సు పాఠ్యాంశాలు బోధించారు. వారి అనుమానాలను నివృత్తి చేశారు. అలాగే విద్యార్థులకు వైద్య సిబ్బందితో పరీక్షలు చేయించాలని, వారికి కావాల్సిన మందులను అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు.రానున్న పబ్లిక్ పరీక్షల దృష్ట్యా అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులు విద్యార్థులు 10 జీపీఏ సాధించేలా ప్రణాళిక ప్రకారం చదివించాలని ప్రాక్టీస్ టెస్టులు రాయించాలని సూచించారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. అలాగే ఇంటర్ జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. తరగతి గదులు సైన్స్ ల్యాబ్ లు, టాయిలెట్స్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

**కార్యాలయాలు తనిఖీ**

అనంతరం కలెక్టర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయాల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బంది హాజరుపై ఆరా తీశారు. తహసీల్ కార్యాలయంలో పలు రికార్డులను తనిఖీ చేశారు. మండల స్థాయి అధికారులు విధుల్లో భాగంగా క్షేత్రస్థాయిలోకి వెళితే కార్యాలయంలో ఉన్న సిబ్బందికి సమాచారం ఇచ్చి వెళ్లాలని సూచించారు. ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజర్ కావద్దని స్పష్టం చేశారు.పి హెచ్ సి డాక్టర్ వేణుమాధవ్, కేజీబీవీ ఎస్ఓ ఇందిరా, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కేదారీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి Rugby పోటీలకు స్ప్రింగ్ ఫీల్డ్ హై స్కూల్ మంచిర్యాల విద్యార్థులు ఎంపిక



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఫిబ్రవరి 01 :** జనవరి 27 తేదీ సోమవారం రోజున సీసీసీ కార్నల్ KGA డిఫెన్స్ అకాడమీ మైధానంలో జరిగిన ఉమ్మడి మంచిర్యాల జిల్లా స్థాయి Rugby పోటీలలో స్ప్రింగ్ ఫీల్డ్ హై స్కూల్ విద్యార్థులు ప్రణయ్-9వ తరగతి, రెహన్-7వ తరగతి, యశ్వంత్-9వ తరగతి హిమాప్రియ-9వ తరగతి,సుహానా-8వ తరగతి,తేజశ్విని-8వ తరగతి ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు ఫిబ్రవరి 2,3 తేదీలో మాంచెరియల్ జిల్లా సీసీసీ కార్నల్ KGA డిఫెన్సె అకాడమీ లో జరగబోయో %=బస్త్రవఎ% రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారాని పాఠశాల కరస్పాండెంట్ అహ్మద్ ఖాన్ తెలియజేసారు.సందర్భంగా విద్యార్థులని వ్యాయామ ఉపాధ్యాయులు కొట్టె దేవేందర్,అల్లోనే కార్తీక్ ని కరస్పొండంట్ ఉపాధ్యాయులు అభిందించారు.

# ఉచిత అగరొత్తులు తయారీ శిక్షణ



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 1:**ఈరోజు గీతాంజలి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ %ఢ% టెక్నాలజీ చీర్యాల డైరెక్టర్ డా.ఉదయ కుమార్ సుసరియా వారి సౌజన్యంతో అదే కాలేజీనందు ఆర్ ఎస్ ఇ టీ ఐ చిలుకూరు వారి సహకారంతో 18 సంవత్సరాలు నిండిన మహిళలకు అగరొత్తులు తయారీ శిక్షణ ఉచితంగా ఇవ్వడం ప్రారంభించారు.

ఇందులో డైరెక్టర్ డా.ఉదయ కుమార్ సుసరియా, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సి శివ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె సాగర్, కన్వీనర్ డాక్టర్ జి.నీరజా రాణి, కోఆర్డినేటర్, ఇన్నోవేటివ్ మరియు ఇంక్యుబాటిమ్ మేనేజర్ డాక్టర్ బి.నాగమణి, కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. సుభద్ర, కోఆర్డినేటర్డా.వి.స్.త్రివేణి,ఆర్ ఎస్ ఇ టి ఐ చిలుకూరు డి మురళి మరియు చీర్యాల గ్రామ 25 మహిళలు పాల్గొన్నారు.

డైరెక్టర్ డా.ఉదయ కుమార్మరింత మందికి తెలియపరచి ఈ సదవకాశం వినియోగించుకోవాలని కోరుతూ అవసరమైనచో బస్సు సౌకర్యం కూడా ఉంటుందని తెలిపారు.

## ఎస్.ఆర్.కె.ఆర్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న విజయ్ కుమార్ కు పీహెచ్డీ

భీమవరంఎస్.ఆర్.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఇంగ్లీష్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న పి విజయ్ కుమార్ కు కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నుండి పీహెచ్డీ ప్రధానం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు చెప్పారు. ఈ సందర్భంగా యాజమాన్యం తరఫున కళాశాల సెక్రటరీ కమ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ డాక్టర్ విజయ్ కుమార్ ను ఘనంగా సత్కరించారు. డాక్టర్ పి విజయ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ కె.వి దివ్య పర్యవేక్షణలో "ద రోల్ ఆఫ్ స్పీకింగ్ స్కిల్స్ ఇన్ ఎంపవరింగ్ కమ్యూనికేషన్ యమాంగ్ ఎమర్జింగ్ ఇంజనీర్స్" అనే అంశంపై తాను చేసిన పరిశోధనకు గాను కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ పీహెచ్డీ ప్రధానం చేసింది అన్నారు. పరిశోధనలో తనకి అన్ని విధాలుగా సహకరించిన యాజమాన్యం కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. తన పరిశోధనలు ప్రధానంగా ఉభయగోదావరి జిల్లాల్లో ఎంపిక చేసిన కొన్ని ఇంజనీరింగ్ కళాశాలల్లో అధ్యయనం చేసినట్లు చెప్పారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ హెడ్ డాక్టర్ బి హెచ్ వి ఎన్ లక్ష్మి మాట్లాడుతూ మంచి అంశాలపై పరిశోధన చేసిన విజయ్ కుమార్ ను అభినందించారు.

# పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందించాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికాగుప్తా



ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 1: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలోఈ నెల 10 నుండి 17 వ తేది వరకు 1-19 సంవత్సరాల వయసు గల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందించాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికాగుప్తా తెలిపారు.

శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన నేషనల్ వామింగ్ డే సమీక్షా సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిరఘునాథరావుతో కలిసి జిల్లా అదనపు కలెక్టరు హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 10 నుండి 17 తేది వరకు జిల్లాలో 1 -19 సంవత్సరాల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో, కాలేజీలలోఈ మాత్రలను అందించాలన్నారు. అంతే కాకుండాఆశా, అంగన్ వాడీ వర్కర్లు వారి వారి పరిధిలో ఇంటింటికి వెళ్లి అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 1-2 సంవత్సరాల చిన్నారులకు సగం మాత్రం, 2-3 పిల్లలకు మొత్తం మాత్ర పొడిచేసి అందించాలని, 3-19 పిల్లలకు మాత్ర చప్పరించాలని సూచించారు. ఈ నెల 17 వ తేదిన మాపప్ డే నిర్వహించి పై తేదిలలో అందుబాటులో లేని పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ మాత్రలు అందించాలన్నారు. అనంతరం అదనపు కలెక్టరు జిల్లాలో మాతా శిశు మరణాల పై సమీక్ష నిర్వహించి చిన్న చిన్న సమస్యలతో శిశువుల మరణాలు సంభవిస్తున్నాయని, అలా జరుగకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అంతే కాకుండా గర్భందాల్చిన అనంతరం రోటీన్ చెకప్ కోసం ఆసుపత్రులకు వచ్చిన ప్రతిసారి తల్లికే కాకుండా కుటుంబసభ్యులకు కూడా బిడ్డ పుట్టిన తరువాత తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. పుట్టిన బిడ్డలలో ఏదైన అనారోగ్య సమస్య ఉన్నట్లయితే వారి చికిత్సకు కాలయాపన జరుగకుండా సరైన మార్గనిర్దేశం చేయాల్సిన బాధ్యత డాక్టర్లదే అన్నారు. జిల్లాలో మొత్తం 5 శిశుమరణాల కేసులు నమోదయ్యాయని అందులోరెండు వలసదారుల శిశు మరణాలు ఉన్నాయన్నారు. వలసదారులకు కూడా అవసరమైన మేరకు అవగాహన కల్పించి శిశు మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# నీటి సరఫరా పరిశీలనకు స్పెషల్ డ్రైవ్

### ఈ నెల 1 వ తేదీ నుంచి 12 వ తేదీ వరకు

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు గ్రామాల్లో అధికారుల బృందం తనిఖీలు



రాజన్న సిరిసిల్ల జిల్లా,ఫిబ్రవరి-01 (ప్రజాబలం ప్రతినిధి) రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సరఫరాలో లోపాలు తలెత్తకుండా, నీటి సమస్య రాకుండా కార్యాచరణ సిద్ధం చేయనున్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సరఫరాను పరిశీలించేందుకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 1 వ తేదీ నుంచి 12 వ తేదీ వరకు అధికారులు ఆయా గ్రామాల్లో పర్యటిస్తున్నారు.

షెడ్యూల్ విడుదల...

రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఇటీవల జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీఓలు, మిషన్ భగీరథ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఆయా గ్రామాల్లో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి? ఎన్ని నల్లా కనెక్షన్లు ఉన్నాయి..? నీటి సరఫరా పై ఆరా తీశారు. వేసవి కాలం దృష్ట్యా జిల్లాలోని అన్ని గ్రామాల్లో నీటి సరఫరాను క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించాలని, ఈ మేరకు ఆయా మండలాల వారీగా పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ అధికారులతో ఒక బృందాన్ని వేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 1వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో నీటి సరఫరాను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని షెడ్యూల్ విడుదల చేశారు. అధికారుల బృందం సమస్యలను గుర్తించి, వాటిపై నివేదిక అందజేయాలని సూచించారు. దీంతో రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తుగా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్ళేలా కార్యాచరణ సిద్ధం చేయనున్నారు.

# కేయూ నూతన రిజిస్ట్రార్ కు పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య



ప్రజాబలం ప్రతినిధి హనుమకొండ జిల్లా ఫిబ్రవరి 1:కాకతీయ విశ్వవిద్యాల యం నూతన రిజిస్ట్రార్ గా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ వి. రామచంద్రం కు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బచ్చన్నపేట మండలం సాల్వాపూర్ అనే మారుమూల ప్రాంతంలో పేద దళిత కుటుంబంలో జన్మించి,చిన్నతనం నుండే ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకొని ఉన్నత విద్యను అభ్యసించి ఈరోజు కాకతీయ విశ్వవిద్యాలయం కు రిజిస్ట్రార్ కావడం అభినందనీయమని గుమ్మడి నర్సయ్య అన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏ.ఐ.యు.కె.ఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్రన్న, రాష్ట్ర నాయకులు జగ్గన్న,కేయూ పరిశోధక విద్యార్థి,పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు,వరంగల్ జిల్లా అధ్యక్షులు అలువాల నరేష్,రాష్ట్ర నాయకులు కావ్య,బాలు,అనూష, పృధ్విరాజ్,వంశీ,సంగీత పవన్ కళ్యాణ్,సంగీత,గణేష్,శ్రీజ,జ్యోతి, సాధన,మానస,సాత్విక,చందన తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా కథనాలపై ఎమ్మెల్యే వంశీ కృష్ణా శ్రీనివాస్ స్పందన

విశాఖపట్నం ఓ పత్రికలో వచ్చిన కథనాలపై విశాఖ దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వంశీ క్రిష్ణ శ్రీనివాస్ ఘాటుగా స్పందించారు.తనపై తప్పుడు కథనాలు వేయటం దుర్మార్గమని మండిపడ్డారు. రాజకీ యాలు కోసం తన 6 ఎకరాలు సిటిలో ఉన్న భూమి అమ్ముకున్న నని,అవినీతి చేసి సంపందించే స్థాయికి తాను దిగజరలేదని, ఇటువంటి కథనాలు చుస్తే కష్టపడి పని చేసిన జర్నలిస్ట్ బాధప డుతున్నారని అన్నారు.తప్పుడు కథనాలు రాసే వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జనసేన పార్టీ నాయకుడు శివశంకర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళు గా ఉన్న పంచ గ్రామలు సమస్య కు కూటమి ప్రభుత్వం విముక్తి కల్పించిందని, న్యాయపరమైన ఇబ్బందులు లేకుండా ప్రజలకు పట్టాలను ఇస్తా మని తెలిపారు.ఎంతో జటిలమైన సమస్యలను పరిష్కారం చేసిన ఘనత కూటమి ప్రభుత్వం సొంతమని అన్నారు.దేవస్థానం, ప్రజ లు, రైతులకు భూ సమస్యలు పై కూటమి ప్రభుత్వం పరిష్కారం చూపించామని అన్నారు.

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.

### ఎన్నికల ప్రవర్తన నియమ వాళ్ళని పకడ్బందీగా అమలు చేయాలి.

### ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ.

### ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ.




ప్రజాబలం ప్రతినిధి తేది.01.02.2025. ములుగు జిల్లా.శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.

శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు.

జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి

తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు.

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే

జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.

శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్ ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు.

ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్, నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు.

ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు

జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు.

ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ, ములుగు జిల్లాలో

ఉపాధ్యాయులకు సంబంధించి 09 మండలాల పరిధిలో 625 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు.

ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేష్, ఎలక్షన్ సెల్ పర్యవేక్షకులు సలీమ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సెంటర్లో పౌష్టికాహార అవగాహన సదస్సు

## అంగన్వాడీ సెంటర్ ను సందర్శించిన హెచ్ఆర్ఎఫ్ ప్రతినిధులు

విజయవాడ మున్సిపాలిటీ పరిధి 37వ డివిజన్లో ని అంగన్వాడి సెంటర్ నందు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పిల్లలకు, తల్లులకు పౌష్టికాహారం పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లల ఆరోగ్యం పట్ల తీసుకుంటున్న జాగ్రత్తలు గురించి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు అంగన్వాడి టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆట బొమ్మల పేర్లు, కూరగాయల పేర్లు పిల్లల నుండి అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు ప్రతినెల అంగన్వాడి సెంటర్ నుండి పౌష్టికాహారం అందుతుందో లేదో అడిగి తెలుసుకున్నారు. పిల్లల తల్లులు ఇచ్చిన సమాధానం పట్ల హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్ లిల్లెమ్మ, హెచ్ఆర్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఎన్. ఝాన్సీ, తోపాటు అంగన్వాడి టీచర్, అంగన్వాడి ఆయా, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

# ఫీజు పోరును విజయవంతం చేయండి..

## మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

కర్నూలు వైఎస్సార్ సీపీ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఫిబ్రవరి 5వ తేదీన వైఎస్సార్సీపీ చేపట్టే ఫీజు పోరు నిరసన కార్యక్రమానికి విద్యార్థిని,విద్యార్థులు,తల్లిదండ్రులు, వైఎస్సార్సీపీ యువజన విభాగం నాయకులు,విద్యార్థి సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పిలుపు నిచ్చారు.శనివారం రోజున కర్నూల్ లోని స్వగృహంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి మరియు మండల వైఎస్ఆర్ పార్టీ నాయకులతో కలసి పోస్టర్ రిలీజ్ చేశారు.స్థానిక రాజ్ విహార్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ ని కలిసి వినతిపత్రం అందజేస్తామన్నారు. అనంతరం వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ మాట్లాడుతూ ఫీజుపోరు కార్యక్రమానికి ప్రతి ఒక్క విద్యార్థుని విద్యార్థులు పాల్గొని ఈ ధర్నా విజయవంతం చేయాలని ఆయన తెలియజేశారు.ఈ సమావేశంలో కొట్టాల వెంకట రాముడు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాక్స్ కల్వర్టు శాంక్షన్ చేయండి : జర్నలిస్ట్ విజయేందర్ రెడ్డి



ఉప్పల్ ప్రజాబలం ప్రతినిధి: రామంతపూర్ బాగాయత్ వెంకట సాయి నగర్ కాలనీ బీరప్ప దేవాలయం వెనకాల మూసినాలపై బాక్స్ కలవర్ట్ సాంక్షన్ చేయాలని జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటేల్ %xూూ% ని కోరిన జర్నలిస్టు విజయేందర్ రెడ్డి వెంకట సాయి నగర్ కాలనీ ప్రజలు వారి గమ్య స్థానాలకు చేరాలంటే ఒకటి కెసిఆర్ నగర్ కాలనీ నుంచి అయినా వెళ్లాలి లేదా సాయి కృష్ణ నగర్ కాలనీ నుంచి అయినా వెళ్లాలి అలాగే వివిధ కాలనీ నుంచి బీరప్ప దేవాలయానికి వచ్చే భక్తులకు కూడా తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వర్షాకాలంలో హబ్సిగూడ నుంచి వరద నీరు అంతా కూడా మూసిలోకి వచ్చే అవకాశం ఉంది కాబట్టి వరద తీవ్రతను తట్టుకునే విధంగా బాక్స్ కల్వర్టు సాంక్షన్ చేస్తే ఆ నీరు అంతా కూడా మూసిలో కి వెళ్లే అవకాశం ఉందని లేకపోతే ఆ త్రీవత పెరిగితే లోతట్టు ప్రాంతం అయినటువంటి మా కాలనీలకు నీరు చేరే అవకాశం ఉందని జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ కు వివరించారు. జోనల్ కమిషనర్ మాట్లాడుతూ కాలనీ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలవకుండా తగు చర్యలు చేపడతామని వారు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఆర్ గోవింద్, సిహెచ్ శ్రీనివాస్ గౌడ్, జి.అశోక్, నవీన్, ఐలేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# మలబార్ గోల్డ్ లో "బ్రైడల్ జువెలరీ షో"

## 10 రోజులపాటు ప్రత్యేక ప్రదర్శన

## భారీగా తగ్గింపు ధరలు



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 1 (ప్రజాబలం)** ఖమ్మం ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, అతిపెద్ద బంగారు నగల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, తమ "బ్రైడల్ జ్యువెలరీ షో'ని మలబార్ గోల్డ్ మరియు డైమండ్స్, ఖమ్మం షోరూంలో ప్రారంభించారు. ఈ "బ్రైడల్ జ్యువెలరీ షో 01 ఫిబ్రవరి నుండి 10 ఫిబ్రవరి, 2025 వరకు కొనసాగుతుంది. భిన్న ప్రాంతాలు, విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నవ వధువుల కోసం కళాత్మకంగా రూపొందించిన ఆభరణాలు ప్రదర్శించ బడతాయి కొత్త పెళ్లికూతురి అందచందాల నుండి పొందిన ప్రేరణతో విస్మయపరిచే



ఆభరణాల సేకరణలను ఈ ప్రచారంలో భాగంగా ప్రదర్శిస్తోంది మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అంతే కాకుండా, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఇతర బ్రాండ్లు అయిన భారతీయ వారసత్వ ఆభరణాలు మరియు హస్తకళారూపాల ఆభరణాల బ్రాండ్ 'డివైన్', వజ్రాభరణాల బ్రాండ్ 'మైన్', అన్ కట్ వజ్రాభరణాల బ్రాండ్ 'ఎరా' మొదలైనవి కూడా ఈ ప్రచారంలో చోటు చేసుకున్నాయి మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వన్ ఇండియా వన్ గోల్డ్ రేట్ అనే ప్రచారం ప్రారంభించింది ఇందులో భాగంగా భారత దేశ వ్యాప్తంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూములలో ఒకే ఉత్తమమైన ధర వినియోగదారులకి అందించడం జరుగుతుంది. అని నిర్వాహకులు తెలియజేసారు షోరూం మేనేజర్ ఎర్రబోయిన రామారావు, స్టోర్ హెడ్ ఎం విష్ణు మాట్లాడుతూ.. ఈ ప్రత్యేక ఆఫర్లో దాదాపు 25% తగ్గింపు ధరలతో బ్రైడల్ జువెలరీ షోలో అమ్మకాలు సాగిస్తామన్నారు. బ్యూటిషన్ ప్రియాంక, బ్యాంకు ఉద్యోగిని సౌజన్య, తదితరులు పాల్గొన్నారు

# తిరుమలలో టీటీడీ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు



తిరుమలలోని బూందీపోటు, పరకామణి భవనంలో శనివారం టీటీడీ చైర్మన్ శ్రీ బి.ఆర్.నాయుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

ముందుగా పరకామణి భవనాన్ని పరిశీలించిన ఆయన ?నాణేలు, నోట్లు, బంగారు, వెండి, ఇతర కానుకల విభజన ప్రక్రియను అధికారులను అడిగి తెలుసుకున్నారు. హుండీ లెక్కింపులో పాల్గొనే సిబ్బందిని ఏవిధంగా తనిఖీ చేస్తారని ఆరా తీశారు. పరకామణి భవనంలో సిసి టివి నిఘా,

భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం బూందీపోటుకు చేరుకున్న చైర్మన్ బూందీ తయారీ, నెయ్యి టిన్ లు, పిండి మిక్సింగ్, కన్వేయర్ బెల్ట్ ద్వారా ముడి పదార్థాలను ఆలయంలోకి తరలించే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పోటు సిబ్బందితో మాట్లాడుతూ విధి నిర్వహణలో పరిశుభ్రంగా భక్తిభావంతో ఉండాలని సూచించారు. పోటులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తతో ఉండాలని అధికారులను ఆదేశించారు.



అనంతరం లడ్డూ విక్రయ కేంద్రాన్ని తనిఖీ చేసి పలువురు భక్తులతో మాట్లాడారు. లడ్డూ బరువును లడ్డూ కేంద్రంలో తూకం వేసి పరాశీలించారు. ఈ సందర్భంగా లడ్డూ కేంద్రంలో భక్తులు ఎలాంటి ఇబ్బంది పడకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం శ్రీవారి ఆలయానికి చేరుకుని ఆలయంలోని లడ్డూ పోటును పరిశీలించారు. అక్కడ లడ్డూ తయారు చేసే విధానం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రసాదాల తయారీ విధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విధానాన్ని ఇలాగే కొనసాగించాలని అధికారులకు సూచించారు.

# ఎంఎస్ఎంఈలకు పెద్ద పీట

హైదరాబాద్, ఫిబ్రవరి 1, దేశంలో పెట్టుబడులతో పాటు స్టార్టప్ లకు కేంద్రం ఊతమిచ్చింది. ఈసారి చిన్న తరహా, స్టార్టప్‌లపై కేంద్రం ప్రత్యేక శ్రద్ధ చూపి వారికి బడ్జెట్ లో వరాలు ప్రకటించింది. వారి కోసం ప్రత్యేక ఫండ్ ఇవ్వనున్నట్లు కేంద్రం స్పష్టం చేసింది. ఎంఎస్ఈలు, స్టార్టప్‌లు 20 కోట్ల వరకు రుణాలు మంజూరు చేస్తామని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. వారికి ప్రత్యేక క్రెడిట్ కార్డులు జారీ చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోందని తెలిపారు.చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమలకు ఎంఎస్ఎంఈ రుణం రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు కేంద్రం రుణాలు ఇస్తామని తెలిపింది. వీటితో పాటు డెయిరీ, ఫిషరీకి రూ.5 లక్షల వరకు రుణం ఇవ్వనుంది. మరోవైపు అస్సాంలోని నామ్‌రూప్‌లో యూరియా ప్లాంట్ ఏర్పాటుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. దేశ వ్యాప్తంగా యువ వ్యాపారవేత్తలను ప్రోత్సహించి, వారి కాళ్ల మీద నిలబడేలా ప్రోత్సహించేందుకు స్టార్టప్‌లకు రూ.10 వేల కోట్ల నిధులు కేటాయించింది. తోలు పథకం ద్వారా 22 లక్షల మందికి ఉపాధి లభించనుంది. భారతదేశాన్ని టాయ్ హబ్‌గా మారుస్తామని కేంద్ర మంత్రి నిర్మలమ్మ చెప్పారు. బొమ్మల తయారీ కోసం జాతీయ ప్రణాళిక రూపకల్పన చేస్తామన్నారు. అతి పెద్ద లాజిస్టిక్ వ్యవస్థ పోస్టల్ శాఖ అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పోస్టల్ శాఖను మార్చడానికి తాము సిద్ధమని చెప్పారు. దానిని దేశంలోనే అతి పెద్ద లాజిస్టిక్ వ్యవస్థ తీర్చిదిద్దేందుకు బడ్జెట్‌లో ప్రతిపాదించింది. ఈ బడ్జెట్ మధ్యతరగతి వారికి, వేతన జీవులకు భారీ ఊరట కల్పించింది. కొత్త ట్యాక్స్ విధానం వైపు దేశాన్ని తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోంది. ఇందులో భాగంగా రూ.12 లక్షల వరకు వార్షిక ఆదాయం ఉన్న వారికి ఎలాంటి పన్ను విధించడం లేదని నిర్మలా సీతారామన్ ప్రకటించారు. దీనికి అదనంగా మరో రూ.75 వేలు స్టాండర్డ్ డిడక్షన్ ఇస్తున్నామని చెప్పారు. అంటే కొత్త ట్యాక్స్ విధానంలో ఓవరాల్ గా ఏడాదిలో రూ.12.75 లక్షల వరకు ఎలాంటి పన్ను విధించరు.

# అదృష్టం వరిస్తే లక్ష రూపాయలకే కోటి రూపాయల

# ఇల్లు మీ సొంతం



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 1 (ప్రజాబలం)** ఖమ్మం ఓ సామాన్యుడు కోటి రూపాయల ఇల్లు కొనుగోలు చేయడం అనేది దాదాపు అసాధ్యం.అటువంటి అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తున్నారు ఖమ్మం లో ఉన్న శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ వారు.కేవలం లక్ష కే ఆ అదృష్టం వరించనుంది లాటరీ పద్ధతిలో లక్ష కట్టిన వారికి కోటి రూపాయల ఇల్లు సొంతం కాబోతుంది. ఇంతటి సువర్ణ అవకాశాన్ని అందించబోతోంది

శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్

లక్ష కట్టు – కోటి రూపాయల ఇల్లు పట్టు

ప్రస్తుతం ఖమ్మంలో వినిపిస్తున్న హాట్ టాపిక్ ఇదే

రియల్ ఎస్టేట్ చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్.డాక్టర్ కుంచపు రాంబాబు గారి ఆలోచనలో నుంచి జాలువారిన ఈ నినాదంతో ఎంతోమంది సామాన్యులకు కోటీ రూపాయల %+%o1 ఇల్లు సొంతం కానుంది.అతి సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తాను ప్రతి సామాన్యుడు తన కలల భవనము ను సొంతం చేసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేశాడు.దానికి కేవలం లక్ష రూపాయలతో కూపన్ కొనడం మాత్రమే.ఇంటి నిర్మాణం జరిగిన ప్రాంతంలో ఉన్న రేటును బట్టి కోటి రూపాయల ఇంటికి లక్ష రూపాయలతో కూపన్ కొని 100 కూపన్ లు కాగానే లైవ్ లో ప్రజలు,ప్రముఖుల సమక్షంలో లాటరీ పద్ధతుల్లో గెలిచిన వారికి సన్మానం చేసి మరీ ఆ కలల ఇంటిని బహూకరిస్తామని తెలిపారు.వినియోగదారుల విజ్ఞప్తుల మేరకు 70 లక్షల పైన కూడా ఇల్లు నిర్మించి,ఇదే పద్ధతిలో బహుకరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.ఖమ్మం నగరానికి అతి చేరువలో ఉన్న రఘునాధపాలెం మండలం పోలీస్ స్టేషన్ ఎదురుగా సకల సౌకర్యాలతో ఈ వెంచర్ ఉంటుందని,ఈ సదా అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే ఈ వెంచర్లో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ఈ స్కీమ్ లో రాయితీ కూడా ఉంటుందని తెలిపారు నేటి మీ తెలివైన నిర్ణయమే రేపటి మీ పిల్లల బంగారు భవిష్యత్తు అని అన్నారు



# ముదిరాజ్ జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో

# పాల్గొన్న ప్రభుత్వ విప్



సిరిసిల్ల ప్రజాబలం ప్రతినిధి:రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కళ్యాణ లక్ష్మి గార్డెన్స్ లో జరిగిన రాజన్న సిరిసిల్ల జిల్లా ముదిరాజ్ సంఘ కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు..

ప్రభుత్వ విప్ మాట్లాడుతూ

ముదిరాజ్ కులస్తుల అందురు కలసి గట్టుగా మొన్నటి ఎన్నికల్లో ఎన్నుకున్న నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు..

జిల్లాలో ఉన్న ముదిరాజ్ కులస్తులకు నూతన కార్యవర్గం ఒక దిక్సూచిగా అండగా ఉండాలి..

ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలును అందరికి అందేలా చూడాలి..

రాబోవు రోజుల్లో ముదిరాజుల అభివృద్ధి కి పాటు పడాలి..

కులం ఒక బలం బలగం లాగా పని చేస్తుంది..

మనం కలసి గట్టుగా ఉండి ఇతర కులాలను కలుపు కొని రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలి..

గ్రామాల్లో ప్రశ్నించే వారికి గొప్ప గుర్తింపు ఉంటుంది..

మీకు నేను అండగా ఉంటా..

సాటి బీసీ బిడ్డలుగా బీసీ,ఎస్టీ ఎస్సీ, లకు అండగా ఉండాలి..

పని చేసిన వారికి ప్రజలు తప్పకుండా పట్టం కడతారు..వారికి గుర్తింపు తప్పకుండా వస్తుంది..

నాకు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకున్నా ఈ రోజు మీ ముందు ఉన్నా...



ముదిరాజ్ ల చిరకాల కోరిక బీసీ డి నుండి బీసీ ఏ లోకి మార్చడానికి నా వంతు ప్రయత్నం చేస్తా..

మిడ్ మానేరు డ్యాం లో చేపల పెంపకానికి కేజీ కల్చర్ ద్వారా సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది..

మత్స్యకారులు ఈ పథకాన్ని వియోగించుకోవాలి..

ప్రభుత్వం తరపున సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది..

రాహుల్ గాంధీ దేశంలోని అసమానతలు రూపుమాపడానికి కుల గణన జరగాలని పేరొన్నారు..

దానికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో కుల గణన నిర్వచించడం జరిగింది..

బీసీ ల రిజర్వేషన్ పెంచడం జరుగుతుంది..

ప్రజా ప్రభుత్వంలో ఇంచుమించు 50 కోట్లతో 16 కలలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగింది..

రానున్న రోజుల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనర్టీ లము అందరూ కలసి గట్టుగా ఉండాలి..

మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం..

మహాత్మా జ్యోతి రావు పూలే పేరును ప్రజా ప్రభుత్వంలో ప్రగతి భవన్ కు ప్రజా భవన్ గా నామకరణం చేశారు..

మహనీయుల అడుగు జాడల్లో నడుస్తూ ముందుకు పోదాం..ముదిరాజ్ జిల్లా సంఘ భవనానికి నా వంతు కృషి చేస్తా.. ముదిరాజ్ లకు అండగా ఉంటా..

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com